మన సమగ్ర ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY




| రాజన్న సిరిసిల్ల | బుధవారం | 16.09.2026 | సంపుటి : 01 | సంచిక : 257 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | WEDNESDAY | 16.09.2026 | Volume : 01 | Issue :257 | Pages : 12 | Cost : 2/- |

# తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు రండి

**సిటీ కాలేజ్, ఉస్మానియా ఆస్పత్రిని పునరుద్ధరించండి**

**టూరిజం, ఎడ్యుకేషన్ రంగాల్లో సహకరించండి : ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-5కు ముఖ్యమంత్రి ఆహ్వానం**

**తాజ్ ఫలక్ నుమా ప్యాలెస్‌లో ప్రిన్స్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ**



**హైదరాబాద్, సెప్టెంబర్ 15 :**భారత్ ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 7 నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్న తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-5ను కోరారు. తెలంగాణలోని విద్యా, పర్యాటక, వైద్య రంగాల్లో కలిసి పని చేద్దామని ఆయన విజ్ఞప్తి చేశారు. తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో ప్రిన్స్ రహీ మ్ ఆగా ఖాన్-5తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. మంత్రి అజహరుద్దీన్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఎం సలహాదారు రామకృష్ణారావుతో పాటు పలువురు ప్రభుత్వ ఉన్నతాధికారులు, మిగతా2లో...




# బాదుడే!

**నాడు జీఎస్టీ.. నేడు యూపీఐ**

**రూ. 2వేలు దాటితే**

**యూపీఐ లావాదేవీలపై త్వరలో**

**చార్జీల వసూలుకు కేంద్రం సన్నద్ధం**

**బ్యాంకర్లతో కమిటీ ఏర్పాటు**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 15 :** దేశ వ్యాప్తంగా ఏటికేడాది పెరుగుతున్న యూపీఐ చెల్లింపుల వల్ల వీసా, మాస్టర్ కార్డ్ వంటి అమెరికా ఉత్పత్తులకు నష్టం వాటిల్లుతుందన్న ఆందోళనల నేపథ్యంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలో 2 వేలకు పైగా విలువైన యూపీఐ చెల్లింపులకు ఛార్జీలను వర్తింపచేయా లని నిర్ణయించింది. అయితే 2 వేలు దాటిన లావాదేవీలపై

మిగతా2లో...



# మాజీ మంత్రి ‘ఆళ్ల నాని’ మృతి

**- గుండెపోటుతో విశాఖలో కన్నుమూత**

**ఏలూరు,సెప్టెంబర్ 15 :** మాజీ మంత్రి ‘ఆళ్ల నాని’ గుండెపోటుతో కన్నుమూసారు. జగన్ ప్రభుత్వంలో కీలక బాధ్యతలు చేపట్టిన ఆళ్ల నాని, తొలుత కాంగ్రెస్ ఎమ్మెల్యేగా.. ఆ తర్వాత వైఎస్ జగన్ హయాంలో ఎమ్మెల్యేగా, మంత్రిగా, డిప్యూటీ సీఎంగా సేవలు అందించారు. వైఎస్‌రాజశేఖరరెడ్డి హాయాంలో మిగతా2లో...

# రాణాలో దాడిపై విచారణ జరిపించండి

● పూర్తి సీసీటీవీ ఫుటేజ్‌ను విడుదల చేసి బాధ్యులపై కేసులు నమోదు చేయాలి ● బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ హరీశ్‌రావు ● కేటీఆర్ పీఏ, పీఆర్వోలపై దాడియత్నంపై ఖండన



**హైదరాబాద్, సెప్టెంబర్ 15 :** సైఫాబాద్ పోలీస్‌స్టేషన్‌లో బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పీఏ మహేందర్‌రెడ్డి, పీఆర్వో మహేశ్‌పై ము సుగులు ధరించిన వ్యక్తులు సోమవారం దాడికి యత్నించిన ఘటనపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. విచారణ పేరుతో పండుగ రోజున పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి, సు మారు 15మంది ముసుగులు ధరించిన పోలీసులు ఇంటరాగేషన్ రూమ్‌లోకి వెళ్లి దాడికి ప్రయత్నించారని ఆరోపించారు. మిగతా2లో...

# 22ఏ అక్రమాలపై న్యాయ విచారణ జరపాలి

**- ఇది భూభారతి కాదు...భూహారతి : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**- 30 శాతం కమీషన్ల ప్రయత్నాలను మానుకోవాలి కాలనీలు, అపార్ట్‌మెంట్లు, ఇండ్లను బేషరతుగా తొలగించాలి ఇది భూభారతి కాదు... భూహారతి : కేటీఆర్**



**హైదరాబాద్, సెప్టెంబర్ 15 :** 22ఏ కింద లక్షల ఎకరాలను నిషేధిత జాబితాలో చేర్చి ప్రజలను రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె తారక రామారావు (కేటీఆర్) విమర్శించారు. ప్రజల ఆస్తులను నిషేధిత జాబితాలో పెట్టి దోపిడీకి పాల్పడుతున్నారనీ, 30 శాతం కమీషన్ల కోసం చేస్తున్న ఈ ప్రయత్నాలను ప్రభుత్వం వెంటనే నిలిపేయాలని డిమాండ్ చేశారు. 22ఏ అక్రమాలపై న్యాయ విచారణ జరపాలని కోరారు. మంగళవారం ఢిల్లీలో పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వెళ్లిన కేటీఆర్ మిగతా2లో...




# నిందితులను నేరుగా అరెస్టు చేయొద్దు.. చట్టప్రకారమే దర్యాప్తు జరుపాలి

**- ఎర్రవల్లి రోడ్డు శుద్ధి కేసులో పోలీసులకు హైకోర్టు ఆదేశం**

# 22ఏపై నేడు సీఎం కీలక ప్రకటన

**అసెంబ్లీలో ప్రసంగించనున్న రేవంత్‌రెడ్డి**



**హైదరాబాద్,సెప్టెంబర్ 15 :** అసెంబ్లీ సమావేశాలు బుధవారం ఉదయం పది గంటలకు తిరిగి ప్రారంభం కానున్నాయి. సెక్షన్ 22ఏ అంశంపై చర్చ కొనసా గుతుందని అసెంబ్లీ కార్యదర్శి రేండ్ల తిరుపతి మంగళవారం తెలిపారు. 22ఏ అంశంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి శనివారం చర్చను ప్రారంభించిన విషయం తెలిసిందే. మంగళవారం మధ్యాహ్నం హైదరాబాద్‌లోని ఎంసీఆర్‌హె చ్చార్డీలో మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి మిగతా2లో...

# అంతర్రాష్ట్ర బస్సుల కోసం బస్ టెర్మినల్స్.. :పొన్నం






**శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు**

# పట్టువస్త్రాల సమర్పణ

**- రేపు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్న సీఎం**

**అమరావతి,సెప్టెంబర్ 15 :** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాల సందర్భంగా

మిగతా2లో...



# 22ఏపై నేడు సీఎం కీలక ప్రకటన

(మొదటి పేజీ తరువాయి)
సమావేశమయ్యారు. 22ఏ అంశం, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రతిపక్ష పార్టీలు వ్యవహరిస్తున్న తీరుపై చర్చ జరిగినట్టు తెలిసింది. 22ఏ నిషేధిత జాబితా వల్ల సామాన్య ప్రజలకు కలిగిన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వీలైనంత త్వరగా పరిష్కారం చూపాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసే అవకాశమున్నది. ఉద్దేశపూర్వకంగానే ప్రజల భూములు, ఆస్తులను 22ఏ పరిధిలో చేర్చినట్టు ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. దీనిపై సీఎం రేవంత్‌రెడ్డి బుధవారం అసెంబ్లీలో స్పందించే అవకాశమున్నది. ప్రతిపక్షాలకు సమాధానం చెప్తారని తెలుస్తున్నది. సీఎం రేవంత్‌రెడ్డి ఏం మాట్లాడతారు, ఏం ప్రకటన చేస్తారనే దానిపై అందరిలోనూ ఉత్కంఠ నెలకొంది. 22ఏ వల్ల ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఏమైనా ఉపశమనం కలుగుతుందా? అన్నదాని కోసం ఎదురుచూస్తున్నారు. ఇంకోవైపు ధరణి పోర్టల్‌లో లోపాల వల్ల బీఆర్ఎస్ హయాంలో భారీగా భూదందాలు జరిగాయనే దానిపై సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో వివరించనున్నట్టు తెలిసింది. ముఖ్యంగా మాజీమంత్రి హరీశ్‌రావు, అతని మామ భూబదలాయింపులను ప్రోత్సహించిన అంశాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించనున్నట్టు సమాచారం. బీఆర్ఎస్ నేతల అక్రమ భూదందాలపై విచారణకు అదేశించే అవకాశం లేకపోలేదని తెలుస్తున్నది. ఇప్పటికే ధరణి అక్రమాలపై సెట్ దర్యాప్తునకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిన విషయం తెలిసిందే. ధరణిపై ప్రభుత్వం ఫోరెన్సిక్ ఆడిట్‌ను నిర్వహించింది. ఆ నివేదికను ఇంకా బహిర్గతం చేయలేదు. దీనిపైనా సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టత ఇచ్చే అవకాశముందని తెలిసింది. దీంతో అందరి చూపు బుధవారం జరిగే అసెంబ్లీ సమావేశాలపైనే ఉంటుందనడంలో అతిశయోక్తి లేదు. 22ఏ అంశంపై చర్చ ముగిసిన అనంతరం ఎల్‌నినో ప్రభావంపై లఘు చర్చ ఉంటుందని అసెంబ్లీ కార్యదర్శి తిరుపతి తెలిపారు.

# శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు పట్టువస్త్రాల సమర్పణ

(మొదటి పేజీ తరువాయి)
ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని, రాష్ట్ర ప్రభుత్వం తరఫున శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. మంగళవారం సాయంత్రం 5.30 గంటలకు తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర వ్యవసాయ కళాశాల మైదానంలోని హెలిప్యాడ్‌కు చేరుకుని, అక్కడి నుంచి రోడ్డు మార్గాన తిరుమలకు సాయంత్రం 6.20 గంటలకు శ్రీ గాయత్రీ నిలయానికి చేరుకుంటారు. రాత్రి 7.40 గంటలకు బేడి ఆంజనేయస్వామిని దర్శించుకుంటారు. అనంతరం రాత్రి 7.55 గంటల నుంచి 9.15 గంటల వరకు వేంకటేశ్వరస్వామికి పట్టువస్త్రాలు సమర్పించి, స్వామి వారిని దర్శించుకుంటారు. దర్శనం అనంతరం గాయత్రీ నిలయానికి చేరుకుని రాత్రి బస చేస్తారు. **తిరుమలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం** బుధవారం ఉదయం 8.40 గంటలకు వీఐపీ క్యూ కాంప్లెక్స్-1లోని 17వ కంపార్ట్‌మెంట్‌లో ఏర్పాటు చేసిన యాత్రికుల అనుభవ కేంద్రాన్ని ప్రారంభిస్తారు. 9.15 గంటలకు గోగర్భం డ్యామ్ సర్కిల్ వద్ద ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభిస్తారు. 9.35 గంటలకు ఎస్వీ మ్యూజియాన్ని ప్రారంభిస్తారు. అధికారులతో సమావేశమవుతారు. తిరుమలలో కార్యక్రమాలను ముగించుకుని బుధవారం మధ్యాహ్నం 02.00 గంటలకు అమరావతి చేరుకుంటారు.

# తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు రండి

(మొదటి పేజీ తరువాయి)
అగా ఖాన్ ఫౌండేషన్ అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-5 తండ్రి, దివంగత ఆగా ఖాన్-4 మరణం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం తెలిపారు. హైదరాబాద్‌తో ఆగా ఖాన్ కుటుంబానికి ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆగా ఖాన్ ఫౌండేషన్‌పై తమకు అత్యంత గౌరవం ఉందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో ఫౌండేషన్ తరఫున చేపడుతున్న కార్యక్రమాలను ఆయన కొనియాడారు. తెలంగాణ వారసత్వ సంపదను పునరుద్ధరించడంలో ఆగా ఖాన్ ఫౌండేషన్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఫౌండేషన్ సహకారంతో శాసనమండలి భవనాన్ని పునరుద్ధరించుకుని ఇటీవలే ప్రారంభించుకున్న విషయాన్ని ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-5కు సీఎం గుర్తుచేశారు. ఆగా ఖాన్ ఫౌండేషన్ సహకారంతో పునరుద్ధరించిన కుతుబ్ షాహీ టూంబ్స్ ప్రారంభోత్సవంలో తాము కలిసిన విషయాన్ని కూడా ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. **మూసీ పునరుజ్జీవంపై ప్రత్యేక దృష్టి** మూసీ పునరుజ్జీవనంపై ప్రత్యేక దృష్టి సారించామని ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-5కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఈసా, మూసా నదుల సంగమంగా ఏర్పడిన మూసీ ఆక్రమణలకు గురి కావడంతో పాటు కాలుష్య కోరల్లో చిక్కుకుందన్నారు. మూసీని పునరుజ్జీవింపజేసి నైట్ ఎకానమీని అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్టు తెలిపారు. మూసీ పరివాహక ప్రాంతంలోని సిటీ కాలేజ్, ఉస్మానియా ఆసుపత్రి భవనాల పునరుద్ధరణలో ఆగా ఖాన్ ఫౌండేషన్ సహకారాన్ని సీఎం కోరారు. ఉస్మానియా ఆసుపత్రి కోసం గోషామహల్‌లో నూతన భవనాన్ని నిర్మిస్తున్నామని, ప్రస్తుతం ఉన్న ఉస్మానియా ఆసుపత్రి భవనాన్ని వారసత్వ సంపదగా గుర్తించి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అభివృద్ధి చేయాలని ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. **ఫ్యూచర్ సిటీపై ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-5 ఆసక్తి** 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఫ్యూచర్ సిటీపై ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్-5 ఆసక్తి కనబరిచారు. ఫ్యూచర్ సిటీని ఎక్కడ నిర్మిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డిని ఆయన ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు సమీపంలో ఫ్యూచర్ సిటీని ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. ఇందు కోసం సింగపూర్ కంపెనీ మాస్టర్ ప్లాన్ రూపొందిస్తోందని వివరించారు. ఫ్యూచర్ సిటీని నెట్-జీరో సిటీగా ఏర్పాటు చేస్తామని, దాదాపు 15 వేల ఎకరాల్లో గ్రీన్ జోన్ ఉంటుందని ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-5కు తెలిపారు. ఇప్పటికే అమెజాన్ వంటి ప్రముఖ సంస్థలు ఫ్యూచర్ సిటీలో తమ కార్యకలాపాలను ప్రారంభించాయని సీఎం వెల్లడించారు. **2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీ లక్ష్యం** 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చిదిద్దాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. దేశ జీడీపీలో తెలంగాణ వాటా ప్రస్తుతం 2.5 శాతం ఉందని, దాన్ని 10 శాతానికి పెంచుతామని తెలిపారు. ఇందులో భాగంగా డిసెంబర్ 7 నుంచి మూడు రోజుల పాటు భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహించనున్నట్టు సీఎం తెలిపారు. సమ్మిట్‌కు ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-5 సీఎం ఆహ్వానించారు. సమ్మిట్‌లో 100కు పైగా దేశాల ప్రతినిధులు పాల్గొంటారని, వ్యాపార అవకాశాల కోసం తెలంగాణ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని సీఎం వివరించారు. **విద్యా, పర్యాటక రంగాల్లో సహకారంపై చర్చ** ఇటీవల బ్రిటన్, అమెరికా పర్యటనల్లో వివిధ ప్రపంచస్థాయి యూనివర్సిటీలతో తెలంగాణ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాల గురించి సీఎం సలహాదారు రామకృష్ణారావు ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-5కు వివరించారు. హార్వర్డ్ యూనివర్సిటీ, లండన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌తో పాటు ఇతర యూనివర్సిటీలు హైదరాబాద్‌లో తమ కార్యకలాపాలు ప్రారంభించడా నికి అంగీకరించాయని ఆయన తెలిపారు. మరోవైపు, ఫ్యూచర్ సిటీలో ఆగా ఖాన్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రాణా కోరారు. పర్యాటక రంగంలో ఆగా ఖాన్ ఫౌండేషన్ పాత్రను స్పెషల్ చీఫ్ సెక్రటరీ వాణీ ప్రసాద్ గుర్తు చేశారు. భవిష్యత్తులో మరింత సహకారం అందించాలని ఆమె కోరారు.

# 22ఏ అక్రమాలపై న్యాయ విచారణ జరపాలి

(మొదటి పేజీ తరువాయి)
మీడియాతో మాట్లాడారు. 22ఏ అంశంపై అసెంబ్లీలో ప్రభుత్వం సరైన సమాధానం ఇస్తుందని ఆశించామనీ, రెవెన్యూ మంత్రి కేవలం 'సారీ'తో సరిపెట్టారని అన్నారు. "తప్పు చేసింది అధికారులు కాదనీ ప్రభుత్వమేనని విమర్శించారు. ప్రజల సమస్యలను పరిష్కరించకుండా అధికారులపై నెపం నెట్టడం సరికాదన్నారు. ప్రజలు కష్టార్జితంతో కొనుగోలు చేసిన కాలనీలు, అపార్ట్‌మెంట్లు, ఇండ్లను నిషేధిత జాబితాలో చేర్చినట్లయితే వాటిని బేషరతుగా తొలగించి, బాధితులకు ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ధరణి రక్షణ కవచంధరణి వ్యవస్థ ప్రజల ఆస్తులకు రక్షణ కవచంలా ఉండేదని కేటీఆర్ అన్నారు. యజమాని వేలిముద్ర లేకుండా ఆస్తి బదిలీ చేయడం సాధ్యం కాని విధంగా భద్రత ఉండేదన్నారు. ప్రస్తుతం యజమానులకు తెలియకుండానే రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయనీ, ఆస్తులు నిషేధిత జాబితాలోకి వెళ్తున్నాయని ఆరోపించారు. ఇది భూభారతి కాదనీ, భూ హారతి అని విమర్శించారు. అన్ని అడ్డగోలు చర్యలను నిలిపేసి, ప్రజల యాజమాన్య హక్కులకు రక్షణ కల్పించేలా యథాతథ పరిస్థితిని పునరుద్ధరించాలని కోరారు. అసైన్డ్ భూములపై హామీ నిలబెట్టుకోవాలిఅసైన్డ్ భూముల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని ఇప్పుడు అమలు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీలకు చెందిన అసైన్డ్ భూములను రెగ్యులరైజ్ చేసి, వారికి యాజమాన్య హక్కులు కల్పించాలని అన్నారు. అసైన్డ్ భూములకు పట్టాలిచ్చే పేరుతో ముందుగానే ఒప్పందాలు జరుగుతున్నాయన్న అనుమానాలు ఉన్నాయని ఆరోపించారు. ప్రభుత్వం తీసుకునే ప్రతి పథకం వెనుక అక్రమాలు ఉన్నాయని చెప్పారు. రెండేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందనీ, తప్పు చేసిన వారిని వదిలిపెట్టబోమని హెచ్చరించారు. ప్రధాన ప్రతిపక్షాన్ని సభ నుంచి బయటకు పంపారుప్రజాస్వామ్యంలో ప్రధాన ప్రతిపక్షంగా నిరసన తెలిపే హక్కు తమకుందని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ సభ్యులు అనని మాటలను అంటగట్టి, సభ నుంచి బయటకు పంపారని ఆరోపించారు. ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన అంశాల నుంచి తప్పించుకునేందుకే తమను సస్పెండ్ చేసిందన్నారు. సస్పెండ్ చేసినప్పటికీ తాము ప్రజల్లోనే ఉన్నామని చెప్పారు. ప్రజా సమస్యలను ఎత్తిచూపుతూనే ఉంటామన్నారు. తప్పు చేసింది ప్రభుత్వం శిక్ష అనుభవిస్తున్నది ప్రజలు అని వ్యాఖ్యానించారు. నిషేధిత జాబితాలో ఆస్తులను చేర్చడం ద్వారా ప్రజల యాజమాన్య హక్కులను దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. ఇవాళ తప్పించుకున్నా రేపు తప్పించుకోలేరని హెచ్చరించారు. పోలీసులపై నమ్మకం లేదు.. న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాంప్రతిపక్ష నేత కేసీఆర్ ఇంటిపై దాడి ఘటనను ప్రస్తావిస్తూ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. తమ సిబ్బందిని పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి అక్కడే కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తల కంటే హీనంగా పనిచేస్తున్నారని విమర్శించారు. పోలీసులను నమ్ముకుంటే న్యాయం దొరకదనే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తున్నామని చెప్పారు. న్యాయస్థానంలో తప్పకుండా న్యాయం దొరుకుతుందని ఆశిస్తున్నామని అన్నారు.

# చైనాలో 2027 బ్రిక్స్ సదస్సు : జిన్‌పింగ్



**న్యూఢిల్లీ :సెప్టెంబర్ 15 :**
వచ్చే సంవత్సరం జరిగే బ్రిక్స్ సదస్సుకు తాము ఆతిథ్యం ఇస్తామని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ తెలిపారు. 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు ముగింపు సమావేశంలో జిన్‌పింగ్ ప్రసంగించిన తర్వాత ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ వచ్చే సంవత్సరం జరిగే సమావేశాలకు అధ్యక్షత వహిస్తున్నందుకు ఆయనను అభినందించారు. జిన్‌పింగ్ ప్రకటనను చైనా అధికార వార్తా సంస్థ సిన్హువా, భారత్‌లోని చైనా రాయబార కార్యాలయం ధృవీకరించాయి. అయితే సదస్సును ఎక్కడ, ఎప్పుడు నిర్వహిస్తారనే వివరాలు తెలియలేదు.

# బాదుడే!

(మొదటి పేజీ తరువాయి)
ఛార్జీలు విధించాలన్న నిర్ణయంపై విపక్షాలతో పాటు సాధారణ ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. దీంతో కేంద్రం ఇవాళ మరో కీలక ప్రకటన చేసింది. 2 వేలు దాటిన యూపీఐ లావాదేవీలపై 0.4 శాతం ఛార్జీలు విధిస్తామని, అయితే ఈ ఛార్జీల్ని వినియోగదారులు చెల్లించాల్సిన అవసరం లేదని, వ్యాపారులే చెల్లిస్తారని కూడా కేంద్రం వెల్లడించింది. వినియోగదారులకు ప్రస్తుతం ఉన్న విధంగానే యూపీఐ సేవలు ఉచితంగానే అందుబాటులో ఉంటాయని 'నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా' స్పష్టం చేసింది. సవరించిన యూపీఐ మర్చంట్ డిస్కౌంట్ రేట్ విధానం అక్టోబర్ 15 నుండి అమల్లోకి రానుందని కూడా ప్రకటించింది. కేంద్రం వాదన ఎలా ఉన్నా.. యూపీఐ చెల్లింపులు చేసేటప్పుడు అవి 2 వేలు మించితే వ్యాపారులపై భారం పడినా, వారు తిరిగి వినియోగదారులపైనే దాన్ని మోపుతారు. ఇదే అంశాన్ని విపక్షాలు పదే పదే ప్రస్తావిస్తున్నా కేంద్రం మాత్రం నేరుగా భారం పడటం లేదని వాదిస్తోంది. ఇప్పుడు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఎన్సీపీఐ కూడా వినియోగదారులపై ఎలాంటి భారం పడదని చెబుతోంది. కానీ వ్యాపారులు తమపై పడే చిన్న భారాన్ని కూడా వినియోగదారులపై బదిలీ చేయడం మొదలుపెడితే యూపీఐ లావాదేవీలు నెమ్మదించే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# మాజీ మంత్రి 'ఆళ్ల నాని' మృతి

(మొదటి పేజీ తరువాయి)
యువజన కాంగ్రెస్ నాయకునిగా కొనసాగిన నాని మూడు సార్లు ఎమ్మెల్యేగా కొనసాగారు. 2024 ఎన్నికల్లో వైసీపీ ఓటమి అనంతరం పార్టీకి దూరంగా ఉంటూ వచ్చిన ఆయన ఇటీవలే టీడీపీలో చేరారు. ఆళ్ల నాని మృతితో ఏలూరులో విషాదం నెలకొంది. నాని పార్థీవదేహాన్ని విశాఖపట్నం నుండి ఏలూరు తీసుకొచ్చి ఏలూరులో అంత్యక్రియలు జరపనున్నారు.

# అంతర్రాష్ట్ర బస్సుల కోసం బస్ టెర్మినల్స్..: పొన్నం

**హైదరాబాద్,సెప్టెంబర్ 15 :** కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రతోపాటు ఔటర్‌రింగ్ రోడ్డు వైపు నుంచి వచ్చే బస్సులను నగరంలోకి రాకుండా టెర్మినల్స్ వరకే నడిచేలా కార్యాచరణ రూపొందిస్తున్నట్టు మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విమానాశ్రయం వైపు వెళ్లే బస్సులు, నగరానికి వచ్చే అంతర్ జిల్లా బస్సులు కూడా అవసరాన్ని బట్టి నిర్దేశిత టెర్మినల్స్ వద్దే నిలిపి, అకడి నుంచి ప్రయాణికులను వివిధ ప్రాంతాలకు తరలించే విధంగా చర్యలు చేపడుతున్నట్టు పేర్కొన్నారు. దీంతో నగర ప్రధాన రహదారులపై ట్రాఫిక్ ఒత్తిడి తగ్గే అవకాశం ఉన్నదని తెలిపారు. గాజులరామారం, శంషాబాద్, ఎల్బీనగర్, ఘట్‌కేసర్ ప్రాంతాల్లో బస్ టెర్మినల్స్ ఏర్పాటు చేసే ప్రతిపాదనలపై దృష్టి సారించామని వెల్లడించారు. ఆయా టెర్మినల్స్ నుంచి ప్రయాణికులు గమ్యస్థానాలకు సులభంగా చేరుకునేలా సిటీ బస్సులు, మెట్రో రైలు, ఎంఎంటీఎస్ సేవలను సమన్వయం చేస్తున్నట్టు పేర్కొన్నారు. **కుట్టుమిషన్ల దరఖాస్తు గడువు 30కు పొడిగింపు** బీసీ సంక్షేమశాఖ బీసీ మహిళల కోసం కుట్టుమిషన్ల పంపిణీ పథకానికి సంబంధించిన దరఖాస్తుల గడువును ఈ నెల 30 వరకు పొడిగించినట్టు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. నియోజకవర్గానికి 1,000 చొప్పున మొత్తం 1.19 లక్షల మంది మహిళలకు ఆటోమేటిక్ కుట్టు మిషన్లను 100 శాతం సబ్సిడీపై అందిస్తున్నట్టు తెలిపారు. 30లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు కుట్టుమిషన్ల కోసం రాష్ట్రవ్యాప్తంగా 3.50 లక్షల మంది మహిళలు దరఖాస్తు చేసుకున్నట్టు బీసీ సంక్షేమశాఖ వర్గాలు వెల్లడించాయి.

# గణనాధుడికి కేసీఆర్ దంపతులు ప్రత్యేక పూజలు

(మొదటి పేజీ తరువాయి)
తాత, నానమ్మతో కలిసి అతడు కూడా పూజలో పాల్గొన్నారుబీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సతీ సమేతంగా వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఎర్రవెల్లి నివాసంలో మంగళవారం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో కేసీఆర్, సతీమణి శోభ పాల్గొన్నారు. మట్టి వినాయకుడికి పూజలు చేసి.. తెలంగాణ ప్రజానీకం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమానికి కేటీఆర్ కుమారుడు హిమాన్షు కూడా హాజరయ్యారు. వినాయక చవితి పర్వదినం సందర్భంగా తెలంగాణ ప్రజలకు, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలు తొలగించి, విజయాలను అందించే దైవంగా, వినాయకుణ్ణి హిందూ సమాజం కొలుచుకుంటుందని అన్నారు. దైవ పూజలను, ధార్మిక క్రతువులు విఘ్నేశ్వరుని పూజతో ప్రారంభించడం ద్వారా హిందూ సంప్రదాయాల్లో గణనాయకునికి తొలి ప్రాధాన్యతనిస్తామని కేసీఆర్ తెలిపారు. వాడ వాడలా మండపాలు ఏర్పాటు చేసుకుని తొమ్మిది రోజుల పాటు గణేశ్ నవరాత్రులు జరుపుకుంటూ, పిల్లలు పెద్దలు అత్యంత భక్తి శ్రద్ధలతో వినాయకునికి పూజలు నిర్వహిస్తారని తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, వ్యవసాయం తిరిగి గాడినపడి, పాడి పంటలతో తెలంగాణ రైతు కుటుంబాలు సుఖ సంతోషాలతో వర్ధిల్లేలా దీవించాలని కోరుతూ, ఏకదంతుడిని కేసీఆర్ ప్రార్థించారు.

# ఠాణాలో దాడిపై విచారణ జరిపించండి

(మొదటి పేజీ తరువాయి)
లీగల్ టీమ్ అడ్డుకోవడంతో వారు వెనుదిరిగారని తెలిపారు. సీసీటీవీ ఫుటేజ్‌ను విడుదల చేసి బాధ్యులపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

# నిందితులను నేరుగా అరెస్టు చేయొద్దు.. చట్టప్రకారమే దర్యాప్తు జరుపాలి

## - ఎర్రవల్లి రోడ్డు శుద్ధి కేసులో పోలీసులకు హైకోర్టు ఆదేశం



**హైదరాబాద్,సెప్టెంబర్ 15 :**
సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివాసం వద్ద రోడ్డును పసుపునీటితో శుద్ధి చేశారంటూ నమోదైన కేసులో నిందితులను నేరుగా అరెస్టు చేయరాదని హైకోర్టు ఆదేశించింది. నిందితులకు నోటీసులు జారీచేసి చట్టప్రకారం ఈ కేసు దర్యాప్తు జరుపాలని పోలీసులకు స్పష్టం చేసింది. ఈ కేసులో తమను అక్రమంగా అరెస్టు చేసే అవకాశం ఉన్నదన్న అనుమానంతో బీఆర్ఎస్‌కు చెందిన పలువురు వేర్వేరుగా 3 లంచ్ మోషన్ పిటిషన్లు దాఖలు చేయడంతో జస్టిస్ టీ మాధవీదేవి మంగళవారం పై ఆదేశాలు జారీచేశారు.

ప్రజావాణి తెలుగు దినపత్రిక
బుధవారం,
సెప్టెంబర్ 16, 2026



# ఆళ్ల నాని మృతికి 'అనంత' సంతాపం



**అనంతపురం బ్యూరో సెప్టెంబర్ 15 ప్రజా వాణి** మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ల నాని (ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్) మృతికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సంతాపం తెలియజేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో ఆళ్ల నాని డిప్యూటీ సీఎంగా, వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా సమర్ధవంతంగా పని చేశారన్నారు. మరీ ముఖ్యంగా కోవిడ్ సమయంలో ఆరోగ్యశాఖ మంత్రిగా కీలక పాత్ర పోషించారని, అనంతపురంలోని సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని కరోనా సమయంలో అందుబాటులోకి తీసుకురావడంలో ఆయన ప్రత్యేక చొరవ చూపారని గుర్తు చేసుకున్నారు. గుండెపోటుతో ఆయన హఠాన్మరణం చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని పేర్కొన్నారు. ఆళ్ల నాని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

# మంత్రి నారా లోకేష్ కు దువ్వాడ శ్రీధర్ (బాబా) వినతి

- "100 రోజుల్లో న్యాయం చేస్తాం" అన్న పలాస హామీ ఏమైంది?మత్స్యకార బిడ్డ కుటుంబానికి ఇచ్చిన మాటను మరిచిపోయారా ?
- మంత్రి లోకేశ్ కు గుర్తు చేశామంటున్న శ్రీదర్



**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లాలోని పలాస నియోజకవర్గ సమస్యలు పరిష్కారం కోసమే మంత్రి నారా లోకేశ్ పరిష్కారము చేసేందుకు హామీ ఇచ్చి మాట తప్పారని సామాజిక అబివృద్ధి కార్య కర్త, సాయిబాబా ఆలయం ట్రస్ట్ అధినేత దువ్వాడ శ్రీధర్ అన్నారు. శివానీ ఇంజినీరింగి కాలేజీలో చదువుతున్న విద్యార్థి మువ్వల నాగేష్ కు న్యాయ చేయాలన్న డిమాండ్ కు న్యాయం చేస్తామని ఇచ్చి2,058 రోజులు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి825 రోజులు పూర్తి అయిన సమస్యమిక్కు పరిష్కారము చేయాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు అని దువ్వాడ శ్రీధర్ అన్నారు.శివానీ ఇంజనీరింగ్ కాలేజీలో చదువుతున్న 18 ఏళ్ల మత్స్యకార కుటుంబానికి చెందిన విద్యార్థి మువ్వల నగేశ్ విషాద ఘటన 26-01-2021న జరిగింది. 2024లో పలాసలో జరిగిన 'యువగళం' కార్యక్రమంలో బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే మత్స్యకార బిడ్డకు పూర్తి న్యాయం చేస్తామని హామీ ఇచ్చి అమలు కాలేదని ఆయన గుర్తు చేశారు ఆ హామీ ఇచ్చి, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నేటికి 825 రోజులు గడిచాయి. మీరు ఇచ్చిన మాటను మరోసారి గుర్తు చేస్తున్నమని దువ్వాడ అన్నారు.మువ్వల నగేశ్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు మా పోరాటం ఆగదనీ దువ్వాడ శ్రీధర్ బాబా పలాస నియోజకవర్గం స్పష్టము చేశారు.

# ఎస్ ఎం సి ఎన్నికలకు షెడ్యూల్ విడుదల



**తవణంపల్లి సెప్టెంబర్ 15 ప్రజావాణి :** ఏపీ సమగ్ర శిక్ష ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు పాఠశాలలలో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ (SMC) ఎన్నికల ప్రక్రియ విడుదల చేయడం జరిగిందని తవణంపల్లి మండల విద్యాశాఖ అధికారి హేమలత మరియు మోహన్ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా ఎంఈఓ హేమలత మాట్లాడుతూ సెప్టెంబర్ 15న ఎన్నికల నోటిఫికేషన్, 18న ఓటర్ల జాబితా ప్రదర్శన, 25న అభ్యంతరాల స్వీకరణతో పాటు తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని, సెప్టెంబర్ 29న ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఎన్నికలు నిర్వహిస్తారు. అదే రోజు మధ్యాహ్నం 1:30 గంటలకు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక, 2 గంటలకు ప్రమాణ స్వీకారం, 3 గంటలకు తొలి ఎస్ ఎం సి సమావేశం నిర్వహించనున్నారని తెలిపారు. అనంతరంకొత్త మార్గదర్శకాల ప్రకారం ఎస్ ఎం సి లో లో విద్యార్థుల సంఖ్యను బట్టి 12 నుంచి 25 మంది సభ్యులు ఉంటారు. 75 శాతం మంది తల్లిదండ్రులు, కనీసం 50 శాతం మహిళలు ఉండేలా కమిటీని ఏర్పాటు చేయనున్నారు. ఎస్సీ, ఎస్టీ,ఓబీసీ, సిడ బ్ల్యూ ఎస్ఎన్, విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రాధాన్యత కల్పించడం జరిగిందని, ఎస్ ఎం సి పదవీకాలం రెండేళ్లుగా నిర్ణయించడం జరిగిందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

# వంకులూరు గడ్డపై వంతెన నిర్మాణము జరిగింది.

- తొలి అడుగు వేసిన మాజీ మంత్రి గౌతు శివాజీ
- గత సర్కారు వంతన నిర్మాణ జోలికి వెళ్ళలేదు
- వంకులూరు గడ్డపై వంతెన నిర్మాణం పూర్తి చేసేందుకు చర్యలు వీలుగా ఎమ్మెల్యే గౌతు శిరీష చర్యలు









**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లా వజ్రపుకొత్తూరు మండలం ఒంకులూరు వద్ద రాకాసిగెడ్డపై రూ.5.65 కోట్ల ప్రభుత్వ నిధులతో నిర్మించిన వంతెనతో ఈ ప్రాంతంలో రాకపోకలకు కొత్త ఊపిరి వచ్చింది. వంతెన నిర్మాణంతో మెట్టూరు నుంచి ఒంకులూరు మీదుగా అనకాపల్లి, బాహడపల్లి, బిడిమి, భేతాళపురం తదితర గ్రామాలతో పాటు ఉద్ధాన ప్రాంత ప్రజలకు రవాణా సౌకర్యం మరింత మెరుగుపడింది.

నాడు.. కాలినడక వంతెనతో తొలి అడుగు

గతంలో రాకాసిగెడ్డ దాటడం స్థానికులకు తీవ్ర ఇబ్బందిగా ఉండేది. ముఖ్యంగా వర్షాకాలంలో గెడ్డ ఉధృతంగా ప్రవహించడంతో ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి ఉండేది. విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లేందుకు, రైతులు వ్యవసాయ పనులకు, అత్యవసర పరిస్థితుల్లో రోగులను ఆసుపత్రులకు తరలించేందుకు అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారు.

ఈ పరిస్థితిని గుర్తించిన అప్పటి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యేగా పనిచేసిన గౌతు శ్యామసుందర శివాజీ రూ.50 లక్షల ప్రభుత్వ నిధులతో కాలినడక వంతెనను ఏర్పాటు చేశారు. దీంతో అప్పట్లో ప్రజలకు కొంత ఊరట లభించింది. అయితే కాలానుగుణంగా గ్రామాల జనాభా, రవాణా అవసరాలు పెరగడంతో వాహనాల రాకపోకలకు అనువైన శాశ్వత వంతెన అవసరం ఏర్పడింది.

నేడు.. రూ.5.65 కోట్లతో భారీ వంతెన

ప్రజల అవసరాన్ని గుర్తించిన పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ప్రత్యేక చొరవ తీసుకుని రాకాసిగెడ్డపై రూ.5.65 కోట్ల ప్రభుత్వ నిధులతో వాహన రాకపోకలకు అనువైన వంతెన నిర్మాణానికి కృషి చేశారు. నిర్మాణం పూర్తికావడంతో పరిసర గ్రామాల ప్రజల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.

ఒంకులూరు వంతెన అందుబాటులోకి రావడంతో మెట్టూరు నుంచి ఒంకులూరు మీదుగా అనకాపల్లి, బాహడపల్లి, బిడిమి, భేతాళపురం తదితర గ్రామాలకు రాకపోకలు సులభతరం కానున్నాయి. ఉద్ధాన ప్రాంతంలోని ప్రజలు సమీప పట్టణాలు, మార్కెట్లు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలకు చేరుకోవడానికి ఈ వంతెన కీలకంగా మారనుంది.

వర్షం వస్తే.. రాకపోకలు బంద్!

గతంలో రాకాసిగెడ్డ ఉధృతంగా ప్రవహించిన సమయంలో గ్రామాల మధ్య రాకపోకలు తీవ్రంగా దెబ్బతినేవని స్థానికులు గుర్తుచేస్తున్నారు. చిన్నపాటి వర్షానికే గెడ్డ పొంగిపొర్లడంతో కాలినడకన వెళ్లడం కూడా ప్రమాదకరంగా మారేది. అత్యవసర వైద్య పరిస్థితుల్లో రోగులను తరలించడం, గర్భిణులు, వృద్ధులు, చిన్నారులు ప్రయాణించడం మరింత కష్టంగా ఉండేది.

వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్‌కు తరలించేందుకు కూడా రైతులు ఇబ్బందులు పడేవారు. వర్షాకాలంలో రవాణా నిలిచిపోవడంతో పంట ఉత్పత్తులు సమయానికి మార్కెట్లకు చేరక నష్టాలు ఎదురయ్యే పరిస్థితులు ఉండేవి. ఇప్పుడు శాశ్వత వంతెన నిర్మాణంతో ఈ సమస్యలకు చెక్ పడనుంది.

అభివృద్ధికి కీలక అనుసంధానం

ఈ వంతెన కేవలం రెండు ప్రాంతాలను కలిపే నిర్మాణం మాత్రమే కాకుండా ఉద్ధాన ప్రాంతంలోని పలు గ్రామాలకు కీలక రవాణా అనుసంధానంగా మారనుంది. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రధాన రహదారులకు చేరుకోవడం సులభం కావడంతో విద్య, వైద్యం, వ్యవసాయం, వ్యాపార రంగాల్లో ప్రజలకు ప్రయోజనం కలగనుంది.

ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని గతంలో గౌతు శ్యామసుందర శివాజీ కాలినడక వంతెనకు నిధులు తీసుకురాగా.. ప్రస్తుతం ఆయన తనయ, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అదే ప్రాంతంలో రూ.5.65 కోట్లతో వాహన వంతెన నిర్మాణానికి కృషి చేయడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

'గెడ్డ'పై గెలిచిన అభివృద్ధి!

దశాబ్దాలుగా వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలిగించిన రాకాసిగెడ్డ.. ఇప్పుడు అభివృద్ధికి వారధిగా మారింది. వంతెన నిర్మాణంతో ప్రయాణ సమయం తగ్గడంతో పాటు అత్యవసర సేవలు గ్రామాలకు వేగంగా చేరుకునే అవకాశం ఏర్పడింది. పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, వ్యవసాయ కూలీలు, రైతులు, వ్యాపారులు, ఉద్యోగులు సహా అన్ని వర్గాల ప్రజలకు ఈ వంతెన ఉపయోగకరంగా మారనుంది.

రాకాసిగెడ్డపై వంతెన నిర్మాణం పూర్తవడం తమకు ఎంతో ఉపశమనాన్ని కలిగించిందని ఉద్ధాన ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న రవాణా సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని పేర్కొంటున్నారు.

# సలిగుట్ట తాండాలో వాటర్ ఫిల్టర్ ప్రారంభం

- వి ఆర్.వన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛమైన తాగునీటి కోసం కార్యక్రమం





**ఉమ్మడి రంగారెడ్డి జిల్లా : లిమంచాల (ప్రజావాణి): సెప్టెంబర్16** స్థానిక ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వి ఆర్ వన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంచాల మండలం. సలిగుట్ట తాండాలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్‌ను ఈరోజు ప్రారంభించారు.ప్రతి ఒక్కరికీ స్వచ్ఛమైన, శుద్ధమైన తాగునీరు అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజల అవసరాలను గుర్తించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా ఉపయోగకరమైన కార్యక్రమాలను నిరంతరం చేపట్టడమే వి ఆర్ వన్ ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ వి ఆర్ వన్ ఫౌండేషన్ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు."స్వచ్ఛమైన నీరు -- ప్రతి కుటుంబానికి ఆరోగ్యకరమైన భవిష్యత్తు" అనే లక్ష్యంతో మరిన్ని సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు.

# అనంతపురం జిల్లా ప్రజాప్రతినిధులకు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ఆత్మీయ విందు

- జిల్లా అభివృద్ధికి ప్రజాప్రతినిధుల సమన్వయం ఎంతో కీలకం





**అనంతపురం బ్యూరో సెప్టెంబర్ 15 మన ప్రజా వాణి** అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ జిల్లా ప్రజాప్రతినిధులకు మంగళవారం ఆత్మీయ విందు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాకు సంబంధించిన అభివృద్ధి అంశాలు, ప్రజా సమస్యలు, స్థానిక సంస్థల ఎన్నికలు తదితర అంశాలపై ప్రజాప్రతినిధులతో ఆత్మీయంగా చర్చించారు.ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్చార్జ్ మంత్రి రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టీజీ.భరత్, ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ.అస్మిత్ రెడ్డి, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు, స్థానిక సంస్థల ఎన్నికల అనంతపురం జిల్లా ఇన్‌ఛార్జ్ యేసు ప్రతాప్ రెడ్డి, తదితరులు హాజరయ్యారు. ఈ ఆత్మీయ విందు కార్యక్రమం ప్రజాప్రతినిధుల మధ్య స్నేహపూర్వక వాతావరణంలో సాగింది.స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరంపై కూడా కార్యక్రమంలో చర్చ జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలతో నిరంతరం మమేకమై వారి సమస్యలను తెలుసుకోవడం, ప్రభుత్వ అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం వంటి అంశాలపై ప్రజాప్రతినిధులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు.జిల్లా ప్రజాప్రతినిధుల మధ్య ఆత్మీయత, పరస్పర సహకారం, సమన్వయాన్ని మరింత బలోపేతం చేసే విధంగా ఈ కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో కొనసాగింది. అనంతపురం జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు ఆకాంక్షించారు.

# కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా

- చల్లా ధర్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే





**ప్రజావాణి ప్రతినిధి సుమన్ ఆత్మకూరు సెప్టెంబర్ 15:** పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మంగళవారం ఆత్మకూరు మండలంలోని నాగయ్యపల్లి, పెద్దాపూర్ గ్రామాల్లో ఇటీవల మృతిచెందిన మాజీ వార్డు సభ్యుల కుటుంబాలను ఆయన పరామర్శించారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

నాగయ్యపల్లి గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు అప్పని రాజీరు, పెద్దాపూర్ గ్రామానికి చెందిన బింగి రాజయ్య, చాపర్తి సమ్మయ్య కుటుంబాలను చల్లా ధర్మారెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి ధైర్యం చెప్పారు.

కష్టకాలంలో కార్యకర్తలకు అండగా..

ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. పార్టీ కార్యకర్తలు, నాయకులతో తనకు ఎప్పుడూ ప్రత్యేక అనుబంధం ఉంటుందన్నారు. కార్యకర్తల కుటుంబాల్లో ఎలాంటి కష్టం వచ్చినా తనవంతు సహకారం అందించేందుకు ముందుంటానని తెలిపారు. మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పులుకుర్తిలో చల్లా ధర్మారెడ్డి పరామర్శ

- మృతుల కుటుంబాలకు పరామర్శ.. అనారోగ్యంతో ఉన్న యువ నాయకుడికి పలకరింపు





**ప్రజావాణి హనుమకొండ నవీన్ బ్యూరోదామెర సెప్టెంబర్ 15:** పరకాల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు చల్లా ధర్మారెడ్డి మంగళవారం దామెర మండలం పులుకుర్తి గ్రామంలో పర్యటించారు. గ్రామంలో ఇటీవల మృతి చెందిన మాదారపు రామచంద్రం, గోవిందు సరోజన, పాముల నీల కుటుంబాలను ఆయన పరామర్శించారు.మృతుల కుటుంబ సభ్యులను కలిసి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్న చల్లా ధర్మారెడ్డి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, కష్టకాలంలో వారికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.అనారోగ్యంతో ఉన్న యువ నాయకుడికి పరామర్శ

అదేవిధంగా కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న యూత్ నాయకుడు మోరే చిరంజీవిని చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, వైద్యుల సూచనలు పాటిస్తూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కూడా మాట్లాడి ఆరోగ్య పరిస్థితిపై వివరాలు తెలుసుకున్నారు.

చల్లా ధర్మారెడ్డి పులుకుర్తి గ్రామంలో పర్యటించి బాధిత కుటుంబాలను పరామర్శించడంతో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయన వెంట ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సరఫరాలో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి

- తెలంగాణ విద్యావంతుల వేదిక నేత విశ్వ జంపాల డిమాండ్







**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, సెప్టెంబర్ 15(ప్రజా వాణి )** గార్ల మండల కేంద్రంలో గడిచిన 20 రోజులుగా మిషన్ భగీరథ ద్వారా తీవ్ర కలుషిత నీరు సరఫరా కావడం,కొన్ని వార్డులలో అసలు నీటి సప్లై లేకపోవడంపై తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు,న్యాయవాది విశ్వ జంపాల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న క్షేత్రస్థాయి అధికారుల అజాగ్రత్తతో పాటు, తీవ్రమైన ప్రజా సమస్యను జిల్లా యంత్రాంగానికి నివేదించడంలో విఫలమైన ప్రభుత్వ నిఘా వర్గాల నిర్లక్ష్యంపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ కు మెయిల్ ద్వారా వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా గార్ల మండల కేంద్రంలో మంగళవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు.గార్ల మండల కేంద్రంలోని అనేక వార్డుల్లో నల్లాల ద్వారా పాకురు పట్టిన మురికి నీరు వస్తుండగా, కొన్ని వార్డులలో అసలు తాగునీటి సప్లై పూర్తిగా నిలిచిపోయి ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని మండిపడ్డారు.కలుషిత నీటిని వాడటం వల్ల గ్రామంలో డయేరియా, టైఫాయిడ్, కలరా వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, ఇప్పటికే ప్రజలు విష జ్వరాలతో హాస్పిటల్స్ చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సెప్టెంబర్ 2న గ్రామసభలో ఖాళీ బిందెలతో మహిళలు, వివిధ పార్టీలు ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున నిరసన తెలిపినా స్థానిక అధికారుల్లో ఎలాంటి చలనం లేకపోవడం దారుణమన్నారు.సెప్టెంబర్ 13, 14 తేదీలలో సరఫరా అయిన మిషన్ భగీరథ నల్ల నీళ్ల ఫోటోలను జత చేసినట్లు తెలిపారు.?గ్రామంలో గత 20 రోజులుగా నీటి ఎద్దడి, కలుషిత నీటి సరఫరా జరుగుతున్నా, మహిళలు రోడ్డెక్కి ధర్నాలు చేసినా జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో ప్రభుత్వ నిఘా వర్గాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం స్వచ్ఛమైన తాగునీరు పొందడం పౌరుల ప్రాథమిక హక్కు అని, దానిని అందించకపోవడం అధికారుల బాధ్యతారాహిత్యానికి అద్దం పడుతోందన్నారు.?గార్ల గ్రామ పంచాయతీ పరిధిలోని మిషన్ భగీరథ లీకేజీలను అరికట్టి వెంటనే క్లోరినేషన్ చేసిన స్వచ్ఛమైన నీటిని అన్ని వార్డులకు పునరుద్ధరించాలని,నీటి సరఫరా లేని వార్డులతో సహా అన్ని ప్రాంతాలకు ఉచితంగా వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటిని అందించాలని డిమాండ్ చేశారు.బాధ్యులైన పంచాయతీ అధికారులు, మిషన్ భగీరథ ఇంజనీర్లు, విధుల్లో అలసత్వం వహించిన నిఘా వర్గాల అధికారులపై విచారణ జరిపి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి గార్ల ప్రజలకు తాగునీటి తిప్పల నుండి ఉపశమనం కలిగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# మాజీ ఉప సర్పంచ్ కుటుంబానికి చల్లా పరామర్శ

- తక్కళ్లపాడు: మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు





**ప్రజావాణి హనుమకొండ నవీన్ బ్యూరోదామెర సెప్టెంబర్ 15,:** మండలం తక్కళ్లపాడు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఉప సర్పంచ్ మార్త కోటి తల్లి జగతమ్మ ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మంగళవారం తక్కళ్లపాడులోని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా జగతమ్మ మృతి పట్ల చల్లా ధర్మారెడ్డి విచారం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# "ప్రజా వాణి దిన పత్రిక వార్తకు స్పందన"

- కాలేజీ విద్యార్థులకు బస్సు పునరుద్ధరణ
- ప్రజా వాణి కృషికి లద్నూరు గ్రామస్థుల హర్షం
- ప్రజా వాణి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు



**మద్దూరు సెప్టెంబర్ 15, ప్రజా వాణి,** మండలంలోని లద్నూరు గ్రామానికి చెందిన పలువురు విద్యార్థులు విద్యా కోసం జనగామకు వెళ్లేందుకు సౌకర్యంగా ఉన్న బస్సును తొలగించడంతో ఈ నెల 9న లద్నూరు గ్రామ పంచాయతీ ముందు 30 మంది విద్యార్థులు స్థానిక ప్రజా ప్రతినిధులు, విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు చేపట్టిన ధర్నాతో స్పందించిన డిపో మేనేజర్ ఏం. ఉషా మంగళవారం నుండి యధావిధిగా బస్సు పునరుద్ధరణ చేయడంతో డిపో మేనేజర్ కు కృతజ్ఞతలు తెలిపారు.అదే విధంగా మా విద్యార్థుల సమస్యను అధికారుల దృష్టికి మా సమస్యలు తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేసిన ప్రజా వాణి దిన పత్రిక యాజమాన్యానికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# సంగారెడ్డిలో జగ్గారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు













**మన సమగ్ర ప్రజావాణి సెప్టెంబర్ 15 (సంగారెడ్డి ) సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** వినాయక చవితి సందర్భంగా సంగారెడ్డి పట్టణంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని పలు వినాయక మండపాల్లో నిర్వహించిన తొలి రోజు పూజా కార్యక్రమాల్లో ఆయన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

తొలుత రామ్‌నగర్‌లోని రామ్ మందిర్ వద్ద వేడుకలు ప్రారంభమయ్యాయి. జగ్గారెడ్డి భజన చేస్తూ భక్తులతో కలిసి వీధుల గుండా ఊరేగింపుగా బ్రాహ్మణవాడకు చేరుకున్నారు. అక్కడి నుంచి మట్టి గణపతి విగ్రహాన్ని తీసుకువచ్చి రామ్ మందిర్‌లో ఏర్పాటు చేసిన మండపంలో ప్రతిష్ఠించారు.

అనంతరం వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, భరత్ సాయి రెడ్డి పర్యవేక్షణలో గంజి మైదాన్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో జగ్గారెడ్డి కుమార్తె జయారెడ్డి, అల్లుడు గుణ చైతన్య రెడ్డి తొలి పూజల్లో పాల్గొన్నారు.

అదేవిధంగా రామ్ మందిర్ యువసేన సభ్యుడు దత్తు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో జరిగిన ప్రత్యేక పూజల్లోనూ జగ్గారెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. సంగారెడ్డి టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కిరణ్ గౌడ్ అధ్యక్షతన చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపంలో కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుడు కూన సంతోష్ ఆధ్వర్యంలో ఐబీ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

బైపాస్ రోడ్డులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద భరత్ సాయి రెడ్డి యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో భరత్ సాయి రెడ్డి, ఆయన కాబోయే సతీమణి పాలక్ పటేల్ ఆధ్వర్యంలో తొలి రోజు పూజలు ఘనంగా జరిగాయి.

ఈ కార్యక్రమాల్లో జయారెడ్డి, గుణ చైతన్య రెడ్డి దంపతులు, కాబోయే వధూవరులు భరత్ సాయి రెడ్డి--పాలక్ పటేల్, నిర్మలా జగ్గారెడ్డి తదితర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ సంగారెడ్డి ప్రజలతో పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.

# ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌కు ఘన స్వాగతం

- వినాయక చవితి వేడుకల్లో ఘన సత్కారం





**కూకట్పల్లి (ప్రజావాణి) సెప్టెంబర్ 15** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని కూకట్‌పల్లిలోని దేవి ఇస్తానా హోమ్ విల్లాస్‌లో ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం మాజీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మొలుగు ఆనంద్‌రావు, గొట్టుముక్కల రంగరాజు తదితరులు పాల్గొన్నారు. వినాయక చవితి సందర్భంగా నాయకులు, భక్తులు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తా

- టీఆర్పి కార్మిక విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కాసిపేట ఉదయ్ కుమార్





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, సెప్టెంబర్ 15** తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టిఆర్పి) కార్మిక విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పెద్దపల్లి మాజీ జిల్లా అధ్యక్షులు కాసిపేట ఉదయ్ కుమార్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో టిఆర్పి అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మాదం రజినీకుమార్, కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. వారికి వినాయక చవితి పర్వదిన శుభాకాంక్షలు అందజేశారు.

కార్మికుల సంక్షేమమే ప్రధాన లక్ష్యం

ఈ సందర్భంగా నూతన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసిపేట ఉదయ్ కుమార్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో రాష్ట్రస్థాయి బాధ్యతలు అప్పగించిన పార్టీ అధినేత తీన్మార్ మల్లన్న, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం రజినీకుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణలోని సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికుల హక్కుల పరిరక్షణే తన ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు.

శ్రమ దోపిడీకి గురవుతున్న కార్మికులకు అండగా నిలిచి, చట్టబద్ధంగా అందాల్సిన వేతనాలు, సౌకర్యాలు, భద్రత కల్పించేలా క్షేత్రస్థాయిలో పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఫ్యాక్టరీలు, పరిశ్రమలు, గనుల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.

ప్రమాదాల బారినపడే కార్మిక కుటుంబాలకు తక్షణ న్యాయం, ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రతి కార్మికుడికి నైతిక, చట్టపరమైన మద్దతు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. తీన్మార్ మల్లన్న ఆశయాల సాధనలో భాగంగా తెలంగాణలోని ప్రతి కార్మిక కుటుంబానికి రాజ్యాధికార పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా విభాగాన్ని పటిష్టం చేస్తా

రాష్ట్రవ్యాప్తంగా కార్మిక విభాగాన్ని మరింత పటిష్టం చేసి, కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ వారి గొంతుకగా నిలిచేందుకు అహర్నిశలు కృషి చేస్తానని కాసిపేట ఉదయ్ కుమార్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి నంపుల్లి శివదాస్, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రం సంజీవ్, జిల్లా కార్యదర్శి, మాజీ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ అడ్లూరి గంగారం, రామగుండం పట్టణ అధ్యక్షులు గుంటి ఆంజనేయులు, ధర్మారం మండలం సోషల్ మీడియా కన్వీనర్ ముత్తునూరి అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

# సుల్తాన్ పూర్ బ్రిడ్జి వద్ద ప్రమాదాలకు నిలయం.. పట్టించుకోని అధికారులు!

- రిటైనింగ్ వాల్, హెచ్చరిక బోర్డులు లేక ప్రయాణికుల ప్రాణాలు గాల్లో..
వర్షాకాలంలో తప్పని ప్రమాదాలు



**గోరికొత్తపల్లి, సెప్టెంబర్ 15 (మన ప్రజావాణి) :-** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గోరికొత్తపల్లి మండలం సుల్తాన్ పూర్ బ్రిడ్జి వద్ద ప్రయాణికులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణిస్తున్నారు.రెండు మండలాల ప్రజలకు ప్రధాన రాకపోకల మార్గమైన ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయ్యి కొన్నినెలలు గడుస్తున్నా, ఇరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మించలేదు. కనీసం హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.రోజూ వందలాది వాహనాలు, విద్యార్థులు, రైతులు ఈ బ్రిడ్జి మీదుగానే వెళు_న్నారు. రాత్రి సమయంలో బ్రిడ్జి ఎక్కడ మొదలవుతుందో, ఎక్కడ అంతమవుతుందో తెలియడం లేదు. వర్షాకాలం వచ్చింది.. వరద నీరు ఉధృతంగా వస్తే బ్రిడ్జి కనిపించదు. ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత?" అని గోరికొత్తపల్లి, రేగొండ మండలాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వెంటనే బ్రిడ్జి ఇరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మించాలి. రాత్రి వేళల్లో కనిపించేలా రిఫ్లెక్టర్ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి. వర్షాకాలం నేపథ్యంలో ముందస్తు రక్షణ చర్యలు తీసుకోవాలి.ప్రమాదం జరిగిన తర్వాత స్పందించే కంటే, ముందే మేల్కొని చర్యలు తీసుకోవాలని స్థానికులు జిల్లా కలెక్టర్, =ఒదీ అధికారులను కోరుతున్నారు.

# కూకట్‌పల్లిలో వైభవంగా గణనాథుడి ఉత్సవం

- బజరంగ్ యూత్ అసోసియేషన్ వినాయకుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్





**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 15 (ప్రజావాణి)** కూకట్‌పల్లిలో బజరంగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. భారీగా కొలువుదీరిన గణనాథుడిని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, కూకట్‌పల్లి ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. భారీ వినాయక విగ్రహం భక్తులను విశేషంగా ఆకట్టుకోగా, ఉత్సవ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది.బజరంగ్ యూత్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడి ఆశీస్సులు పొందారు.

## కూకట్‌పల్లిలో భక్తిశ్రద్ధలతో బజరంగ్ యూత్ అసోసియేషన్ వినాయక చవితి వేడుకలు



**కూకట్‌పల్లి (ప్రజావాణి) సెప్టెంబర్ 15** కూకట్‌పల్లిలో బజరంగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద యువత, భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. వినాయక చవితి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, స్థానికులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమానికి సంబంధించిన దృశ్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి.

## ఖాళీ కుర్చీలతో తహశీల్దార్ కార్యాలయం !





**హుజురాబాద్ : ప్రజావాణి సెప్టెంబర్ : 15** హుజురాబాద్ పట్టణం లోని తహశీల్దార్ కార్యాలయంలో అధికారులు సమయపాలన పాటించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. ఉదయం 10:30 కి రావలసిన ఉద్యోగులు 11:30 దాటిన కార్యాలయానికి రాలేదని,దీనితో కార్యాలయం లో కుర్చీలన్ని ఖాళీగా దర్శనమిస్తున్నాయి అని తెలిపారు. ఉదయం నుంచి ప్రజలు గంటల తరబడి వేచి చూస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమయపాలన పాటించాలని కోరుతున్నారు.

## కొండాపూర్‌లో మొక్కలు నాటే కార్యక్రమం



**దండేపల్లి, సెప్టెంబర్ 15 (సక్రమ ప్రజావాణి)** :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా దండేపల్లి మండలం కొండాపూర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ ఇప్ప రవళి--సురేందర్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దర్శనాల నాగేష్, ఫీల్డ్ అసిస్టెంట్ కొల్లూరి సతీష్, ఉపాధి హామీ కూలీలు, గ్రామస్తులు పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని వారు కోరారు.

## మట్టి వినాయకుడి ప్రతిష్ఠాపనకు ద్వారక యువతకు అభినందనలు



**దండేపల్లి, సెప్టెంబర్ 15 (సక్రమ ప్రజావాణి):** పర్యావరణ పరిరక్షణను దృష్టిలో పెట్టుకుని దండేపల్లి మండలం ద్వారక గ్రామ యువత ఐకమత్యంగా మట్టి వినాయకుడిని ప్రతిష్ఠించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. సంప్రదాయాలను కాపాడుకుంటూనే ప్రకృతిని పరిరక్షించేలా యువత ముందుకు రావడం ఆదర్శప్రాయమన్నారు. ద్వారక గ్రామ యువత చూపిన మార్గాన్ని ఇతర గ్రామాల యువత కూడా ఆదర్శంగా తీసుకుని మట్టి వినాయకుల ప్రతిష్ఠాపనకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. యువత ఆలోచిస్తే మార్పు సాధ్యమని, యువత ముందడుగు వేస్తే సమాజంలో మార్పు వస్తుందని అన్నారు. మట్టి వినాయకుడు -- పర్యావరణ పరిరక్షణకు మన వంతు బాధ్యత అని పేర్కొంటూ ద్వారక గ్రామ యువతకు అభినందనలు తెలిపారు.

## హమారా ప్రసాద్ దిష్టిబొమ్మ దహనం..

● పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన అంబేద్కర్ సంఘం..



**ప్రజావాణి,ఇనుగుర్తి:** కల్పిత నాయకుడు అంబేద్కర్ అని విద్రోహపూరిత పుస్తక రచనకు పాల్పడి ఈనెల 18న,విడుదల చేస్తామని ప్రకటించిన రచయిత హమారా ప్రసాద్ దిష్టిబొమ్మను మండల కేంద్రం ఇనుగుర్తిలో మంగళవారం దహనం చేశారు. ఈ కార్యక్రమం అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు గోపన్దాస్ కృష్ణ ఆధ్వర్యంలో ఇచ్చారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్లో హమారా ప్రసాద్ ఎక్కడ ఉన్నా వెతికి పట్టుకొని చర్యలు తీసుకోవాలని కోరుతూ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గోపందాస్ కృష్ణ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల వారికి విద్య,ఉద్యోగ, చట్టసభల రిజర్వేషన్ల కు కారణమైన అంబేద్కర్ పై విషం చిమ్ముతూ కల్పిత పుస్తక రచనకు పూనుకోవడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఆయన పై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు,అంబేద్కర్ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల జ్ఞాపకార్థం విరాళంగా 100 స్టీల్ ప్లేట్లు అందజేత




**మంచిర్యాల జిల్లా ప్రజావాణి తేదీ 15:** దండేపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎం.పీ.టీ.సీ సభ్యులు గడిపెల్లి సత్యం ,గడిపెల్లి లచ్చన్న వారి తల్లి దండ్రులైన రాజవ్వ, ఇందయ్య జ్ఞాపకార్థం దండే పెల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు 5000 /- రూపాయల విలువ గల మధ్యాహ్న భోజనం సంబంధించిన 100 ప్లేట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంగర్స్ రాజేశ్వరరావు గారికి అందజేయడమైనది. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు అప్పల మనోహర్, చీ.శ్రీనివాస్ పాత రమేష్ చీ. రవీందర్ G.రామ్ మోహన్ రావు జ.ఎ.రమేష్ CH. శ్రీనివాస్ S. రవి పాల్గొన్నారు.

# కురవి మండల సమాఖ్య అధ్యక్ష ఎన్నికపై వివాదం

- ఎన్నికను రద్దు చేసి రహస్య బ్యాలెట్‌తో తిరిగి నిర్వహించాలి.
- అక్రమాలపై సమగ్ర విచారణకు సభ్యుల డిమాండ్.
- మండల సమాఖ్య సభ్యులు.



**డోర్నకల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్14,ప్రజావాణి :** కురవి మండల సమాఖ్య అధ్యక్ష ఎన్నికల ప్రక్రియపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తాయి. ఎన్నికను నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించారని ఆరోపిస్తూ మండల సమాఖ్యకు చెందిన పలువురు సభ్యులు విచారణకు డిమాండ్ చేశారు. ఈ మేరకు కొరివి గ్రామ సర్పంచ్ బాదావత్ లక్ష్మీరాజు నాయక్ కు సంబంధిత ఉన్నత అధికారులకు వినతిపత్రం అందజేశారు.
ఎన్నిక సందర్భంగా రహస్య బ్యాలెట్ విధానంలో ఓటింగ్ నిర్వహించాల్సి ఉండగా బహిరంగంగా ఓటింగ్ నిర్వహించారని సభ్యులు ఆరోపించారు. దీంతో సభ్యులు తమకు నచ్చిన అభ్యర్థికి స్వేచ్ఛగా ఓటు వేసే పరిస్థితి లేకుండా పోయిందని పేర్కొన్నారు. రహస్య బ్యాలెట్ నిర్వహించాలని పలుమార్లు కోరినా తమ విజ్ఞప్తిని పట్టించుకోలేదని తెలిపారు.

బలవంతంగా సంతకాలు?

ప్రస్తుతం ఎన్నికైన అధ్యక్షురాలికి మద్దతుగా పలువురు సభ్యుల నుంచి వారి స్వచ్ఛంద సమ్మతి లేకుండానే సంతకాలు తీసుకున్నట్లు సభ్యులు ఆరోపించారు. ఒత్తిడిలో సంతకాలు తీసుకున్నట్లు కొందరు సభ్యులు ఇప్పటికే అధికారులకు అభ్యంతరాలు తెలియజేస్తున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై సభ్యులందరి వాంగ్మూలాలను నమోదు చేసి వాస్తవాలను వెలుగులోకి తేవాలని కోరారు.

13 ఏళ్లుగా అదే పదవిలో కొనసాగింపు

కదారి స్వరూప సమ్మక్క సారక్క వీవోలో ఒకే వ్యక్తి సుమారు 13 సంవత్సరాలుగా నాయకత్వ పదవిలో కొనసాగుతున్నారని సభ్యులు పేర్కొన్నారు. దీర్ఘకాలంగా ఒకే వ్యక్తి పదవిలో కొనసాగడం వల్ల ఇతర అర్హత కలిగిన మహిళలకు నాయకత్వ అవకాశాలు దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా సాధికారత, పారదర్శకత, జవాబుదారీతనం లక్ష్యాలకు అనుగుణంగా నాయకత్వ అవకాశాలను కల్పించాలని కోరారు.
అదేవిధంగా ఎన్నికైన అధ్యక్షురాలి అర్హత, పదవీకాలం, నివాస అర్హత తదితర అంశాలను ఎస్. ఇ. ఆర్. ఎ ఫ్ నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారం అధికారులు పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.

రహస్య బ్యాలెట్‌తో మళ్లీ ఎన్నిక

ఎన్నికల ప్రక్రియపై స్వతంత్ర, నిష్పక్షపాత విచారణ జరిపి అక్రమాలు లేదా నిబంధనల ఉల్లంఘనలు నిర్ధారణ అయితే ప్రస్తుత ఎన్నికను రద్దు చేయాలని సభ్యులు డిమాండ్ చేశారు. జిల్లా స్థాయి సీనియర్ అధికారుల పర్యవేక్షణలో రహస్య బ్యాలెట్ విధానంలో తిరిగి ఎన్నిక నిర్వహించి, ప్రతి సభ్యురాలు ఎలాంటి ఒత్తిడి లేకుండా తన ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలని కోరారు.
ఈ కార్యక్రమంలో సంగెం హారిక, కొణతం సరస్వతి, మధ్యాహ్నపు రజిని, బుడమ సబిత, రాగిరి ఉమ, ఆమెడ లలిత, సిలివేర్ లక్ష్మి, లింగరబోయిన పార్వతి, మద్దోజ శ్రీదేవి, బత్తిని సుశీల తదితర సభ్యులు పాల్గొన్నారు. ఎన్నికల వ్యవహారంపై అధికారులు తక్షణమే స్పందించి సమగ్ర విచారణ చేపట్టాలని వారు కోరారు.
ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ రాజు నాయక్, వార్డు సభ్యులు నూతక్కి సాంబశివరావు, దళితరత్న దైవభద్రయ్య, ఆమెడ మల్లికార్జున్, రాగం వీరభద్రం,ఇరుగు వెంకన్న తదితరులు ఉన్నారు.

# పెద్దపల్లి మెయిన్ రోడ్డు విస్తరణ పనులు వేగవంతం

● వినాయక నిమజ్జనం లోపు మిగిలిన భవనాల తొలగింపునకు సహకరించాలి: ప్రభుత్వ విప్ విజయరమణారావు





**పెద్దపల్లి, సెప్టెంబర్ 15 (కమాన్ ప్రెస్ క్లబ్):** పెద్దపల్లి పట్టణ ప్రజల చిరకాల కోరిక అయిన జెండా చౌరస్తా నుంచి పెద్ద మసీదు వరకు మెయిన్ రోడ్డు విస్తరణ పనులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు మంగళవారం పరిశీలించారు. మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులతో కలిసి రోడ్డు విస్తరణ పనుల పురోగతిని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ.. పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి మెయిన్ రోడ్డు విస్తరణ ఎంతో కీలకమన్నారు. జెండా చౌరస్తా నుంచి పెద్ద మసీదు వరకు ఉన్న రహదారిని 80 అడుగుల నుంచి 60 అడుగులకు విస్తరించేందుకు మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం చేసిందని తెలిపారు. అయితే మెయిన్ రోడ్డు వ్యాపారుల విజ్ఞప్తి మేరకు రోడ్డు వెడల్పును 55 అడుగులకు కుదించినట్లు వెల్లడించారు.
ఇప్పటికే దాదాపు 90 శాతం మంది వ్యాపారులు స్వచ్ఛందంగా తమ భవనాలను తొలగించుకొని రోడ్డు విస్తరణ పనులకు సహకరించారని ఆయన పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధికి సహకరిస్తున్న వ్యాపారులకు పెద్దపల్లి పట్టణ ప్రజలు, మున్సిపల్ కౌన్సిల్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.
మిగిలిన 10 శాతం మంది వ్యాపారులు కూడా పట్టణ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వినాయక నిమజ్జనం లోపు మున్సిపల్ అధికారులు ఇచ్చిన మార్కింగ్ పరిధిలో తమ భవనాలను తొలగించుకోవాలని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా కోరారు. వారం రోజుల్లోగా రోడ్డు విస్తరణ పనులను 80 శాతం పూర్తి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఒకటి రెండు రోజుల్లో మురుగు కాలువల నిర్మాణ పనులను ప్రారంభిస్తామని వెల్లడించారు. మెయిన్ రోడ్డులో విద్యుత్ తీగల వల్ల ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా విద్యుత్ స్తంభాల స్థానంలో టవర్లను ఏర్పాటు చేసే చర్యలు చేపడతామని అన్నారు. పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి ప్రజలు, వ్యాపారులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, మున్సిపల్ చైర్మెన్ నూగిల్లా మల్లయ్య కౌన్సిలర్లు,మంథని నర్సింగ్ అమ్రేష్ క్రాంతి ఏఈ రాజుకుమార్, నాయకులు,మస్రత్ భూతగడ్డ సంపత్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# డివిజనల్ క్రీడల్లో కొలనూరు విద్యార్థుల సత్తా

● వివిధ క్రీడాంశాల్లో ప్రతిభ...
● పెద్ద సంఖ్యలో జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక....




**కొలనూరు:** సుల్తానాబాద్‌లో నిర్వహించిన డివిజనల్ స్థాయి పాఠశాల క్రీడా సమాఖ్య పోటీల్లో కొలనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచి సత్తా చాటారు. వివిధ క్రీడా విభాగాల్లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించి, పెద్ద సంఖ్యలో జిల్లా స్థాయి పోటీలకు ఎంపికై పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. పోటీల సందర్భంగా విద్యార్థులు క్రీడాస్ఫూర్తితో పోటీపడి, తమకు లభించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధనతో ఉత్తమ ప్రదర్శన కనబరిచి జిల్లా స్థాయికి అర్హత సాధించడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.
జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిట్టూరి యేసుదాసు, గ్రామ సర్పంచ్ పల్లె కనకయ్య, ఉపసర్పంచ్ పాకాల సంపత్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. అలాగే విద్యార్థులను క్రీడల్లో తీర్చిదిద్దుతూ, వారికి నిరంతరం శిక్షణ అందిస్తున్న పీడీ శ్రీ పూరెల్ల సదయ్యను వారు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడలు విద్యార్థుల్లో శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. చదువుతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యం ఇస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. డివిజనల్ స్థాయిలో సాధించిన విజయాన్ని మరింత ముందుకు తీసుకెళ్లి జిల్లా స్థాయిలోనూ ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. జిల్లా స్థాయి పోటీల్లోనూ ఇదే ఉత్సాహంతో పాల్గొని విజేతలుగా నిలిచి, కొలనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు, తమ తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని వారు విద్యార్థులకు సూచించారు. డివిజనల్ స్థాయిలోనే పెద్ద సంఖ్యలో విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక కావడం పాఠశాలలో క్రీడా ప్రతిభకు నిదర్శనమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. విద్యార్థుల విజయంతో పాఠశాల ప్రాంగణంలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి.

# జాబ్ మేళాల పేరుతో నిరుద్యోగులను మోసం చేస్తున్నారు

● కాంగ్రెస్ జాబ్ క్యాలెండర్ కాదు.. జాబ్‌లెస్ క్యాలెండర్
● ప్రభుత్వ ఖాళీలను దాచిపెట్టి.. ప్రైవేట్ ఉద్యోగాలతో ప్రచారమా?



**కోదాడ, సెప్టెంబర్ 15 (ప్రజావాణి):** జాబ్ మేళాలకు తాము వ్యతిరేకం కాదని, అయితే జాబ్ మేళాల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రచార రాజకీయాలను మాత్రమే వ్యతిరేకిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. ఎన్నికల ముందు ఏడాదికి రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్ ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగాల భర్తీపై స్పష్టత ఇవ్వకుండా ప్రైవేట్ ఉద్యోగాలను చూపిస్తూ నిరుద్యోగుల దృష్టిని మళ్లిస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 67,763 ఉద్యోగాలు భర్తీ చేసినట్లు చెబుతున్నప్పటికీ, అందులో కాంగ్రెస్ నోటిఫికేషన్ల ద్వారా భర్తీ అయినవి 16,978 మాత్రమేనని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ల ద్వారా 50,785 ఉద్యోగాలు భర్తీ అయ్యాయని ఆయన పేర్కొన్నారు. ఈ లెక్కల ప్రకారం 67 వేల ఉద్యోగాలు కాంగ్రెస్ ఖాతాలో వేసుకోవడం సరికాదన్నారు.

ప్రభుత్వ ఖాళీలు ఎందుకు దాచిపెడుతున్నారు?

గ్రూప్--1, డీఎస్సీ, పోలీస్ ఉద్యోగాల భర్తీ విషయంలోనూ ప్రభుత్వం నిరుద్యోగులను అయోమయానికి గురిచేస్తోందని మల్లయ్య యాదవ్ విమర్శించారు. రాష్ట్రంలో 19 వేల పోలీస్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని డీజీపీ పేర్కొన్నప్పటికీ 7,437 పోస్టులకే ప్రకటన ఇవ్వడంపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన రూ. 4 వేల నిరుద్యోగ భృతి ఏమైందో చెప్పాలన్నారు. ప్రైవేట్ కంపెనీల్లో రూ. 10 వేల నుంచి రూ. 15 వేల వరకు వేతనాలతో ఉద్యోగాలు ఇప్పిస్తూ వాటిని ప్రభుత్వ ఘనతగా ప్రచారం చేసుకోవడం నిరుద్యోగ యువతను అవమానించడమేనన్నారు. హుజూర్‌నగర్, కోదాడ ప్రాంతాల్లో ప్రభుత్వ శాఖల్లోని కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఖాళీలను కూడా పారదర్శకంగా భర్తీ చేయాలని కోరారు.

జాబ్ మేళాలపై శ్వేతపత్రం విడుదల చేయాలి

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి బహిరంగ సవాల్ చేస్తున్నానని మల్లయ్య యాదవ్ అన్నారు. హుజూర్‌నగర్‌లో ఇప్పటివరకు నిర్వహించిన జాబ్ మేళాల్లో ఎంతమంది నిరుద్యోగులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు, ఎంతమందికి ఉద్యోగాలు లభించాయి, ఎంతమంది వాస్తవంగా ఉద్యోగాల్లో చేరారు అనే పూర్తి వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గతంలో జాబ్ మేళాలో ఎంపికైన ఓ అభ్యర్థికి ఏడాది దాటినా ఉద్యోగం రాలేదన్న ఆరోపణలపై మంత్రి సమాధానం చెప్పాలని అన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని సిమెంట్ పరిశ్రమల్లో స్థానిక నిరుద్యోగ యువతకు ఇప్పటివరకు ఎన్ని ఉద్యోగాలు కల్పించారో వెల్లడించాలని ప్రశ్నించారు.

యువతకు జాబ్ మేళా ప్రభుత్వ ఖాళీలకు చీకటి మేళా' ' అన్నట్టుగా పరిస్థితి మారిందని విమర్శించారు. ప్రభుత్వ కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాలను కూడా పేపర్ నోటిఫికేషన్ ద్వారా పారదర్శకంగా భర్తీ చేసి అర్హులైన నిరుద్యోగులకు అవకాశం కల్పించాలని బొల్లం మల్లయ్య యాదవ్ డిమాండ్ చేశారు.

## ఉల్సాయిపాలెం గ్రామ పంచాయతీలో వికసిత్ భారత్ గ్యారెంటీ రామ్ జీ గ్రామ పంచాయతీ ప్రణాళిక (VGPP) గ్రామసభ



**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం సెప్టెంబర్ 15** ఉల్సాయిపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రాత్ల మోతిలాల్ అధ్యక్షతన VB-G RAM-G వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళిక (VGPP) మొదటి గ్రామసభ అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ప్రత్యేకాధికారి L. లోకిలాల్ (PD Housing) హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణలో ఎల్ నినో ప్రభావం వల్ల నీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉన్నందున గ్రామాల్లో ముందస్తు నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు, వ్యవసాయ పొలాల్లో ఫామ్ పాండ్స్, అలాగే వీధుల్లో డ్రైన్ ఎండ్ సోక్ ఫిట్స్ ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ గ్రామసభలో MPDO హందాని, MPO మోసిన్ బిన్ అహ్మద్, APO సూరానాయక్, ఉల్సాయిపాలెం పంచాయతీ కార్యదర్శి యం. రవికుమార్, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, EGS సిబ్బంది, వినోద్, రాధ, ఫీల్డ్ అసిస్టెంట్లు (FA’s), పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సూచనలను సైతం పట్టించుకోని పంప్ హౌస్ అధికారులు

● సర్పంచ్ మారబోయిన ప్రభాకర్,



**ప్రజావాణి శాయంపేట** మండలంలోని జోగంపల్లి చలివాగు ప్రాజెక్టులో నీటిమట్టం రోజురోజుకూ తగ్గిపోతుండటంపై స్థానిక రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రాజెక్టులో కనీసం 17 అడుగుల నీటిమట్టం కొనసాగించాల్సి ఉన్నప్పటికీ, పంప్‌హౌస్ అధికారులు మోటార్లను నడుపుతూ నీటిని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని సర్పంచ్ మారబోయిన ప్రభాకర్ ఆరోపించారు మంగళవారం రైతులతో కలిసి చలివాగు ప్రాజెక్టును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టులో 17 అడుగుల నీటిని నిల్వ ఉంచిన అనంతరం అదనంగా వచ్చే నీటిని మాత్రమే ఇతర ప్రాంతాలకు తరలించాల్సి ఉంటుందని అన్నారు. కానీ ప్రస్తుతం ప్రాజెక్టులో నీటిమట్టం గణనీయంగా తగ్గిపోయి బొందలు తేలే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కూడా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ ఆదేశాల మేరకు పలుమార్లు పంప్‌హౌస్‌ను బంద్ చేయించినప్పటికీ, అధికారులు మళ్లీ మోటార్లు నడుపుతూ నీటిని తరలిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ విషయంపై ఎమ్మెల్యే సూచనలు చేసినప్పటికీ ఆయన మాట లెక్కచేయకుండా సంబంధిత అధికారులు వ్యవహరిస్తున్నారని అన్నారు. చలివాగు ప్రాజెక్టు నీటిపై ఆధారపడే రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని అధికారులు వెంటనే నీటి తరలింపును నియంత్రించాలని సర్పంచ్, రైతులు డిమాండ్ చేశారు. ప్రాజెక్టులో తప్పనిసరిగా 17 అడుగుల నీటిమట్టాన్ని కొనసాగించి, అదనపు నీటిని మాత్రమే ఇతర ప్రాంతాలకు తరలించాలని కోరారు. రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు లక్కం రాంబాబు, కవటం ప్రభాకర్, నరసయ్య, కర్ణాకర్, స్వర్గం ప్రభాకర్, రవి, సదానందం, బిక్షపతి నరేష్,వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ కు బస్సు సౌకర్యం కల్పించాలని డిపో మేనేజర్ కు వినతి పత్రం

● సిద్ధిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి రామడుగు బాల్ రాజ్

● పై అధికారులకు నివేదిక పంపి చర్యలు తీసుకుంటాం

● జనగామ బస్సు డిపో మేనేజర్ ఏం.ఉషా



**మద్దూరు సెప్టెంబర్ 15, ప్రజా వాణి** ,మండలంలోని లద్నూరు మీదుగా రెవెన్యూ డివిజన్ హుస్నాబాద్ కు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ మంగళవారం లద్నూరు గ్రామ మాజీ సర్పంచ్ సిద్ధిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి రామడుగు బాల్ రాజ్ బస్సు డిపో మేనేజర్ ఏం.ఉషాకు జనగామలోని తన కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్ధిపేట, జనగామ జిల్లాలకు సరిహద్దులో ఉండడం వల్ల ప్రజలు హుస్నాబాద్ అర్ డి ఓ కార్యాలయానికి వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని అన్నారు. తక్షణమే మా మద్దూరు మండల ప్రజల బాధలను దృష్టిలో ఉంచుకొని నూతన బస్సు బసౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజల అభివృద్ధే లక్ష్యంగా అధికారులు పనిచేయాలి

■ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్..

■ భూ రికార్డుల్లో పూర్తి స్పష్టత తీసుకురావాలి.

■ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి.

■ యంగ్ ఇండియా పాఠశాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి.

■ విధుల్లో నిర్లక్ష్యంపై ఆర్ఐ, ఎంపీడీవోపై చర్యలకు ఆదేశాలు..









**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (15 సెప్టెంబర్ 26):** దుమ్ముగూడెం మండలంలోని మల్కానపల్లి, చిన్నబండిరేవు గ్రామాల్లో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం రోజు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలు, సేవలు సకాలంలో అందేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయడంతో పాటు, పరస్పర సమన్వయంతో పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మల్కానపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూ రీ సర్వే పనులను కలెక్టర్ అంకిత్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి పరిశీలించారు. సుమారు 2 కిలోమీటర్లు అటవీ ప్రాంతం గుండా నడిచి క్షేత్రస్థాయిలో సర్వే పనుల పురోగతిని పరిశీలించారు. గ్రామ సరిహద్దులు, భూముల విస్తీర్ణం, ఎంజాయర్ల వివరాలు, పాత రెవెన్యూ రికార్డులు, క్షేత్రస్థాయి కొలతలు, రీ సర్వే పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామ సరిహద్దుల నిర్ధారణ పూర్తయినప్పటికీ రీ సర్వే ప్రక్రియ పెండింగ్‌లో ఉండటంపై కలెక్టర్ సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పాత రికార్డులు, మ్యాప్‌లు, క్షేత్రస్థాయి కొలతలను సమన్వయం చేసి భూ రికార్డుల్లో పూర్తి స్పష్టత తీసుకురావాలని సూచించారు.

సర్వే పరిధిలో సుమారు 120 మంది ఎంజాయర్లు ఉన్నట్లు అధికారులు వివరించగా, వారి సంఖ్య, భూ వివరాలు, పట్టాదారు పాసుపుస్తకాల పరిస్థితి, రీ సర్వే పురోగతిపై కలెక్టర్ సంబంధిత ఆర్ఐను ప్రశ్నించారు. అయితే ఆర్ఐ సరైన వివరాలను, ప్రాథమిక సమాచారాన్ని స్పష్టంగా అందించలేకపోవడంతో కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. భూ రికార్డులు, సర్వే వివరాలపై క్షేత్రస్థాయి అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సంబంధిత ఆర్ఐపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అటవీ ప్రాంతాలకు సంబంధించిన పాత సర్వే రికార్డులు, సరిహద్దుల వివరాలను అటవీ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని రీ సర్వేను వేగవంతం చేయాలని సూచించారు. దుమ్ముగూడెం మండలంలో మొత్తం 8 గ్రామాల్లో భూ రీ సర్వే చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. ఇప్పటివరకు 5 గ్రామాల సరిహద్దుల నిర్ధారణ పూర్తికాగా, 3 గ్రామాల్లో గ్రామసభలు పూర్తయ్యాయని, లింగాపురం పరిధిలో సుమారు 250 ఎకరాల్లో రీ సర్వే జరుగుతున్నట్లు వివరించారు. మిగిలిన పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసేలా ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు.

మల్కానపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించి, లబ్ధిదారుల వారీగా నిర్మాణ పురోగతిని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాల సంఖ్య, వారికి నిర్వహించిన సర్వే వివరాలను ఎంపీడీవో వివేక్ చంద్రను అడిగి తెలుసుకునే ప్రయత్నంలో సరైన సమాచారం అందించలేకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం, సరైన సమాచారం అందించకపోవడంపై ఎంపీడీవోకు చార్జ్‌మెమో జారీ చేసి, 24 గంటల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ప్రయోజనం అందేలా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని నిరంతరం పర్యవేక్షించి, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. చిన్నబండిరేవు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాల భవనాలు, తరగతి గదులు,వసతి గృహాలు,ఇతర మౌలిక వసతుల నిర్మాణ పురోగతిని పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు వసతి, భోజనం, క్రీడలు, ఇతర అవసరమైన సౌకర్యాలు సమగ్రంగా అందేలా క్యాంపస్‌ను అభివృద్ధి చేయాలని సూచించారు. నిర్మాణ పనులను వేగవంతం చేయడంతో పాటు నాణ్యతా ప్రమాణాలు, సాంకేతిక నిబంధనలు, ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ యంత్రాంగం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ అంకిత్ అన్నారు . ప్రతి అధికారి తన పరిధిలోని పనులపై పూర్తి అవగాహన కలిగి, క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ పర్యటనలో తహసీల్దార్ అశోక్ కుమార్, ఎంపీడీవో వివేక్ చంద్ర, ఆర్ఐ, సర్వే అధికారులు, రెవెన్యూ, గృహ నిర్మాణ, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఖేలో ఇండియా ఖో-ఖో పోటీలకు రైజింగ్ సన్ విద్యార్థి ఎంపిక



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, సెప్టెంబర్ 15** పెద్దపల్లి జిల్లా ఖో-ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 12న అప్పన్నపేట జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన ఖేలో ఇండియా సెలక్షన్ ట్రయల్స్‌లో రైజింగ్ సన్ పాఠశాల విద్యార్థి సూఫియాన్ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి ఖో-ఖో పోటీలకు ఎంపికయ్యాడు.ఈ నెల 16న హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి ఖో-ఖో పోటీల్లో సూఫియాన్ పాల్గొననున్నట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు తగురం తిరుపతి తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సయీద్ అహ్మద్, ప్రధానోపాధ్యాయులు హకీంఖాన్ విద్యార్థి సూఫియాన్‌ను అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# ఇనుగుర్తి మండల ప్రెస్ క్లబ్ ఏకగ్రీవం..

● నూతన అధ్యక్షులుగా మహేందర్ రెడ్డి



యాకుబ్ పాషా మహేందర్ రెడ్డి భాస్కర్



**ప్రజావాణి,ఇనుగుర్తి:** మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా నమస్తే తెలంగాణ రిపోర్టర్ కుంభం మహేందర్ రెడ్డి ఎన్నికయ్యారు. మండల కేంద్రం ఇనుగుర్తిలోని వద్దిరాజు నారాయణ మెమోరియల్ పార్కులో సోమవారం వినాయక చవితి పురస్కరించుకొని మండల నూతన ప్రెస్ క్లబ్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.క్లబ్ ఉపాధ్యక్షులుగా సూర్య దినపత్రిక రిపోర్టర్ షేక్ యాకూబ్ పాష, ప్రధాన కార్యదర్శిగా వార్త దినపత్రిక రిపోర్టర్ దార్ల భాస్కర్,కోశాధికారిగా దిశ రిపోర్టర్ జాటోత్ సంతోష్, సంయుక్త కార్యదర్శిగా మన తెలంగాణ విలేకరి కూటికంటి మధు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల సాధనకు,పరిష్కారానికి మండల జర్నలిస్టుల సమాలోచనల సహకారంతో కృషి చేస్తానన్నారు.తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మండల విలేకరులకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో వివిధ పత్రికల మండల జర్నలిస్టులు పాల్గొన్నారు

# హింగే భాస్కర్‌కు నాగూర్ల వెంకటేశ్వర్లు ఘన సత్కారం.



**ఎల్కతుర్తి ప్రజావాణి న్యూస్:-**వ్యవసాయ రంగంలో రైతులకు అందిస్తున్న సేవలను గుర్తించి స్వర్ణ నంది పురస్కారం అందుకున్న రైతు నాయకులు హింగే భాస్కర్ను తెలంగాణ ఫర్టిలైజర్ అండ్ సీడ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నాగూర్ల వెంకటేశ్వర్లు ఘనంగా సత్కరించారు.రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తిస్తూ వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న హింగే భాస్కర్ సేవలను గుర్తించి స్వర్ణ నంది పురస్కారం అందుకోవడం పట్ల నాగూర్ల వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు. రైతుల కోసం అంకితభావంతో పనిచేస్తున్న వారికి ఇలాంటి పురస్కారాలు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తాయని అన్నారు.ఈ సందర్భంగా నాగూర్ల వెంకటేశ్వర్లు గారు తన నివాసంలో హింగే భాస్కర్‌ను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.భవిష్యత్తులోనూ రైతుల సంక్షేమం కోసం మరింతగా సేవలందించాలని ఆకాంక్షించారు.రైతుల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, రైతులకు అవసరమైన సూచనలు,సహకారం అందిస్తూ హింగే భాస్కర్ చేస్తున్న సేవలు అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. రైతు సంక్షేమం కోసం పనిచేసే నాయకులను గుర్తించి గౌరవించడం ద్వారా మరింత మంది రైతు సేవా కార్యక్రమాల వైపు ముందుకు రావడానికి స్ఫూర్తి లభిస్తుందని అన్నారు.

# వరండాలో ఒక కుర్చీ.. ఒక బల్ల.. ఇదేనా మండల కేంద్రం పోస్ట్ ఆఫీస్...!

■ ముదిగొండలో 'తపాలా' వ్యవస్థ అస్తవ్యస్తం..?

■ సమయపాలన పట్టించుకోని ఉద్యోగులు...?

■ ఉన్నతాధికారులు స్పందించేదెప్పుడు?




ఖమ్మం జిల్లా ముదిగొండ మండల కేంద్రంలో పాలనా సౌలభ్యం కోసం ముదిగొండను మండల కేంద్రంగా మార్చి ఏళ్లు గడుస్తున్నా, ఇక్కడి తపాలా శాఖ పరిస్థితి మాత్రం అత్యంత దయనీయంగా మారింది. కనీసం ఒక సొంత భవనం గానీ, సరైన అద్దె ఇల్లు గానీ లేక ముదిగొండ బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ ఒక చిన్న ఇంటి వరండాలో కాలం వెళ్లదీస్తోంది. ఆ వరండాలో ఒక కుర్చీ, ఒక చిన్న టేబుల్ వేసి నడుపుతున్నారంటే ఇక్కడి దుస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.సమయానికి తీయరు.. సేవలూ దొరకవు!మండల కేంద్రంలోని ఈ పోస్ట్ ఆఫీస్ ఎప్పుడు తీస్తారో, ఎప్పుడు మూస్తారో తెలియని పరిస్థితి నెలకొందని స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర పనుల కోసం వచ్చే ప్రజలు గంటల తరబడి ఎదురుచూడాల్సి వస్తోంది. కనీసం కూర్చోవడానికి స్థలం లేక, ఎండకు ఎండుతూ, వానకు నానుతూ వరండా బయటే నిలబడాల్సి వస్తోందని మహిళలు, వృద్ధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

.గోకినేపల్లి చుట్టూ.. ప్రదక్షిణలు.. వ్యాపారుల గోస...?

ముదిగొండ మండల కేంద్రం అయినప్పటికీ, ఇక్కడి ప్రధాన తపాలా సేవలన్నీ పక్కనే ఉన్న గోకినేపల్లి సబ్ పోస్ట్ ఆఫీస్ ఎస్ ఓ పరిధిలోనే సాగుతున్నాయి. ముదిగొండ రోజురోజుకూ పెద్ద వ్యాపార కేంద్రంగా ఎదుగుతున్నా, బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే అత్యవసర తపాలా సేవల కోసం తీవ్ర ఆలస్యం జరుగుతోందని సమాచారం. ముదిగొండకు 'మెయిన్ ఆఫీస్' రావాల్సిందే!రెవెన్యూ మండలంగా మారిన ముదిగొండకు పూర్తి స్థాయి సబ్ పోస్ట్ ఆఫీస్ మంజూరు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. కానీ అధికారులు పాత రికార్డులను పట్టుకుని, పక్క ఊరి సబ్ ఆఫీస్ కింద ముదిగొండను నడపడం పట్ల పలువురు వినియోగదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా భారత తపాలా శాఖ ఉన్నతాధికారులు నిద్ర మత్తు వీడి, తక్షణమే స్పందించాలి. ముదిగొండ బ్రాంచ్ ఆఫీస్‌ను పూర్తి స్థాయి "సబ్ పోస్ట్ ఆఫీస్" గా అప్‌గ్రేడ్ చేసి, ఒక మంచి భవనంలోకి మార్చాలని, ముదిగొండకు మెయిన్ ఆఫీస్ హోదా కల్పించాలని మండల ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

# CMRF చెక్కుల పంపిణీ కార్యక్రమం

● మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (BLR



**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం సెప్టెంబర్ 15**ఈరోజు మిర్యాలగూడ MLA క్యాంపు కార్యాలయంలో జవీ=ఖీ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది.మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి BLR) చేతుల మీదుగా లబ్ధిదారులకు CMRF చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, సర్పంచులు మరియు BLR బ్రదర్స్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కోసం నిరంతరం అందుబాటులో ఉంటూ, అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా సహాయం అందించేందుకు MLA BLR కృషి చేస్తున్నారు.

# ఉప్పల్ జోనల్ కార్యాలయం వినాయక పూజలో పాల్గొన్న

● ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 15 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా (ప్రజావాణి )** ఉప్పల్ జోనల్ కార్యాలయంలో వినాయక చవితి సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక వినాయక పూజ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తా గారితో కలిసి ఎమ్మెల్యే గారు వినాయకుడికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలంతా భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు. గణనాథుడి ఆశీస్సులతో ఉప్పల్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని, ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ జోనల్ కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లిలో ఘనంగా వినాయక చవితి వేడుకలు

● కూకట్‌పల్లి బజరంగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొలువుదీరిన భారీ వినాయకుడు





**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 15 (ప్రజావాణి)**కూకట్‌పల్లి బజరంగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ వినాయక విగ్రహం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ప్రత్యేక అలంకరణలు, పూజా కార్యక్రమాలతో ఉత్సవ వాతావరణం నెలకొంది.భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విఘ్నేశ్వరుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. యువత ఆధ్వర్యంలో వేడుకలను క్రమబద్ధంగా నిర్వహిస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. ప్రతినిధి: మునిపల్లి నరేష్ యాదవ్

# భారీ వర్షాలకు అలుగు పారుతున్న చెరువులు కుంటలు

● పంటలకు ప్రాణం పోసిన వర్షాలు.



**రాయపోల్ సెప్టెంబర్ 15 (ప్రజావాణి)** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావం వలన వర్షాలు భారీగా కురవడంతో సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలకు చెరువులు కుంటలకు భారీగా నీరు చేరి అలుగు పాడుతున్నాయి. రైతులు వేసిన పంటలు ఎండిపోయే దశలో తుఫాన్ తో వర్షాలు క్రూడంతో అన్నదాత వేసిన పంటలకు ఊపిరి పోసింది. దీంతో రైతులు ఎంతో సంతోషపడి వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. వేలాది రూపాయల పెట్టుబడులు పెట్టి రైతన్న పంటలు సాగు చేశారు. అయితే వర్షాలు సకాలంలో పడకపోవడంతో నిత్యం ఆకాశం వైపు చూడాల్సిన పరిస్థితి రైతుకు ఏర్పడింది. ఈ క్రమంలో బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడడం ద్వారా అటు చెరువుల కుంటల్లోకి నీరు రావడం. ఇటు రైతులు వేసిన పంటలకు వర్షాలు జీవం పోయడంతో వానకాలం సాగు పై రైతులకు భరోసా కలిగింది. ఇప్పటికే రాయపోల్ మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని టెంకంపేట. కొత్తపల్లి. రాయపోల్ నల్లచెరువు తో పాటు పలు గ్రామాల్లో కుంటలు చెరువులు మత్తడి దుంగుతున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావం వలన వర్షాలు కురవడంతో రైతులు వేసిన పంటలకు ఆశలు చిగురించాయి. మొక్కజొన్న. వరి. పత్తి ఇతర పంటలకు వర్షాలు ఎంతో మేలు చేకూరాయి. దీంతో రైతన్నలు వ్యవసాయ పనులో నిమగ్నమై ఉండగా అందుకు తగ్గట్టుగా యూరియా అవసరం ఉండగా యాప్ తో రైతులు నాన్న తంటలు పడుతున్నారు. యూరియా ప్రస్తుతం అవసరం ఉండగా యాప్ తో రైతులకు యూరియా సకాలంలో దొరకకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు అందుబాటులో ఉండి రైతులకు యూరియా అందే విధంగా చర్య తీసుకోవాలని మండల రైతులకు కోరుతున్నారు.

# అభివృద్ధి పథకాలపై 18న సమీక్షా సమావేశం

● ఎంపీడీవో శ్రీజా రెడ్డి




**మంథని నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 15, ప్రజావాణి:** మండలంలో ప్రభుత్వ అభివృద్ధి పథకాల అమలు, ప్రగతిపై ఈ నెల 18న సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు మండల ప్రజా పరిషత్ అధికారిని శ్రీజ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు మంథని మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండల ప్రత్యేకాధికారి అధ్యక్షతన సమావేశం జరుగుతుందని పేర్కొన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలతో పాటు వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై సమావేశంలో సమీక్షించనున్నారు. వ్యవసాయం, ఉద్యానవనం, విద్య, గ్రామీణాభివృద్ధి, వైద్యారోగ్యం, రెవెన్యూ, మిషన్ భగీరథ, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్, నీటిపారుదల, విద్యుత్, పశుసంవర్ధక, రహదారులు-భవనాలు, అటవీ, సాంఘిక సంక్షేమం, గృహ నిర్మాణం తదితర శాఖల పనులను పరిశీలించనున్నారు.మండలంలోని సమస్త గ్రామాల సర్పంచులు, మండల స్థాయి అధికారులు సమావేశానికి సకాలంలో హాజరై విజయ వంతం చేయాలని అధికారులు కోరారు. ఆయా శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలను ఈ నెల 17లోగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.

# నా సంతకం పాత పెన్షన్ సాధనకై

● టి.జి.సి.పి.ఎస్.ఈ.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగవెల్లి ఉపెందర్.





**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం సెప్టెంబర్ 15** ఉద్యోగుల పాలిట శాపంగా మారిన సి.పి.ఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ తెలంగాణ సి.పి.ఎస్ ఉద్యోగుల సంఘం టి.జి.సి.ప్ ఎస్ ఈ యు ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టామని తెలంగాణ సి.పి.ఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగవెల్లి ఉపెందర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయాలు,పాఠశాలలో ఉన్న ఉద్యోగ,ఉపాధ్యాయుల నుండి సంతకాల సేకరించి రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు. సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా నల్గొండ జిల్లా అడవి దేవులపల్లి మండలంలోని అడవి దేవులపల్లి ఉన్నత పాఠశాలలో, ప్రాథమిక పాఠశాలలో,బాల్నేపల్లి ప్రాథమిక పాఠశాలలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి రమావత్ వరలక్ష్మి,యు.టి ఎఫ్ మండల అధ్యక్షులు శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి లోక్యానాయక్,పీ ఆర్టీయు రాష్ట్ర నాయకులు శ్రీనివాసరావు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు భగవాన్ నాయక్,పార్వతి, ఉపాధ్యాయులు శోభ, శివశంకర్,దమయంతి,సురేష్, యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

# తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత KCR గారిదే

● మిర్యాలగూడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు
● 17న తండాల నుం చి కొత్త జి.పి లుగా ఏర్పడ్డ మరియు అన్ని ఎస్టి
● గ్రామ పంచాయతీల్లో KCR చిత్రపటానికి పాలాభిషేకం






**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం సెప్టెంబర్ 15**మిర్యాలగూడ: తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు హయాంలో తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి గిరిజనులకు ఆత్మగౌరవం, స్వయం పాలన కల్పించినందుకు కృతజ్ఞతగా ఈ నెల 17వ తేదీన తండాలు గ్రామ పంచాయతీలుగా మారిన గ్రామాల్లో ఖజ= చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించనున్నట్లు మిర్యాలగూడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో, మిర్యాలగూడలోని BRS పార్టీ కార్యాలయంలో ఈ రోజు నిర్వహించిన సమావేశంలో ప్రకటించారు.
తెలంగాణ రాష్ట్రంలో గిరిజనుల చిరకాల ఆకాంక్షను గుర్తించి తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసిన ఘనత KCR గారికే దక్కుతుందని భాస్కర్ రావు పేర్కొన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో ఖజ= గారి హయాంలో మొత్తం 58 నూతన గ్రామ పంచాయతీలు మంజూరు కాగా, అందులో 40 తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అదేవిధంగా గ్రామ పంచాయతీ భవనాలు, దీ రోడ్లు, ు గ్రామాల్లో రోడ్ల నిర్మాణం, గిరిజన గురుకుల పాఠశాలల భవనాలు, సంత్ సేవాలాల్ భవనం వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయించి గిరిజనుల అభివృద్ధికి కృషి చేసినట్లు భాస్కర్ రావు తెలిపారు.
"తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి గిరిజనులకు ఆత్మగౌరవాన్ని కల్పించిన KCRకి కృతజ్ఞతగా 17వ తేదీన ప్రతి తండా గ్రామ పంచాయతీలో KCR గారి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహిస్తాం. గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం కోసం KCR గారు చేసిన కృషిని ప్రజలకు వివరిస్తాం" అని భాస్కర్ రావు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి తండా గ్రామ పంచాయతీలకు చెందిన BRS పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, గిరిజనులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.అనంతరం మిర్యాలగూడ నియోజకవర్గ గిరిజన నేతలతో ఖజ= చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. తదుపరి ధనావత్ చిట్టిబాబు నాయక్ ఆధ్వర్యములో పార్టీ కార్యాలయం నందు ప్రెస్ మీటి నిర్వహించి గిరిజన ప్రజలకు కెసిఆర్ ఏమేమి చేసారు వివరించారు..
కార్యక్రమములో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి ,దుర్గంపూడి నారాయణరెడ్డి, చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎండి యూసుఫ్, ధనావత్ చిట్టిబాబు నాయక్, ఆంగోతు హాతిరామ్ నాయక్ ,చౌగాని భిక్షం గౌడ్ ,మట్టపల్లి సైదులు యాదవ్, దిరావత్ పాచు నాయక్, కుందూరు వీరకోటిరెడ్డి, ధనావత్ బాలాజీ నాయక్ ,కుర్రా సేవియా నాయక్ ,నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, ధనావత్ ప్రకాష్ నాయక్ డి పి ఎన్, చిర్రా మల్లయ్య యాదవ్, కుర్ర శ్రీను నాయక్, లావూరి శ్రీను నాయక్, పున్నా నాయక్ ,పీసీకే ప్రసాద్, రాయికింది సైదులు, ధనావత్ శంకర్ నాయక్, ధనావత్ వీరా నాయక్ ,ధనావత్ సచిన్ నాయక్, నాగు నాయక్, శ్రీను నాయక్ ,రామావత్ వినోద్ నాయక్, పల్సాని రాంరెడ్డి, పడిగపాటి సైదిరెడ్డి, మాలోతు బాలశంకర్ నాయక్, బాణావత్ సైదా నాయక్ ,ధనావత్ వెంకటేశ్వర్లు నాయక్, మాలావత్ రవీందర్ నాయక్, గాంధీ నాయక్, ఆడోతు లింగ నాయక్, బాలా నాయక్, ముని నాయక్ ,శ్రీను, దసరా నాయక్, సుధీర్ నాయక్, నడిగడ్డ హాతిరాం నాయక్, కృష్ణా నాయక్, సైదా నాయక్, అజ్మీర్ లింగా నాయక్, నాగు నాయక్, టక్కు రమేష్ ,శంకర్ నాయక్, మోహన్ నాయక్, సామిగాన్ తండా సైదా నాయక్, మాలోతు శ్రీను నాయక్, వాంకుడోత్ రాంబాబు నాయక్, ఆడోతు రవి నాయక్ తదితరులు ఉన్నారు

# ఉప్పల్ నియోజకవర్గంలోని శ్మశాన వాటికల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

● మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి విజ్ఞప్తి



**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 15 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని శ్మశాన వాటికలు, సమాధి స్థలాలను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేసేందుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్, పరిశ్రమలు వాణిజ్యం, శాసన వ్యవహారాల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు.ఈ మేరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వినతిపత్రం సమర్పించారు.
ఉప్పల్ నియోజకవర్గం అత్యంత జనసాంద్రత కలిగిన పట్టణ ప్రాంతమని, నియోజకవర్గంలో అనేక పాత, కొత్త కాలనీలు విస్తరించి ఉన్నాయని ఎమ్మెల్యే తెలిపారు. అనేక శ్మశాన వాటికలు, సమాధి స్థలాలు ఏళ్ల క్రితం ఏర్పాటు కావడంతో ప్రస్తుతం సరైన నిర్వహణ లేక అధ్వాన్న పరిస్థితుల్లో ఉన్నాయని పేర్కొన్నారు.
ప్రజలు తమ ఆత్మీయులను కోల్పోయిన సమయంలో అంతిమ సంస్కారాలు నిర్వహించేందుకు కూడా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఈ సమస్య మరింత భారంగా మారుతోందని ఎమ్మెల్యే వివరించారు.శ్మశాన వాటికల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత నియోజకవర్గంలోని శ్మశాన వాటికల్లో ప్రధానంగా
ప్రహరీ గోడలు, ప్రధాన ప్రవేశ ద్వారాలు సీసీ రోడ్లు, అంతర్గత మార్గాలు కుటుంబ సభ్యులు వేచి ఉండేందుకు షెడ్లు, వెయిటింగ్ హాళ్లు తాగునీటి సదుపాయం మరుగుదొడ్లు, వాష్‌రూమ్‌లు విద్యుత్, సరైన లైటింగ్ సదుపాయాలు ఆధునిక విద్యుత్/గ్యాస్ ఆధారిత దహన వాటికల దహన వేదికల ఆధునీకర పచ్చదనం, పరిశుభ్రత, పారిశుద్ధ్య సదుపాయాలు వంటి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.
ప్రతి వ్యక్తికి గౌరవప్రదమైన అంతిమ సంస్కారాలు జరిగేలా శ్మశాన వాటికల్లో కనీస సదుపాయాలతో పాటు ఆధునిక సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యతగా భావించి నిధులు మంజూరు చేయాలని బండారి లక్ష్మారెడ్డి గారు కోరారు.
ఉప్పల్ నియోజకవర్గంలోని శ్మశాన వాటికల అభివృద్ధి, ఆధునీకరణకు ప్రత్యేకంగా అవసరమైన గ్రాంట్/నిధులు మంజూరు చేసి, ప్రహరీ గోడలు, షెడ్లు, ఆధునిక దహన వాటికలు, నీరు, విద్యుత్, లైటింగ్ తదితర సౌకర్యాల ఏర్పాటుకు సహకరించాలని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ని ఎమ్మెల్యే కోరారు. ప్రజలకు ఎంతో అవసరమైన ఈ అంశంపై సానుకూలంగా స్పందించి, వీలైనంత త్వరగా నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి విజ్ఞప్తి చేశారు.

# పెద్దంపల్లి గ్రామంలో టీఆర్పీలో భారీ చేరికలు

● 8వ వార్డు మెంబర్ అంబటి కార్తీక్ ఆధ్వర్యంలో యువత చేరిక





**రేగొండ మండలం సెప్టెంబర్ 15 (మన ప్రజావాణి):-**రేగొండ మండలం పెద్దంపల్లి గ్రామం నుండి పెద్ద ఎత్తున యువత తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ)లో చేరారు. పెద్దంపల్లి గ్రామ 8వ వార్డు మెంబర్ అంబటి కార్తీక్తో పాటు పలువురు యువకులు పార్టీలో చేరగా, వారికి టీఆర్పీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా రవి పటేల్ మాట్లాడుతూ, పెద్దంపల్లి, దుంపిల్లపల్లి గ్రామాల నుండి టీఆర్పీ కుటుంబంలో చేరిన 8వ వార్డు మెంబర్ అంబటి కార్తీక్, ఎర్రబాటి హరీష్, వజ్జీరు కిరణ్, చలుకాని సైలని, బాబా, సిద్ధార్థ తదితరులకు హృదయపూర్వక స్వాగతం తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల హక్కులు, అభ్యున్నతి మరియు రాజ్యాధికారం కోసం టీఆర్పీ చేస్తున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పార్టీ ఇచ్చే ఆదేశాలను పాటిస్తూ క్రమశిక్షణతో పనిచేసి పార్టీని గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు బలోపేతం చేయాలని కోరారు.ప్రతి కార్యకర్త గడపగడపకు వెళ్లి టీఆర్పీ పార్టీ విధానాలను ప్రజలకు వివరించాలని, బహుజనులు కోల్పోయిన హక్కులు, అవకాశాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండేలా ప్రతి కార్యకర్త పనిచేయాలని సూచించారు.
అంబటి కార్తీక్ మాట్లాడుతూ
పార్టీలో చేరిన పెద్దంపల్లి 8వ వార్డు మెంబర్ అంబటి కార్తీక్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల హక్కుల కోసం పోరాడుతున్న టీఆర్పీ వ్యవస్థాపక అధ్యక్షుడు తీన్మార్ మల్లన్నను ఆదర్శంగా తీసుకుని, భూపాలపల్లి జిల్లాలో టీఆర్పీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ఆధ్వర్యంలో బహుజనుల కోసం నిరంతరం జరుగుతున్న పోరాటాలకు ఆకర్షితుడై పార్టీలో చేరినట్లు తెలిపారు.తనకు అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తూ, పార్టీ బలోపేతానికి క్రమశిక్షణతో కృషి చేస్తానని అన్నారు. అణగారిన వర్గాలకు రాజ్యాధికారం సాధించాలనే లక్ష్యంతో జరుగుతున్న పోరాటంలో జిల్లాలోని యువత పెద్ద ఎత్తున కదిలి రావాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో టీఆర్పీ జిల్లా మహిళా అధ్యక్షురాలు సామల శ్రీలత, జిల్లా ఉపాధ్యక్షులు ఇనుగాల ప్రణయ్ రాజ్, క్రమశిక్షణ కమిటీ సభ్యులు గండు కరుణాకర్, జిల్లా కోశాధికారి జినుకల శ్రీను, భూపాలపల్లి మండల అధ్యక్షుడు మీసాల రాజు, సామల చంద్రశేఖర్, పిట్టల రాంబాబు,జినుకల శ్రీకాంత్, వేల్పుల దేవేందర్, సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్ లో ఎల్‌డీసీ సహకారంతో రైతులకు లింగాకర్షణ బుట్టల పంపిణీ





**మద్దూరు సెప్టెంబర్ 15, ప్రజా వాణి,**మండలంలోని కొండాపూర్ రైతు వేదికలో మారి సంస్థ ఆధ్వర్యంలో,ఎల్‌డీసీ సంస్థ సహకారంతో రైతులకు లింగాకర్షణ బుట్టలను పంపిణీ చేశారు.పత్తి పంటను ఆశించే గులాబీ రంగు పురుగు (పింక్ బోల్వరం) నివారణ, నియంత్రణపై రైతులకు అవగాహన కల్పించడంతో పాటు,ఈ కార్యక్రమంలో భాగంగా 150 మంది రైతులకు ఒక్కొక్కరికి 10 చొప్పున మొత్తం 1,500 లింగాకర్షణ బుట్టలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎల్‌డీసీ సంస్థ ప్రతినిధి శ్రీ కార్తిక్ మాట్లాడుతూ, పత్తి పంటను ఆశించే గులాబీ రంగు పురుగు ఉధృతిని ప్రారంభ దశలోనే గుర్తించేందుకు లింగాకర్షణ బుట్టలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు.రైతులు వీటిని పత్తి పొలాల్లో సూచించిన విధంగా సరైన ప్రదేశాల్లో ఏర్పాటు చేసుకుని, పురుగు ఉధృతిని ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు. పురుగు ఉధృతిని సకాలంలో గుర్తించి, వ్యవసాయ అధికారుల సూచనల మేరకు సమగ్ర నివారణ చర్యలు చేపట్టడం ద్వారా పంట నష్టాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మారి--బి సి ఐ ప్రొడ్యూసర్ యూనిట్ మేనేజర్ చాగంటి నరేష్, మారి--బి సి ఐ పి ఏం గాండ్ల రాజు,మారీ--బి సి ఐ సిబ్బంది, ఎల్ డీ సి సభ్యులు కార్తిక్, గ్రామ సర్పంచ్ సుప్రియ,ఉప సర్పంచ్ కవిత, గ్రామ పంచాయతీ కార్యదర్శి వేణు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రైతులు లింగాకర్షణ బుట్టలను సద్వినియోగం చేసుకుని గులాబీ రంగు పురుగు నియంత్రణలో భాగస్వాములు కావాలని నిర్వాహకులు సూచించారు.

బుధవారం, సెప్టెంబర్ 16, 2026
మన ప్రజావాణి తెలుగు డైలీ



# సర్వే నంబర్ 40 వివాదంపై పార్ట్--2

## 17 గుంటలా..? 36 గుంటలా..?

# అసలు నిజం తేల్చేదెవరు!

- తొమ్మిదిసార్లు నోటీసులు.. పలుమార్లు సర్వేలు.. అయినా పరిష్కారం ఎక్కడ?
- రికార్డులు ఒక్కసారి బయటపెడితే గుట్టు వీడే అవకాశం.. కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెట్టాలని బాధితురాలి విజ్ఞప్తి





**సిద్దిపేట, సెప్టెంబర్ 15 (మన ప్రజావాణి):**
సర్వే నంబర్ 40లో భూమి కొలతలు, హద్దుల విషయంలో తలెత్తిన వివాదంపై "సర్వే నంబర్ 40లో అసలు విస్తీర్ణం ఎంత? అధికారిక కొలతల్లో 17 గుంటల వ్యత్యాసం ఎందుకు వచ్చింది? ప్రైవేట్ కొలతల్లో 36 గుంటల వరకు తేడా ఎలా కనిపించింది?" అనే ప్రశ్నలు ఇప్పుడు అధికార యంత్రాంగం ముందున్నాయి. ఈ అంశంపై గతంలో వెలువడిన కథనంతో అధికారులు స్పందించి సర్వే ప్రక్రియ ముందుకు సాగినా, వివాదానికి పూర్తిస్థాయి పరిష్కారం లభించలేదని బాధితురాలు చెబుతున్నారు.
నంగునూర్ మండలం అంక్షాపూర్ గ్రామానికి చెందిన భూసిరెడ్డి రుక్కమ్మ సర్వే నంబర్ 40లో తనకు సంబంధించిన భూమి హద్దులు, విస్తీర్ణంపై స్పష్టత ఇవ్వాలని అధికారులను కోరుతున్నారు. ఇప్పటికే ఈ అంశంపై పలుమార్లు అధికారులను ఆశ్రయించినప్పటికీ సమస్య కొలిక్కి రాకపోవడంతో జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని ఉన్నతస్థాయి పర్యవేక్షణలో రీ-సర్వే నిర్వహించాలని ఆమె విజ్ఞప్తి చేస్తున్నారు.

### నోటీసులు తొమ్మిది.. సర్వేలు పలుమార్లు.. ఫలితం మాత్రం?

భూమి సమస్య పరిష్కారం కోసం 13-01-2026న ాాణ (ాబతీజవఎ ఎ ఘఅన =వఞశీతీం)కు దరఖాస్తు చేసినట్లు బాధితురాలు తెలిపారు. ాా3/19/2026 ఫైల్‌కు సంబంధించి ఏప్రిల్ 23 నుంచి ఆగస్టు 28 వరకు మొత్తం తొమ్మిదిసార్లు నోటీసులు జారీ అయినట్లు పత్రాల్లో పేర్కొన్నారు.



అయితే ఇంతటి ప్రక్రియ జరిగిన తర్వాత కూడా భూమి హద్దులు, విస్తీర్ణంపై వివాదం కొనసాగుతుండటంపై బాధిత కుటుంబం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తోంది. తొమ్మిదిసార్లు నోటీసులు జారీ చేయాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది? పలుమార్లు సర్వే చేసినా తుది నిర్ధారణ ఎందుకు జరగలేదు? అన్న ప్రశ్నలకు సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని గ్రామస్థులు అంటున్నారు.

### అసలు చిక్కు.. 17 గుంటలేనా? 36 గుంటలా?

సెప్టెంబర్ 7న నిర్వహించిన సర్వే ఈ వివాదంలో కీలకంగా మారింది. ఆ రోజు నిర్వహించిన అధికారిక సర్వేలో సుమారు 17 గుంటల భూమి తక్కువగా ఉన్నట్లు సర్వేయర్లు తెలిపారని బాధితురాలు పేర్కొన్నారు.

అయితే తమ వద్ద ఉన్న హద్దుల ఆధారంగా ప్రైవేట్ సర్వేయర్‌తో కొలిపించగా సుమారు 36 గుంటల వరకు వ్యత్యాసం కనిపించిందని ఆమె ఆరోపిస్తున్నారు.ఇక్కడే అసలు ప్రశ్న మొదలవుతోంది. ఒకే సర్వే నంబర్.. ఒకే భూమి.. కొలతల్లో ఇంత భారీ వ్యత్యాసం ఎందుకు? అధికారిక సర్వేకు, ప్రైవేట్ కొలతలకు మధ్య తేడాకు కారణం ఏమిటి? ఏ కొలతకు ప్రామాణికత ఉంది? అనే అంశాలను అధికారులు రికార్డుల ఆధారంగా స్పష్టం చేయాల్సి ఉంది.

### పాత రికార్డులు తెరిస్తే అసలు విషయం బయటపడుతుందా?

వివాదానికి శాశ్వత పరిష్కారం కోసం కేవలం మరోసారి కొలతలు వేయడం కాకుండా పాత సర్వే రికార్డులు, ఎఫ్ఎంబీ/మ్యాప్‌లు, పట్టా రికార్డులు, రిజిస్ట్రేషన్ పత్రాలు, గతంలో నిర్ణయించిన హద్దులు, హద్దు రాళ్ల వివరాలు, గత సర్వే నివేదికలు అన్నింటినీ ఒకేసారి పరిశీలించాలని బాధితురాలు కోరుతున్నారు.
రికార్డుల్లో ఉన్న విస్తీర్ణం, క్షేత్రస్థాయిలో ఉన్న భూమి, గతంలో నిర్ణయించిన హద్దులు---ఈ మూడింటినీ సమన్వయం చేసి తుది నివేదిక ఇస్తే వివాదానికి శాశ్వత పరిష్కారం లభించే అవకాశం ఉందని ఆమె పేర్కొంటున్నారు.

### కలెక్టర్ జోక్యంతోనే న్యాయం జరుగుతుందా?

ఇప్పటికే పలుమార్లు సర్వేలు, నోటీసులు జరిగిన నేపథ్యంలో ఈసారి జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి సారించి ఉన్నతాధికారుల సమక్షంలో సంయుక్త రీ-సర్వే నిర్వహించాలని బాధితురాలు కోరుతున్నారు.
AD (Survey & Land Records), సంబంధిత రెవెన్యూ అధికారులు, మండల సర్వేయర్, సంబంధిత భూయజమానుల సమక్షంలో సర్వే నిర్వహించి, ప్రతి హద్దును రికార్డులతో సరిపోల్చి, కొలతల వివరాలను లిఖితపూర్వకంగా అందించాలని ఆమె విజ్ఞప్తి చేస్తున్నారు.


తేది: 08-09-2026
A. (File No. A3/19/2026) dated 23-04-2026
B. (File No. A3/19/2026) dated 11-05-2026
C. (File No. A3/19/2026) dated 20-05-2026
D. (File No. A3/19/2026) dated 26-05-2026
E. (File No. A3/19/2026) dated 08-06-2026
F. (File No. A3/19/2026) dated 24-06-2026
G. (File No. A3/19/2026) dated 02-07-2026
H. (File No. A3/19/2026) dated 22-07-2026
I. (File No. A3/19/2026) dated 28-08-2026

### సామాన్య రైతు అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం ఎవరు చెబుతారు?

భూమి విషయంలో ఒక్క గుంట కూడా రైతుకు విలువైనదే. అలాంటిది 17 గుంటలు, 36 గుంటల వరకు వ్యత్యాసం ఉందనే వాదనలు రావడం సాధారణ విషయం కాదని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
అధికారిక సర్వే ప్రకారం ఎంత భూమి ఉంది? రికార్డుల ప్రకారం ఎంత ఉంది? క్షేత్రస్థాయిలో ఎంత ఉంది? గతంలో హద్దులు ఎలా నిర్ణయించారు? ప్రస్తుతం ఎందుకు మారాయి? అనే ప్రశ్నలకు అధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది.

### ఆరోపణలు నిజమైతే బాధ్యులపై చర్యలు తప్పవా?

సర్వే ప్రక్రియలో ఎక్కడైనా తప్పిదం, నిర్లక్ష్యం లేదా రికార్డుల్లో వ్యత్యాసం ఉన్నట్లు అధికారిక విచారణలో తేలితే బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని బాధితురాలు కోరుతున్నారు. అదే సమయంలో పక్క భూముల యజమానుల వాదనలను కూడా అధికారులు నమోదు చేసి, ఎవరికి అన్యాయం జరగకుండా రికార్డుల ఆధారంగా తుది నిర్ణయం తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేస్తున్నారు.

### ఇది మరో సర్వే కాదు.. తుది సత్య నిర్ధారణ కావాలి!

ఇప్పటికే తొమ్మిదిసార్లు నోటీసులు, పలుమార్లు సర్వేలు జరిగిన నేపథ్యంలో మరోసారి కొలతలు వేసి సమస్యను వాయిదా వేయకుండా, ఈసారి పూర్తి రికార్డు పరిశీలనతో కూడిన తుది రీ-ఎగ్జామినేషన్ నిర్వహించాలని బాధితురాలు కోరుతున్నారు.

### 17 గుంటలా..? 36 గుంటలా..? అసలు విస్తీర్ణం ఎంత? హద్దులు ఎక్కడ?

ఈ ప్రశ్నలకు సమాధానం లభించే వరకు సర్వే నంబర్ 40 వివాదం ముగిసినట్లుగా భావించలేమని బాధిత కుటుంబం చెబుతోంది.
జిల్లా కలెక్టర్ ఈ వ్యవహారంపై ప్రత్యేక దృష్టి సారించి, సంబంధిత ఉన్నతాధికారులతో విచారణ జరిపించి, రికార్డులు--మ్యాప్‌లు--క్షేత్రస్థాయి కొలతలను సరిపోల్చి పారదర్శకమైన తుది నివేదికను ఇవ్వాలని బాధితురాలు కోరుతున్నారు.
సామాన్య రైతు భూమి విషయంలో ఒక్క గుంట కూడా అన్యాయం కాకుండా చూడటం అధికార యంత్రాంగం బాధ్యత. ఇప్పుడు జిల్లా యంత్రాంగం స్పందించి వాస్తవాన్ని తేల్చాల్సిన సమయం వచ్చింది.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# సామూహిక నిరసన దీక్షకు ఆశా వర్కర్ల పిలుపు

- సెప్టెంబర్ 16న సామూహిక నిరసన దీక్ష
- ఆశా వర్కర్లంతా పాల్గొనాలని పిలుపు



**దండేపల్లి, సెప్టెంబర్ 15 (సక్రమ ప్రజావాణి):** ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 16న మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ వద్ద నిర్వహించనున్న సామూహిక నిరసన దీక్షలో జిల్లాలోని ఆశా వర్కర్లంతా పాల్గొంటున్నట్లు దండేపల్లి మండల వైద్యాధికారికి వినతిపత్రం అందజేశారు. కార్మికుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ఈ దీక్ష చేపడుతున్నట్లు వారు తెలిపారు. ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) మండలంలోని ఆశా కార్యకర్తలు పద్మ సువర్ణ గంగ జ్యోతి లలిత సువర్ణ సుమలత శారద సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# టెంపుల్ లో అర్ధరాత్రి చోరీ అమ్మవారి హుండీ ఎత్తుకెళ్లిన దొంగలు.



**ప్రజా వాణి, వికారాబాద్ జిల్లా, సెప్టెంబర్ 15:** వికారాబాద్ పట్టణంలోని లాలాగూడ పోచమ్మ ఆలయంలో అర్ధరాత్రి దొంగతనం జరిగింది. గుడిలో ఎవరూ లేని సమయంలో దొంగలు, చొరబడి హుండీని వెండి సామాగ్రి ఎత్తుకెళ్లారని స్థానికులు తెలిపారు. రాత్రి సమయంలో ఆలయంలో ఎవరూ లేకపోవడాన్ని గమనించిన దొంగలు ఈ చోరీకి పాల్పడినట్లు తెలుస్తోంది. ఉదయం ఆలయానికి వచ్చిన భక్తులు హుండీ కనిపించకపోవడంతో అనుమానం వచ్చి పరిశీలించగా దొంగతనం జరిగినట్లు గుర్తించారు. ఈ ఘటనతో స్థానిక భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో వరుస దొంగతనాలు జరుగుతున్నా పోలీసులు పట్టించుకోవడం లేదని మండిపడుతున్నారు.

# రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శిగా ఆరెల్లి కిరణ్ గౌడ్

- అంచలంచలుగా ఎదిగిన ఆరెల్లి





**మంథని నియోజకవర్గ ప్రతినిధి సెప్టెంబర్ 15:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సోషల్ మీడియా కార్యదర్శిగా ఆరెల్లి కిరణ్ గౌడ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కిరణ్ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర స్థాయి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. డ్రైవర్ స్థాయి నుంచి మండల, జిల్లా సోషల్ మీడియా బాధ్యతలు నిర్వహిస్తూ ప్రస్తుతం రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శిగా అవకాశం కల్పించారని పేర్కొన్నారు. పార్టీ అప్పగించిన నూతన బాధ్యతను నిబద్ధతతో, నిజాయితీగా నిర్వహిస్తానని, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, నాయకుల ఆలోచనలు, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా నిరంతరం పనిచేస్తానన్నారు. కిరణ్ గౌడ్‌కు రాష్ట్ర స్థాయి బాధ్యత దక్కడంపై నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# పీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శిగా ధోనే వెంకటేశ్వరరావు

- ధోనే వెంకటేశ్వరరావుని ఘనంగా సన్మానించిన
- పాక్స్ చైర్మన్ ఒగ్గు దామోదర్



**బెజ్జంకి, సెప్టెంబర్ 15 (ప్రజావాణి)** ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన బెజ్జంకి గ్రామానికి చెందిన ధోనే వెంకటేశ్వరరావును బెజ్జంకి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పాక్స్ చైర్మన్ ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు లింగాల శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకటేశ్వరరావుకు రాష్ట్ర స్థాయి పదవి దక్కడం బెజ్జంకికి గర్వకారణమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, పిఎసిఎస్ డైరెక్టర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు

# పోలీసులకు సవాళ్లు విసురుతున్న నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహన కేటుగాళ్లు!

- అమీన్‌పూర్--చందానగర్‌లో టీములుగా చోరీలు?
- గ్యాస్ డెలివరీ ఆటోలే టార్గెట్..
- ఇళ్లలో దొంగతనాలు, చైన్ స్నాచింగ్‌ల భయం!





**అమీన్‌పూర్, సెప్టెంబర్ 15 (ప్రజావాణి):** అమీన్‌పూర్, చందానగర్ పరిసర ప్రాంతాల్లో గ్యాస్ సిలిండర్ల చోరీలు స్థానికులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలపై సంచరిస్తున్న కేటుగాళ్లు టీములుగా విడిపోయి చోరీలకు పాల్పడుతున్నట్లు సమాచారం. ముఖ్యంగా గ్యాస్ సిలిండర్లు సరఫరా చేసే డెలివరీ బాయ్స్‌ను లక్ష్యంగా చేసుకుని, వారు వినియోగదారులకు సిలిండర్లు అందజేస్తున్న సమయంలో డెలివరీ ఆటోల నుంచి సిలిండర్లను ఎత్తుకెళ్తున్నట్లు తెలుస్తోంది.
డెలివరీ బాయ్ ఒక ఇంటికి సిలిండర్ అందించేందుకు వెళ్లిన సమయంలో ఆటో వద్ద ఎవరూ లేకపోవడాన్ని గమనించి కేటుగాళ్లు అదును చూసి సిలిండర్లను అపహరిస్తున్నట్లు సమాచారం. నెంబర్ ప్లేట్ లేని బైక్‌లపై వచ్చి చోరీకి పాల్పడి క్షణాల్లో అక్కడి నుంచి పరారవుతున్నారని స్థానికులు చెబుతున్నారు. సిలిండర్ల చోరీల కోసం కాలనీల్లో రెక్కీ నిర్వహిస్తూ సంచరించే వ్యక్తులు భవిష్యత్‌లో ఇళ్లను లక్ష్యంగా చేసుకునే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదే తరహాలో నెంబర్ ప్లేట్ లేని బైక్‌లపై సంచరిస్తున్న వ్యక్తులపై నిఘా లేకపోతే ఇళ్లలో చోరీలు, మహిళల మెడలో గొలుసులు లాక్కెళ్లే చైన్ స్నాచింగ్ వంటి ఘటనలు చోటుచేసుకునే ప్రమాదం ఉందని ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.
కాలనీల్లో అనుమానాస్పద వ్యక్తులు, నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాల సంచారంపై ఇప్పటికే స్థానికుల్లో అప్రమత్తత పెరిగింది. పగలు, రాత్రి తేడా లేకుండా కాలనీల్లో తిరుగుతున్న అనుమానాస్పద వ్యక్తులపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

**పోలీసుల నిఘా మరింత పెరగాలి**

అమీన్‌పూర్, చందానగర్ పరిధిలో నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలపై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. సీసీ కెమెరాల ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించి చోరీ ముఠాల కదలికలను గుర్తించాలని, కాలనీల్లో రాత్రి వేళల్లో పోలీసుల పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# అడవి సిరికి.. ఆన్‌లైన్ దారి!

- ఆదివాసి ఉత్పత్తులకు డిజిటల్ రెక్కలు..
- పర్యాటక రంగంతో అనుసంధానం..
- ఆన్లైన్లోనే ఇక ఇంటికి గిరి ఉత్పత్తులు
- అడవి ఉత్పత్తులకు భద్రగిరి బ్రాండ్








**భద్రాచలం/మన ప్రజావాణి (15 సెప్టెంబర్ 26):** అడవిలో పండింది. గిరిజనుల చేతుల్లో తయారైంది. ఇక దేశవ్యాప్తంగా వినియోగదారుల ఇళ్లకు చేరనుంది. గిరిజనుల శ్రమకు సరైన గిట్టుబాటు కల్పించడంతో పాటు వారి ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ కల్పించే లక్ష్యంతో భద్రాచలంలోని భద్రగిరి మార్ట్ కొత్త అడుగులు వేస్తోంది. పర్యాటక రంగంతో అనుసంధానిస్తూ ఆర్గానిక్, అటవీ, సంప్రదాయ గిరిజన ఉత్పత్తులను ఆన్‌లైన్ ద్వారా విక్రయించే ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైంది

**అడవి ఉత్పత్తులకు 'భద్రగిరి బ్రాండ్'...**

రూ.15 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన భద్రగిరి మార్ట్‌ను ఈ ఏడాది మార్చి 27న శ్రీరామనవమి సందర్భంగా గవర్నర్ ప్రారంభించిన విషయం విధితమే. భద్రాచలం వచ్చే భక్తులు, పర్యాటకులను ఆకర్షించేలా గిరిజన ఉత్పత్తులను ఒకే వేదికపైకి తీసుకొచ్చారు. మిల్లెట్ బిస్కెట్లు, ఇప్పపువ్వు లడ్డూలు, బర్ఫీలు, టీ పొడి, కరక్కాయలు, కరక్కాయ పొడి, తేనె, సబ్బులు, షాంపూలు, కుంకుడు కాయలు, అటవీ ఫలాలు, సేంద్రియ తృణధాన్యాలు, పప్పులు, బియ్యం తదితర ఉత్పత్తులు మార్ట్‌లో అందుబాటులో ఉన్నాయి. ముఖ్యంగా గిరిజన మహిళలు తయారు చేస్తున్న మిల్లెట్ బిస్కెట్లకు డిమాండ్ పెరుగుతోంది. ఏజెన్సీ గ్రామాల నుంచి గిరిజన మహిళలు, రైతులు నేరుగా తమ ఉత్పత్తులను మార్ట్‌కు సరఫరా చేస్తున్నారు. మధ్యవర్తుల ప్రమేయాన్ని తగ్గించి ఉత్పత్తిదారులకే మెరుగైన ధర దక్కేలా ఈ విధానం సాగుతోంది

**గిరిజన కుటుంబాలకు లబ్ధి..**

భద్రగిరి మార్ట్ ద్వారా సుమారు 100 గిరిజన కుటుంబాలకు లబ్ధి, మరో 10 కుటుంబాలకు ప్రత్యక్ష ఉపాధి లభిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఆర్గానిక్, అటవీ, సంప్రదాయ ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకురానున్నట్లు పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో కనిపించే వారపు గిరిజన సంతల వాతావరణాన్ని మార్ట్‌లో పునఃసృష్టించి, గిరిజన ఉత్పత్తులను పర్యాటకులకు పరిచయం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.

**పర్యాటక రంగంతో అనుసంధానం...**

భద్రగిరి మార్టును పర్యాటక రంగంతో అనుసంధానం చేయడం జరిగింది. ఈ క్రమంలో ఇక ఇక్కడి నుంచి ఆన్లైన్ సేవలు కూడా వినియోగదారులకు అందనున్నాయి. గిరి ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ కల్పించే ఆలోచన భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ ఐఏఎస్ చేశారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు గావించారు. దీంతో ఇక గిరి ఉత్పత్తులు ఎంచక్కా ఇంటికే చేరనున్నాయి. ఐటిడిఏ పి.ఓ చర్యను పలువురు అభినందిస్తున్నారు.

**టూరిస్టుల మనోభావాలు..**

**విజయలక్ష్మి హైదరాబాద్**

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవుని దర్శనార్థం వచ్చిన మేము భద్రగిరి మార్ట్ లో గిరిజనుల ఆర్గానిక్, అటవీ ఉత్పత్తులు లభిస్తున్నాయని తెలుసుకొని కొనుగోలు చేయడం జరిగిందని మార్ట్ లో దొరికే వస్తువులు చాలా బాగున్నాయి అని అన్నారు. ఆన్లైన్ సౌకర్యం కూడా కల్పించినందున మేము ఇంత దూరం రావలసిన పనిలేదని నేరుగా ఆర్గానిక్ అటవీ ఉత్పత్తులు సరాసరి మా ఇంటికే వస్తున్నాయని అన్నారు.

**వసుంధర, సత్తుపల్లి**

విహారయాత్ర కానీ రావడం జరిగిందని దేవుని దర్శనం చేసుకొని నేరుగా భద్రగిరి మార్ట్ సందర్శించి మాకు కావలసిన ఆర్గానిక్ వస్తువులు కొనుగోలు చేశామని మార్ట్ లో లభించే అన్ని వస్తువులు చాలా మన్నికగా నాణ్యతగా ఉన్నాయని దూర ప్రాంతం నుండి వచ్చే టూరిస్టులకు ఆన్లైన్ ద్వారా సరఫరా చేయడంతో ఆర్గానిక్ వస్తువులు నేరుగా మా ఇండ్లకు వస్తున్నాయని అన్నారు.

# విద్యావంతుల నాయకత్వంలో.. అభివృద్ధి బాటలో కుంటాల గ్రామం

- సర్పంచ్ జక్కుల గజేంధర్ -- కార్యదర్శి రాజాబాపుద బన్నారి సమన్వయంతో గ్రామ రూపురేఖల్లో మార్పు
- ప్లాస్టిక్ నిషేధానికి శ్రీకారం.. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన



**నిర్మల్ జిల్లా ప్రజావాణి బ్యూరో, కుంటాల, సెప్టెంబర్ 15:--** విద్యావంతులు ప్రజాప్రతినిధులుగా, అధికారులు కీలక బాధ్యతల్లో ఉంటే గ్రామాభివృద్ధి ఏ విధంగా కొత్త దిశలో సాగుతుందో కుంటాల గ్రామం నిదర్శనంగా నిలుస్తోంది. కుంటాల గ్రామ సర్పంచ్ జక్కుల గజేంధర్, గ్రామపంచాయతీ కార్యదర్శి రాజాబాపు బన్నారి విద్యా నేపథ్యంతో పాటు ప్రజాసేవ పట్ల ఉన్న నిబద్ధతతో గ్రామ అభివృద్ధికి సమన్వయంతో కృషి చేస్తున్నారు.
సర్పంచ్ జక్కుల గజేంధర్ ఎల్ఎల్బీ పూర్తి చేసి న్యాయవాదిగా పనిచేసిన అనుభవంతో ప్రజా సమస్యలపై అవగాహన కలిగి ఉన్నారు. గ్రామ ప్రజలు ఆయనపై నమ్మకంతో సర్పంచ్‌గా ఎన్నుకోగా, అప్పటి నుంచి గ్రామాభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా చేసుకుని ముందుకు సాగుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే సహకారంతో గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనులకు నిధులు సమీకరించేందుకు కృషి చేస్తూ, మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నారు.

**ప్లాస్టిక్‌కు గుడ్‌బై.. పర్యావరణ పరిరక్షణకు శ్రీకారం**

కుంటాల గ్రామంలో పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వినియోగాన్ని తగ్గించే దిశగా గ్రామపంచాయతీ చర్యలు చేపట్టింది. ప్లాస్టిక్ బ్యాగులకు ప్రత్యామ్నాయంగా పేపర్ బ్యాగులను ప్రోత్సహిస్తూ, గ్రామపంచాయతీ తరఫున ప్రత్యేకంగా ముద్రించిన క్యారీ బ్యాగులను ప్రజలకు అందిస్తూ వాటి వినియోగంపై అవగాహన కల్పిస్తున్నారు. పర్యావరణాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రజలకు వివరిస్తూ, పరిశుభ్రమైన గ్రామం కోసం ప్రజల భాగస్వామ్యాన్ని కోరుతున్నారు.

**విద్య.. వైద్యం.. సంక్షేమంపై ప్రత్యేక దృష్టి**

గ్రామాభివృద్ధి అంటే కేవలం రోడ్లు, డ్రైనేజీలు, మౌలిక వసతులు మాత్రమే కాకుండా విద్య, వైద్యం, పారిశుధ్యం, సంక్షేమ పథకాల అమలు కూడా ముఖ్యమనే ఆలోచనతో సర్పంచ్, కార్యదర్శి ముందుకు సాగుతున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, వివిధ ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

**విద్యావంతులైన సర్పంచ్.. ఉన్నత విద్యావంతుడైన కార్యదర్శి**

గ్రామపంచాయతీ కార్యదర్శి రాజాబాపు బన్నారి కూడా ఉన్నత విద్యను అభ్యసించారు. (ఎం.ఏ., ఎం కామ్) విద్యార్హతలు కలిగి పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు. ఉన్నత విద్యతో వచ్చిన అవగాహనను పరిపాలనలో ఉపయోగిస్తూ గ్రామ సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారు. కుంటాల సర్పంచ్ జక్కుల గజేంధర్ రాజకీయ నాయకత్వం, కార్యదర్శి రాజాబాపు బన్నారి పరిపాలనా అనుభవం కలగలిసి గ్రామాభివృద్ధికి దోహదపడుతున్నాయి. ప్రజాప్రతినిధి, అధికారి సమన్వయంతో పనిచేస్తే అభివృద్ధి పనులు మరింత వేగంగా ముందుకు సాగుతాయనే దానికి కుంటాల గ్రామం ఒక ఉదాహరణగా నిలుస్తోంది.

**మాటల్లో కాదు.. చేతల్లో అభివృద్ధి**

గ్రామ ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకునే దిశగా సర్పంచ్, కార్యదర్శి కలిసి పనిచేస్తున్నారని గ్రామస్థులు పేర్కొంటున్నారు. ప్రజల అవసరాలను తెలుసుకుని వాటికి అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు, పర్యావరణ పరిరక్షణ, పారిశుధ్యం, విద్య, వైద్యం, సంక్షేమంపై అవగాహన కల్పించడం అభినందనీయ మని వారు అంటున్నారు. విద్యావంతులైన నాయకత్వం, సమర్థవంతమైన పంచాయతీ పరిపాలన, ప్రజల సహకారం కలిస్తే గ్రామాల రూపురేఖలు మార్చడం సాధ్యమేనని కుంటాల గ్రామం చాటిచెబుతోంది. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి కుంటాలను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో సర్పంచ్ జక్కుల గజేంధర్, కార్యదర్శి రాజాబాపు బన్నారి ముందుకు సాగుతున్నారు.

# మహిళా పంచాయతీ కార్యదర్శులకు భద్రత ఏది?

- మారుమూల గ్రామాల్లో విధులు.. రవాణా సౌకర్యం లేక అవస్థలు
- విధులు ముగిసినా ఇంటికి చేరే వరకు ఆందోళనే.. పిల్లల చదువులు, కుటుంబ బాధ్యతలతో సతమతం



**నిర్మల్ జిల్లా ప్రజావాణి బ్యూరో, సెప్టెంబర్ 15:--**గ్రామపంచాయతీల పరిపాలనలో కీలకపాత్ర పోషిస్తున్న మహిళా పంచాయతీ కార్యదర్శులకు భద్రత, రవాణా సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. నిర్మల్ జిల్లాలోని పలు గ్రామపంచాయతీల్లో మహిళా పంచాయతీ కార్యదర్శులు విధులు నిర్వహిస్తూ గ్రామాల అభివృద్ధి, ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించడంలో తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తున్నారు. అయితే మారుమూల గ్రామపంచాయతీలకు రాకపోకలకు సరైన బస్సు సౌకర్యం లేకపోవడం, దూర ప్రాంతాల నుంచి ప్రతిరోజూ ప్రయాణించాల్సి రావడం వల్ల వారు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది.

ఉదయం ఇంటి నుంచి విధులకు బయలుదేరే మహిళా ఉద్యోగులు సుదూర గ్రామాలకు చేరుకునేందుకు ముందుగానే బయలుదేరాల్సి వస్తోంది. కొన్ని ప్రాంతాల్లో బస్సుల సౌకర్యం పరిమితంగా ఉండటంతో అందుబాటులో ఉన్న రవాణా మార్గాలపైనే ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో ప్రయాణ సమయం పెరగడంతో పాటు విధులకు వెళ్లడం, తిరిగి ఇంటికి చేరడం కూడా వారికి సవాల్‌గా మారుతోంది.

**విధులు ముగిసినా.. ఇంటికి చేరే వరకు ఆందోళనే**

సాయంత్రం విధులు ముగిసిన వెంటనే ఇంటికి చేరే అవకాశం లేకపోవడంతో మహిళా ఉద్యోగులు ఆందోళనకు గురవుతున్నారని చెబుతున్నారు. బస్సు కోసం వేచి ఉండటం, బస్సులు లేకపోతే ప్రత్యామ్నాయ రవాణా కోసం ప్రయత్నించడం వంటి పరిస్థితులతో ఇంటికి చేరే సమయం ఆలస్యమవుతోంది. మహిళా ఉద్యోగులు ఇంటికి చేరే వరకు పిల్లలు, కుటుంబ సభ్యులు ఎదురుచూడాల్సి వస్తోంది. ముఖ్యంగా చిన్నపిల్లలు ఉన్న మహిళా పంచాయతీ కార్యదర్శులకు ఈ సమస్య మరింత తీవ్రంగా మారుతోంది. ఉదయం పిల్లలను పాఠశాలకు పంపించడం, ఇంటి పనులు పూర్తి చేయడం అనంతరం దూరంలోని గ్రామపంచాయతీకి విధులకు వెళ్లాల్సి ఉంటుంది. సాయంత్రం విధులు ముగిసిన తర్వాత ఇంటికి చేరే వరకు మరో ప్రయాణం ఉంటుంది. తల్లి ఇంటికి వచ్చే వరకు పిల్లలు ఎదురు చూడాల్సి రావడం, ఇంటికి చేరిన తర్వాత కూడా పిల్లల చదువులు చూసుకోవడం, వారికి అవసరమైన పనులు చేయడం వంటి బాధ్యతలను నిర్వర్తించాల్సి వస్తోంది.

**ఉద్యోగంతో పాటు కుటుంబ బాధ్యతలు**

రోజంతా విధుల్లో ఉండి, సుదూర ప్రయాణం చేసి ఇంటికి చేరిన తర్వాత కూడా మహిళలకు విశ్రాంతి లభించని పరిస్థితి నెలకొంటోంది. పిల్లల చదువులు, ఇంటి పనులు, కుటుంబ సభ్యుల అవసరాలు చూసుకోవడంతో రోజంతా శ్రమించిన మహిళలు మరింత అలసిపోతున్నారు. ఒకవైపు ప్రభుత్వ ఉద్యోగిగా విధులను సమర్థవంతంగా నిర్వర్తించాల్సి ఉండగా, మరోవైపు తల్లిగా పిల్లల సంరక్షణ, చదువులు, కుటుంబ బాధ్యతలను కూడా చూసుకోవాల్సి వస్తోంది. ఈ రెండు బాధ్యతలను సమన్వయం చేసుకోవడంలో రవాణా సౌకర్యాల లేమి తమపై అదనపు భారాన్ని మోపుతోందని మహిళా పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**భద్రతపై ప్రత్యేక చర్యలు అవసరం**

మహిళా ఉద్యోగులు విధులకు వెళ్లే సమయంలో, విధులు ముగించుకుని తిరిగి ఇంటికి వచ్చే సమయంలో వారి భద్రతపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ఎండ, వర్షం, చలికాలం అనే తేడా లేకుండా ప్రతిరోజూ విధులకు హాజరు కావాల్సి ఉంటుంది. ముఖ్యంగా రవాణా సౌకర్యాలు తక్కువగా ఉన్న మారుమూల ప్రాంతాల్లో విధులు నిర్వహించే మహిళా ఉద్యోగులకు ప్రయాణం మరింత ఇబ్బందికరంగా మారుతోంది. పురుష ఉద్యోగులు వ్యక్తిగత వాహనాల ద్వారా ఎలాగోలా విధులకు చేరుకునే అవకాశం ఉన్నప్పటికీ, ప్రతి మహిళా ఉద్యోగికి సొంత వాహనం ఉండటం సాధ్యం కాదని వారు పేర్కొంటున్నారు. ప్రభుత్వ ఉద్యోగంలో బాధ్యతలు అప్పగించే సమయంలో మహిళా ఉద్యోగుల భద్రత, ప్రయాణ సౌకర్యం, కుటుంబ పరిస్థితులను కూడా పరిగణనలోకి తీసుకోవాలని కోరుతున్నారు.

**నిర్మల్ జిల్లాలో సమగ్రంగా పరిశీలించాలి**

నిర్మల్ జిల్లాలోని అన్ని మండలాల్లో విధులు నిర్వహిస్తున్న మహిళా







పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా అధికారులు సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది. ఏయే గ్రామపంచాయతీలకు బస్సు సౌకర్యం లేదు.. మహిళా కార్యదర్శులు ఎంత దూరం నుంచి ప్రతిరోజూ ప్రయాణిస్తున్నారు.. విధులు ముగిసిన తర్వాత ఇంటికి చేరేందుకు ఎంత సమయం పడుతోంది.. కుటుంబ, పిల్లల బాధ్యతలపై ఎలాంటి ప్రభావం పడుతోంది అనే అంశాలపై అధికారులు వివరాలు సేకరించాలని మహిళా ఉద్యోగులు కోరుతున్నారు. రవాణా సౌకర్యం ఉన్న ప్రాంతాల్లో మహిళా పంచాయతీ కార్యదర్శులకు విధులు కేటాయించడం, అవసరమైన చోట్ల బదిలీలు లేదా పరస్పర సర్దుబాట్లను పరిశీలించడం ద్వారా సమస్యలను కొంతవరకు పరిష్కరించవచ్చని వారు అభిప్రాయపడుతున్నారు.

మహిళలు ఉద్యోగ బాధ్యతలతో పాటు కుటుంబ బాధ్యతలను కూడా సమర్థవంతంగా నిర్వర్తిస్తున్న నేపథ్యంలో వారి భద్రత, సౌకర్యాల విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరుతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి నిర్మల్ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న మహిళా పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిశీలించి, వారికి రవాణా మరియు భద్రతకు అనుకూలమైన విధులు కల్పించాలని వారు కోరుతున్నారు. ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తూ కుటుంబ బాధ్యతలను కూడా మోస్తున్న మహిళా పంచాయతీ కార్యదర్శులకు అధికారుల సహకారం అందితేనే వారు మరింత ప్రశాంతంగా, భద్రతతో విధులు నిర్వహించగలరని మహిళా ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# కొత్త పింఛన్ల దరఖాస్తుల పరిశీలన ప్రారంభం

- దాచారం గ్రామంలో లబ్ధిదారుల పత్రాలను పరిశీలించిన ఎంపీడీఓ ప్రవీణ్



**బెజ్జంకి, సెప్టెంబర్ 15 (ప్రజావాణి)** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కొత్త పింఛన్ల పథకంలో భాగంగా దాచారం గ్రామంలో వచ్చిన దరఖాస్తుల పరిశీలన ప్రారంభమైంది. వితంతువులు, వికలాంగులు, గీత కార్మికులు, ఒంటరి మహిళలు సమర్పించిన పత్రాలను ఎంపీడీఓ కడవేర్గు ప్రవీణ్, జూనియర్ అసిస్టెంట్ సతీష్ రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో దాచారం గ్రామ సర్పంచ్ బైరి మానస రాజేందర్, ఉపసర్పంచ్ దీటి బాలనర్సు, పంచాయతీ కార్యదర్శి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ నిరుద్యోగ కళాకారులకు ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కల్పించాలి...!



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మయూరి సెంటర్ అమరవీరుల స్తూపం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు . తెలంగాణ నిర్మాణంలో ప్రత్యేక పాత్ర పోషించిన తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులను ప్రభుత్వం ఆదుకొని ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు . గత బిఆర్ఎస్ ప్రభుత్వం కొంతమంది కళాకారులకు తెలంగాణ సాంస్కృతిక సారధిలో ఉద్యోగ అవకాశాలు కల్పించి మిగతా కళాకారులకు అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు . తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ కళను ఆయుధంగా మార్చుకుని పాటను పోరాటంగా మలిచి తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమ నిరుద్యోగ కళాకారులు నేడు ఉపాధి లేక ఆర్థిక ఇబ్బందులతో తమ కుటుంబాలను పోషించుకోలేక రోడ్డున పడ్డారని అన్నారు . ఆత్మహత్యలకు పాల్పడుతూ గోచారమైన పరిస్థితిలో జీవిస్తున్నారని పేర్కొన్నారు . తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ఇప్పటికి 12 సంవత్సరాలు దాటింది . తమ కలను శ్రమను సమన్వయం చేస్తూ తెలంగాణ కోసం పోరాడిన వాళ్ళ జీవితలలో మార్పు రాలేదని కావున నిరుద్యోగ కళాకారుల బాధలు అర్థం చేసుకొని ఈ దసరా లోపు రాష్ట్రంలో ఉన్న 1000 మంది నిరుద్యోగ కళాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రభుత్వానికి విన్నవించుకున్నారు . ఈ కార్యక్రమంలో పాత కోటి నరసింహారావు , కాలంగి లలిత , బొడ్డు నాగేశ్వరరావు , నారాటి చంద్రమోహన్ ఎస్.కె పక్రుద్దీన్ , అద్దంకి నరసింహారావు పెద్దపాక విజయ్ కర్ష పుల్లయ్య తిప్పారపు నాగేంద్రబాబు పేరాల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంతో భూమి ఆరోగ్యం -- రైతు సంక్షేమం - జిల్లా వ్యవసాయ అధికారి స్వరూప రాణి

**రాయపోల్ సెప్టెంబర్ 15 (ప్రజావాణి)**రైతు నేస్తం కార్యక్రమంలో జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ (NMNF) పథకంలో భాగంగా రైతులకు ఫార్మర్స్ కిట్ల పంపిణీ

రాయపోల్ మండల పరిధిలోని రాయపోల్ రైతు వేదికలో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ (NMNF) పథకం గురించి రైతులకు అవగాహన కల్పించారు.

జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ (NMNF) పథకంలోని రైతులకు అందించే ఫార్మర్స్ కిట్లను గౌరవ వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేందర్ మోహన్ గారు గారు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించిన అనంతరం, రాయపోల్ మండలంలో సిద్దిపేట జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి స్వరూప రాణి చేతుల మీదుగా రైతులకు పంపిణీ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా వ్యవసాయ అధికారి స్వరూప రాణి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు ఖర్చులను తగ్గించడంతో పాటు నేల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వవచ్చని తెలిపారు. రైతులు జాతీయ పకృతి వ్యవసాయ మిషన్ పథకాన్ని సద్వినియోగం చేసుకుని ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ఆచరించాలని సూచించారు, హాజరైన రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. సహజ వ్యవసాయం ద్వారా సాగు వ్యయాన్ని తగ్గించడంతో పాటు నేల సారాన్ని పెంపొందించి, నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని మరియు ప్రకృతి వ్యవసాయం యొక్క ప్రధాన లక్ష్యం రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి, స్థానిక వనరులతో సహజ పద్ధతిలో వ్యవసాయం చేయడం అని వారు రైతులకు వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సహజ వ్యవసాయ





కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రకృతి వ్యవసాయం ఎందుకు ముఖ్యమైనది అని రైతులకు ఈ క్రింది విధంగా వివరించారు

లిరైతులకు సాగు ఖర్చు తగ్గుతుంది.

లిరసాయన ఎరువులపై ఆధారపడాల్సిన అవసరం తగ్గుతుంది.

నేల సారం, నీటి నిల్వ సామర్థ్యంమెరుగుపడుతుంది.

దీర్ఘకాలంలో స్థిరమైన దిగుబడులు పొందవచ్చు.

ఆరోగ్యానికి

రసాయన అవశేషాలు తక్కువగా ఉన్న ఆహారం లభిస్తుంది.

ఆరోగ్యకరమైన, సురక్షితమైన ఆహారం తీసుకునే అవకాశం పెరుగుతుంది.

పర్యావరణ కాలుష్యం తగ్గుతుంది.

నేల, నీరు, గాలి నాణ్యత మెరుగుపడుతుంది అని సూచించడం జరిగింది.

ఈ శిక్షణ కార్యక్రమంలో జీవామృతం, బీజామృతం, నిమాస్త్రం, అగ్నియాస్త్రం, బ్రహ్మాస్త్రం తయారీ విధానాలు, వాటి వినియోగం, సహజ వ్యవసాయంలో అనుసరించాల్సిన మెళకువలపై రైతులకు సమగ్రంగా అవగాహన కల్పించారు. రైతులు తమ సందేహాలను నివృత్తి చేసుకోవడం జరిగింది. అదే విధంగా ప్రభుత్వం బోనస్ ఇస్తున్న 7 వరి సన్న రకాలు సాగు చేస్తున్న రైతులు విత్తనాలు కొన్న విత్తన డీలర్స్ వద్ద 17/09/2026 లోపు నమోదు చేసుకోవాలి అని లేదా రైతు సొంత ఇంటి విత్తనాలతో పండిస్తే స్వీయ ధృవీకరణ ద్వారా వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద నమోదు చేసుకోవాలి అని సూచించారు. అదే విధంగా ప్రస్తుతం జిల్లా లోని అన్ని గ్రామాలలో డిజిటల్ విధానంలో క్రాప్ బుకింగ్ జరుగుతుంది కావున రైతు సోదరులు అందరూ పంట నమోదు చేసుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆర్. నరేష్, ఆరేపల్లి సర్పంచ్ దివ్య కృష్ణ . ఏఎంసీ/ఆత్మ డైరెక్టర్లు మల్లేష్, జాని గౌడ్, ఏఈఓలు రజిత, శిరీష మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విబిజి రామ్ జి పథకం కింద వచ్చే పనులు

- గ్రామ ప్రజల కొరకు ఉపయోగపడెలా చూడాలి
- సర్పంచ్ దివ్య




**ప్రజావాణి శాయంపేట** మండలం మైలారం గ్రామంలో గ్రామసభ లో సర్పంచ్ నూనె దివ్య, ఉప సర్పంచ్ మస్కే కుమార్ పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి రాజేందర్, జీపీఓ రవి, ఫీల్డ్ అసిస్టెంట్ సుమన్, కూలీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి పనులపై చర్చించారు. గ్రామ అవసరాలను గుర్తించి, ప్రాధాన్యతా క్రమంలో పనులను ఎంపిక చేయడంపై గ్రామసభలో చర్చించారు గ్రామ ప్రజలకు నేరుగా ఉపయోగపడే అభివృద్ధి పనులకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించినట్లు సర్పంచ్ నూనె దివ్య తెలిపారు. గ్రామ అవసరాలకు అనుగుణంగా పనులను ఎంపిక చేసి, పథకం ద్వారా అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# నేడు చిన్నంబావి మండల సర్వసభ్య సమావేశం



**చిన్నంబావి, ప్రజావాణి సెప్టెంబరు 15:** చిన్నంబావి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈనెల 16న బుధవారం ఉదయం 10.30 గంటలకు మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సుర్ణ ఆదర్శ్‌గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి, సామర్థ్య నిర్మాణంపై సమావేశంలో చర్చించనున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల మండలస్థాయి అధికారులు సంబంధిత సిబ్బందితో కలిసి తప్పనిసరిగా హాజరు కావాలని ఎంపీడీవో సూచించారు. సమావేశానికి పాత్రికేయులు కూడా హాజరు కావాలని కోరారు.

# 17న ప్రజా పాలన దినోత్సవ వేడుకలకు తగిన ఏర్పాట్లు చేయాలి...

- కార్యక్రమానికి హాజరు కానున్న రాష్ట్ర శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి.
- సంబంధిత అధికారు లను ఆదేశించిన జిల్లా ల ఇంచార్జ్ కలెక్టర్ భాస్కర్ రావు.

**సెప్టెంబర్ 15 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** మంగళవారం రోజు అదనపు కలెక్టర్ ఛాంబర్ లో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డితో కలిసి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించనున్న ప్రజా పాలన దినోత్సవ వేడుకలకు అధికారులు సమన్వయంతో పనిచేసి అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర శాసన పరిషత్ చైర్మన్ గుత్తా



సుఖేందర్ రెడ్డి హాజరు కానున్నట్లు తెలిపారు. కలెక్టరేట్ ప్రాంగణంలో కార్య క్రమానికి అనుగుణంగా వేదికను ఏర్పాటు చేయడంతో పాటు , వీఐపీలు , అధికారులు , ఇతర అతిథులకు అను కూలంగా సిట్టింగ్ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కార్యక్రమ వివరాలతో కూడిన ఆహ్వానాలను ముఖ్య అతిథితో పాటు ప్రోటో కాల్ ప్రకారం సంబంధిత ప్రజా ప్రతి నిధులకు అందజేయాలని సూచించారు. వేదికను పూలతో అందంగా అలంకరించాలని , కార్య క్రమంలో విద్యార్థు లచే సాంస్కృతిక కార్య క్రమాలు నిర్వహించేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా విద్యా శాఖ అధికారిని ఆదే శించారు. వేడుకలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా జరిగేలా అన్ని శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పని చేయాలని ఇంచార్జి కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి , అడ్మినిస్ట్రేటివ్ అధికారి అంజిరెడ్డి , వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారమే ఆరోగ్యానికి పునాది

- తిమ్మరాయన్‌పహడ్‌లో పోషణ మాసం సందడి



**చెన్నారావుపేట సెప్టెంబర్ 15 ప్రజావాణి** తల్లి ఆరోగ్యంగా ఉంటేనే శిశువు ఆరోగ్యంగా ఎదుగుతాడని, ఇందుకు సమతుల్య పౌష్టికాహారం ఎంతో కీలకమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కే.రాధా అన్నారు. చెన్నారావుపేట మండలంలోని తిమ్మ రాయినిపహడ్ అంగన్‌వాడీ థర్డ్ సెంటర్‌లో మంగళవారం ఆమె ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహార ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. పోషక విలువలున్న వివిధ ఆహార పదార్థాలతో ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేసి, వాటి ద్వారా లభించే పోషకాలపై వివరించారు. చిన్నారులకు రోజువారీ ఆహారంలో పోషకాలు సమృద్ధిగా ఉండేలా తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రం మెనూ ప్రకారం గర్భిణులు, బాలింతలకు భోజనం అందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బానోత్ రవి, వార్డు సభ్యులు నాగోతు రజిత, మంద విజయ్, అంగన్‌వాడీ టీచర్లు అరుణకుమారి, రాజ్యం, ఆశ కార్యకర్త అనిత, ఆయాలు శాంతమ్మ, హస్లీ, గర్భిణులు, బాలింతలు, తల్లులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# కోటగిరిలో లయన్స్ క్లబ్ 320డి ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే.

- మోక్షగుండ విశ్వేశ్వరయ్యకు ఘన నివాళులు.
- కోటగిరిలో వివిధ శాఖల ఏఈలకు లయన్స్ క్లబ్ సత్కారం.
- గ్రామాభివృద్ధిలో ఇంజనీర్ల పాత్ర కీలకం.



**కోటగిరి/ప్రజావాణి:-** నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజక వర్గం కోటగిరి మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కోటగిరి డిస్ట్రిక్ట్ 320ఞ ఆధ్వర్యంలో మంగళవారం ఇంజనీరింగ్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ కోటగిరి మీటింగ్ ఆల్ నందు భారత రత్న కీ.శే.మోక్షగుండ విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కోటగిరి మండల పరిధిలోని పలు విభాగాలలో ఇంజనీరింగ్ సేవలు అందిస్తున్న ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ధన్రాజ్,పీఆర్ ఏఈ నవదీష్ గౌడ్,ఇరిగేషన్ ఏఈ రవి కుమార్,విద్యుత్ ఏఈ బుజ్జిబాబు, అసిస్టెంట్ ఏఈ సిహెచ్.సుమిద. ఇంజనీర్లకు క్లబ్ ప్రతినిధులు శాలువా పూలమాల మెమెంటోతో ఘనంగా సత్కరించారు. ఇంజనీరింగ్ డే సందర్భంగా మా సేవలను గుర్తించి సన్మానించి లయన్స్ క్లబ్ ఆఫ్ కోటగిరి డిస్ట్రిక్ట్ 320ఞ ప్రతినిధులకు సన్మాన గ్రహీతలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ప్రతినిధులు,సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ.గ్రామాలభివృద్ధి, మౌలిక వసతుల కల్పనలో ఇంజనీర్ల పాత్ర ఎంతో కీలకమని కొనియాడారు. విశ్వేశ్వరయ్య ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లోఎంపీడీవో విష్ణు,లైన్స్ క్లబ్ ఆఫ్ కోటగిరి డిస్ట్రిక్ట్ 320ఞ ప్రధాన కార్యద ర్శి పత్తి లక్ష్మణ్,ప్రతినిధులు జి.హనుమంత్ రావు,పి.అశ్వి ని సేట్,పి.నిశాంత్ సేట్, పి.అనిల్,కే.సిద్ధు,డి.ఉదయ భాస్కర్, బీ.శ్యామ్,హౌగిరావ్ పటేల్,తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కోతలపై బీఆర్ఎస్ ధర్నా..

- రైతులకు 24 గంటల విద్యుత్ అందించాలి.
- పరిగి మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా పరిగి,సెప్టెంబర్ 15:** గండేడ్ మండలం సల్కర్‌పేట్ విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా. విద్యుత్ కోతలను వెంటనే అరికట్టి రైతులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన ఈ నిరసనలో పరిగి మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి,పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.కేసీఆర్ పాలనలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందేదని,ప్రస్తుతం తరచూ విద్యుత్ కోతలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాల కారణంగా పంటలకు నీరు అందక రైతులు నష్టపోతున్నారని అన్నారు.'కాంగ్రెస్‌కు ఓటు వేసి కరెంటు కష్టాలు కొనితెచ్చుకున్నాం'అంటూ పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. 24 గంటల విద్యుత్ అందిస్తామని చెప్పిన ప్రభుత్వం,కనీసం వ్యవసాయానికి అవసరమైన సమయంలో కూడా నిరంతర విద్యుత్ ఇవ్వలేకపోతోందని విమర్శించారు. ప్రభుత్వ పాలనలో సమన్వయ లోపం,నిర్ణయాల్లో గందరగోళం కారణంగానే విద్యుత్ సమస్యలు తలెత్తుతున్నాయని బీఆర

# శ్రీశైలం నిర్వాసితులకు 98 జీవో ఉద్యోగాలు ఇవ్వాలి





**చిన్నంబావి ప్రజావాణి సెప్టెంబర్ 15** చిన్నంబావి: శ్రీశైలం నిర్వాసితులకు 98 జీవో ఉద్యోగాలు సర్వసం కోల్పోయిన ఇంటికొక్క ఉద్యోగం కల్పించాలని శ్రీశైలం నిర్వాసితులు ప్రభుత్వాన్ని కోరారు. చిన్నంబావి మండల కేంద్రంలో 98 జీవో నిర్వాసితుల అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాసితుల ప్రతినిధి డాగోజీరావు మాట్లాడుతూ.. 1985లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు 182 మందికి ఉద్యోగాలు కల్పించారని తెలిపారు. చిన్నంబావి హంద్రీ చెట్టు క్రింద నిర్వాసితులకు ఇంటికొక ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారని, 1986లో దీనికి క్యాబినెట్ ఆమోదంలభించిందన్నారు. అప్పటి నుంచి ఇప్పటివరకు 182 ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారని, సుమారు 2 వేల మంది ఉద్యోగాల కోసంఎదురుచూస్తున్నారనిపేర్కొన్నారు. ప్రస్తుతముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జటప్రోల్ బహిరంగ సభలో 98 జీవో నిర్వాసితులందరికీ ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి 98 జీవో నిర్వాసితులకు ఇంటికోక్క ఉద్యోగం కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో డాగోజి రావు. రాఘవేంద్రశెట్టి, మంచాలకట్ట బాలయ్య, హుస్సేన్‌నాయుడు, రంగస్వామి, నటరాజ్, జాంగీర్, షబ్బీర్‌అలీ, మహబూబ్, ఉత్తరన్నగౌడ్, నరసింహ, మేకల సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ చంద్రయ్య, ఏ.రాముడు, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి ముగ్గురు సస్పెన్షన్

- మండల అధ్యక్షులు బాలగాని శ్రీనివాస్ గౌడ్



**డోర్నకల్ నియోజకవర్గ ప్రతినిధి , సెప్టెంబర్ 15, ప్రజావాణి:** డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న నేరడ గ్రామానికి చెందిన ముగ్గురు కార్యకర్తలను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు కాంగ్రెస్ పార్టీ కురవి మండల అధ్యక్షులు బాలగాని శ్రీనివాస్ గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. కురవి మండలం నేరడ గ్రామానికి చెందిన మదూరి వీరభద్రం గ్రామపంచాయతీ ఎన్నికల్లో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకు గతంలో పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు ఆయన తెలిపారు. అయితే పార్టీ నుంచి సస్పెండ్ అయిన మదూరి వీరభద్రంను రుద్రారపు శ్రీనివాస్, చందు నాగన్న పార్టీ ఆదేశాలను ధిక్కరించి, ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రాంచంద్రు నాయక్ తెలియకుండా తిరిగి పార్టీలో చేర్చుకున్నారని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించినందుకు మదూరి వీరభద్రం, రుద్రారపు శ్రీనివాస్, చందు నాగన్న ముగ్గురిపై సస్పెన్షన్ చర్యలు తీసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. పార్టీ ఆదేశాలను ధిక్కరించే వారిపై కఠిన చర్యలు తప్పవని బాలగాని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

# కొత్తపల్లి సొసైటీ చైర్మన్‌గా వెనిగళ్ళ సుధీర్ పేరు సర్వత్రా చర్చనీయాంశం

- తండ్రి అడుగుజాడల్లో ఆదర్శ సేవలను కొనసాగిస్తూ కొత్త పల్లి సొసైటీ చైర్మన్ బరిలో వెనిగళ్ళ సుధీర్.
- వైస్ చైర్మన్‌గా విశేష సేవలు అందించిన అనుభవంతో కొత్త పల్లి సొసైటీ చైర్మన్ రేసులో సుధీర్.
- పోచారం శ్రీనివాసరెడ్డి,కాసులు బాలరాజు సహకారంతో సుధీర్‌కు ఖాయం కానున్న చైర్మన్ పీఠం!
- కొత్తపల్లి సొసైటీ చైర్మన్‌గా సుధీర్‌కు సంఘ సభ్యులు,రైతు ల సంపూర్ణ మద్దతు!







**కోటగిరి/ప్రజావాణి:-** నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గం లోని కోటగిరి మండలం కొత్తపల్లి సహకార సంఘం(సొసైటీ) నూతన చైర్మన్ పీఠంపై ఇప్పుడు సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ సొసైటీ చైర్మన్ బరిలో వెనిగళ్ళ సుధీర్ పేరు నిలవడం ప్రస్తుతం ఆ ప్రాంతంలో హాట్ టాపిక్‌గా మారింది. ఆయన నాయకత్వాన్ని బలపరుస్తూ నాయకులు, సంఘ సభ్యులు,రైతులు ఏకగ్రీవంగా ముందుకువస్తున్నట్లు సమాచారం. తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ ప్రజాసేవను కొనసాగిస్తున్న సుధీర్ వైపు అందరూ సానుకూలత చూపిస్తు న్నట్లు విశ్వసనీయ సమాచారం. కీర్తిశేషులు వెనిగళ్ళ భాస్క ర్ రావు గతంలో 1980 నుండి 2000 సం.రం వరకు దాదా పు రెండు దశాబ్దాల పాటు కొత్తపల్లి సొసైటీ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. అద్దె భవనంలో ఉన్న సొసైటీని సొంత భవనానికి మార్చడం సొసైటీకి చెందిన 4 టన్నుల రైస్ మిల్‌తో పాటు 1 ఎకరం 20 గుంటల భూమిని కొనుగో లు చేసి సంస్థను అభివృద్ధి బాటలో నడిపిన ఆయన ఘన తను రైతులు నేటికీ స్మరించుకుంటున్నారు. ఇదే స్ఫూర్తితో ఆయన కుమారుడు వెనిగళ్ళ సుధీర్ సైతం 2013 నుండి 2020 వరకు కొత్తపల్లి సొసైటీ వైస్ చైర్మన్‌గా విశేష సేవలు అందించారు. ఆయన హయాంలో కొత్తపల్లిలో 500 మెట్రిక్ టన్నుల గోదాము,రైస్ మిల్ పక్కన మరో 250 మెట్రిక్ టన్నుల గోదాముల నిర్మాణం, లింగాపూర్ ఎక్స్ రోడ్డు వద్ద భూమి కొనుగోలు,రాంపూర్‌లో పాత గోదాము మరమ్మతు లు వంటి ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారు. అదేవిధంగా రైతులకు సకాలంలో పంట రుణాలు,నాణ్యమైన విత్తనాలు అందజేయడంలో తండ్రి,తనయుల నిస్వార్థ పనితనం ఆద ర్శప్రాయంగా నిలిచింది. ప్రస్తుతం కొత్తపల్లి సొసైటీ చైర్మన్‌గా వెనిగళ్ళ సుధీర్ బాధ్యతలు చేపడితే సొసైటీ మరింత వేగం గా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని రైతులు, సంఘ సభ్యులు గాఢంగా విశ్వసిస్తున్నారు. గత అనుభవం, నిస్వార్థ సేవా తత్పరత ఉన్న సుధీర్‌కు చైర్మన్ పీఠం దక్కితే రైతులకు మరింత మేలు జరుగుతుందని వారు అభిప్రాయ పడుతున్నారు. మరోవైపు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవ సాయ సలహాదారులు,బాన్సువాడ నియోజక వర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి,రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసు ల బాలరాజు ల సంపూర్ణ ఆశీస్సులు సుధీర్‌కు మెండుగా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. అలాగే స్థానిక మండల ప్రముఖ నాయకుల చొరవతో పాటు వారికి లభిస్తున్న బలమైన నాయకత్వ సహకారంతో సుధీర్ ఎన్నిక లాంఛ నప్రాయమేనని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. నాయ కుల ఆశీస్సులతో కొత్తపల్లి సొసైటీ చైర్మన్‌గా వెనిగళ్ళ సుధీర్ ను నియమించాలని,ఆయనకు తమ పూర్తి మద్దతు ఉంటుందని సొసైటీ పరిధిలోని రైతులు,సంఘ సభ్యులు ఉద్ఘాటిస్తున్నారు.

# 10 శాతం ఎస్టీ రిజర్వేషన్‌కు గుర్తుగా కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

- డా. బానోత్ చంద్రావతి, మాజీ ఎమ్మెల్యే






**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** తెలంగాణలో గిరిజనులకు 6 శాతం నుంచి 10 శాతానికి ఎస్టీ రిజర్వేషన్ పెంచి అమలు చేసిన చారిత్రాత్మక నిర్ణయాన్ని స్మరించుకుంటూ, ఖమ్మంలో బీఆర్ఎస్ గిరిజన నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైరా మాజీ ఎమ్మెల్యే డా. బానోత్ చంద్రావతి మాట్లాడుతూ, గిరిజనుల దశాబ్దాల ఆకాంక్షను గుర్తించి 10 శాతం ఎస్టీ రిజర్వేషన్ అమలు చేయడంతో పాటు, తండాలను గ్రామపంచాయతీలుగా మార్చి గిరిజనులకు స్వయం పాలన, రాజకీయ ప్రాతినిధ్యం, ఆత్మగౌరవం కల్పించిన ఘనత కేసీఆర్ గారిదేనని పేర్కొన్నారు.

"10 శాతం రిజర్వేషన్ అనేది కేవలం శాతం పెంపు కాదు. గిరిజన యువత విద్య, ఉద్యోగాలు, భవిష్యత్తుకు ఇచ్చిన హక్కు. తండాలను గ్రామపంచాయతీలుగా మార్చడం గిరిజనుల స్వయం పాలనకు వేసిన బలమైన పునాది" అని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో గిరిజన విద్యకు ప్రాధాన్యత, గురుకులాల విస్తరణ, తండాలు మరియు గిరిజన గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, పోడు భూముల సమస్యల పరిష్కారానికి తీసుకున్న చర్యలను గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో గిరిజనులకు ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని నాయకులు విమర్శించారు. గిరిజన యువతకు ఉద్యోగ అవకాశాలు, విద్యలో రిజర్వేషన్ ప్రయోజనాల సమర్థ అమలు, పోడు భూముల సమస్యలు, తండాల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వసంత -- సర్పంచ్, భగత్‌వీడు తాండా -- బదావత్ అనుషా, గాయిగొళ్లపల్లి -- బుగ్లోత్ మాధవి, మంగల్ తాండా -- బాణోత్ దిక్షం నాయక్, గుర్వావత్ తాండా -- జర్పులా బాలాజీ, బోడా మంచా నాయక్ -- మాజీ సర్పంచ్/ఎంపీటీసీ, అమర్ సింగ్ -- మాజీ జెడ్పీటీసీ, బోడా వీరకుమార్ -- మాజీ సర్పంచ్, బుక్యా సాయి -- స్టూడెంట్ ఆర్గనైజేషన్, తదితరులు పాల్గొన్నారు.

అలాగే ధరావత్ శంకర్, బాణోత్ కొండా, బానోత్ కృష్ణ,బాణోత్ కిషన్, లకావత్ గిరిబాబు, మంచా నాయక్, బుక్యా కృష్ణా, బాణోత్ కిషన్ నాయక్, బాణోత్ బాలాజీ నాయక్, బాణోత్ భిక్షం, బాణోత్ రెడ్డియా నాయక్, మాళోత్ నాగేశ్వర్ రావు, శంకర్ నాయక్, జర్పులా వీరన్న, తేజవత్ రామ్మూర్తి తదితరులు మాట్లాడారు.

వారు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను గిరిజన ప్రజల్లోకి తీసుకెళ్లాలని, గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించడం, తండాలను గ్రామపంచాయతీలుగా మార్చడం వంటి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్న కేసీఆర్ గారికి కృతజ్ఞతలు తెలియజేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా సెప్టెంబర్ 17న నిర్వహించనున్న కార్యక్రమాల్లో గిరిజనులు పెద్ద సంఖ్యలో పాల్గొని, 10 శాతం ఎస్టీ రిజర్వేషన్ సాధనకు ఉన్న చారిత్రాత్మక ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేయాలని కోరారు. "ఒక ప్రభుత్వాన్ని గిరిజనులు మాటలతో గుర్తుంచుకోరు. తమకు వచ్చిన హక్కులు, అవకాశాలు, ఆత్మగౌరవంతో గుర్తుంచుకుంటారు. ఆ విషయంలో కేసీఆర్ గారి నిర్ణయాలు తెలంగాణ గిరిజన చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తాయి" అని పేర్కొన్నారు. గిరిజనులకు ఇప్పటికే సాధించిన హక్కులను కాపాడటంతో పాటు, ఇంకా పరిష్కారం కావాల్సిన సమస్యల కోసం బీఆర్ఎస్ గిరిజన నాయకత్వం నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. "గిరిజనులకు సాధించిన హక్కులను కాపాడటం, ఇంకా రావాల్సిన హక్కులను సాధించడం మా బాధ్యత. గిరిజనుల హక్కులు, ఆత్మగౌరవం విషయంలో రాజీ ఉండదు" అని స్పష్టం చేశారు.

# గురుకుల పాఠశాలలో కుళ్ళిన కూరగాయలతో వంటలు: ప్రశ్నించిన పేరెంట్స్ కమిటీపై ప్రిన్సిపాల్, మెస్ ఇన్‌ఛార్జ్ దుర్భాషలు!

- తాగడానికి నీళ్లు లేవు... టాయిలెట్లు లేవు: బకెట్లతో అడవి బాట పడుతున్న విద్యార్థులు! బాధ్యులైన అధికారుల సస్పెన్షన్‌కు డిమాండ్



**మల్లంపల్లి (ములుగు), సెప్టెంబర్ 15 (ప్రజావాణి):** మల్లంపల్లి పరిధిలోని ఏటూరునాగారం తెలంగాణ స్వయంప్రతిపత్తి కలిగిన సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల (బాలురు) లో విద్యార్థులకు కుళ్ళిపోయిన కూరగాయలతో భోజనం పెడుతూ వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఉదంతం తీవ్ర కలకలం రేపింది. మంగళవారం పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ అర్షం రాజ్ కుమార్ పాఠశాలలోని వంటగదిని, మెస్ గదిని ఆకస్మిక తనిఖీ చేయగా గురుకుల నిర్వహణలోని భయంకరమైన నిర్లక్ష్యం వెలుగులోకి వచ్చింది. కుళ్ళిన కూరగాయలు... పిల్లలతోనే పొట్టు తీయిస్తూ వంటలు!

పేరెంట్స్ కమిటీ తనిఖీల్లో మెస్ గదిలో పూర్తిగా కుళ్ళిపోయి, దుర్వాసన వస్తున్న క్యాబేజీ, చిక్కుడుకాయలు, టమాటాలు లభించాయి. అంతటి నిరూపయోగమైన, పురుగులు పట్టిన చిక్కుడుకాయలను విద్యార్థుల చేతే బలవంతంగా పొట్టు తీయిస్తూ, ఆ విషపూరితమైన కూరగాయలతోనే రోజువారీ వంటలు చేస్తుండటాన్ని చూసి కమిటీ ప్రతినిధులు దిగ్భ్రాంతికి గురయ్యారు.

ప్రశ్నిస్తే అహంకారం: "ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి!"

ఈ అక్రమాలను, పిల్లల ప్రాణాల పట్ల చూపిస్తున్న నిర్లక్ష్యాన్ని నిలదీసిన పేరెంట్స్ కమిటీ చైర్మన్‌పై మెస్ ఇన్‌ఛార్జ్ శ్రీనివాస్ తీవ్ర దురహంకారంతో విరుచుకుపడ్డారు. "మా ఇష్టం... ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి! స్కూల్ తనిఖీ చేసే అధికారం మీకెవరిచ్చారు? పేరెంట్స్ కమిటీ అయినా గేటు బయటే ఉండాలి" అంటూ నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు. విద్యార్థుల సంక్షేమాన్ని పర్యవేక్షించాల్సిన పాఠశాల ప్రిన్సిపాల్ సైతం మెస్ ఇన్‌ఛార్జ్‌కే కొమ్ముకాస్తూ, "మీరు తనిఖీ చేయడం తప్పు, అడగడానికి మీరెవరు?" అంటూ బాధ్యతారాహిత్యంగా మాట్లాడటం గమనార్హం.

కనీస సదుపాయాలు నిల్ -- అడవి బాట పడుతున్న విద్యార్థులు!

పాఠశాలలో విద్యార్థులకు కనీసం తాగడానికి సురక్షితమైన మంచినీటి సదుపాయం కూడా అందుబాటులో లేదు. మరుగుదొడ్ల నిర్వహణ పూర్తిగా అస్తవ్యస్తంగా తయారవ్వడంతో, విద్యార్థులు ఉదయాన్నే చేతుల్లో బకెట్లతో నీళ్ళు పట్టుకుని బహిరంగ మలమూత్ర విసర్జన కోసం అడవి బాట పట్టాల్సి వస్తోంది.

ప్రిన్సిపాల్, మెస్ ఇన్‌ఛార్జ్‌లను సస్పెండ్ చేయాలి!

పేద గిరిజన, వెనుకబడిన వర్గాల పిల్లల ఆరోగ్యం మరియు భవిష్యత్తుతో ఆడుకుంటూ, కనీస సదుపాయాలు కల్పించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మెస్ ఇన్‌ఛార్జ్ శ్రీనివాస్‌ను, ఆయనకు సహకరిస్తున్న ప్రిన్సిపాల్‌ను తక్షణమే ఉద్యోగం నుంచి సస్పెండ్ చేయాలని జోనల్ ఆఫీసర్ (జీఓ), ములుగు జిల్లా సంక్షేమ అధికారి (డీసీఓ)లను పేరెంట్స్ కమిటీ డిమాండ్ చేసింది. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోని పక్షంలో తల్లిదండ్రులు, ప్రజాసంఘాలతో కలిసి గురుకులాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

# అంగన్వాడీ టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

- నిర్మల్ జిల్లాలో తొలి విడతగా ఖాళీల భర్తీ.. అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తుల ఆహ్వానం
- భైంసా ప్రాజెక్టులో 22, ముధోల్ ప్రాజెక్టులో 11 పోస్టులు.. సెప్టెంబర్ 15 నుంచి 30 వరకు దరఖాస్తుల స్వీకరణ









**నిర్మల్ జిల్లా ప్రజావాణి బ్యూరో, సెప్టెంబర్ 15:**నిర్మల్ జిల్లాలోని ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్ (ూాఔ) పోస్టుల భర్తీకి జిల్లా మహిళా, శిశు, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారులు నోటిఫికేషన్ విడుదల చేశారు. జిల్లా కలెక్టర్, జిల్లా స్థాయి ఎంపిక కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం తొలి విడతలో ఖాళీలను భర్తీ చేయనున్నట్లు నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. అర్హులైన మహిళా అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. నిర్మల్ జిల్లా పరిధిలోని ఐసీడీఎస్ ప్రాజెక్టులలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్ పోస్టులకు సంబంధించి సెప్టెంబర్ 15 నుంచి దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమై, సెప్టెంబర్ 30వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు కొనసాగనుంది. అభ్యర్థులు https://wdcw.tg.nic.in/ వెబ్‌సైట్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. సీడీపీఓ, డీడబ్ల్యూఓ కార్యాలయాల్లో లేదా ప్రజావాణిలో సమర్పించే దరఖాస్తులను పరిగణనలోకి తీసుకోబోమని స్పష్టం చేశారు.ఫోటోలలో పొందుపరిచిన ఖాళీల వివరాల ప్రకారం భైంసా ఐసీడీఎస్ ప్రాజెక్టులో 22 అంగన్వాడీ టీచర్ పోస్టులు, ముధోల్ ఐసీడీఎస్ ప్రాజెక్టులో 11 పోస్టులు కలిపి మొత్తం 33 అంగన్వాడీ టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. భైంసా ప్రాజెక్టులో కుంటాల, కుబీర్, భైంసా మండలాల పరిధిలోని గమ్మాపూర్‌తాండ, అంబాకాంటి తాండ, శివుని తాండ, దేగాం–3, రాజురా, బెల్గాం, సాత్లి–2, కుంటాల–1, మంజ్రి, కుబీర్–4, కుబీర్–2, పార్డీ–1, పార్డీ–2, ఎలెగాన్–1, కుంటాల–3, మౌలా, మహాగావ్–1, దేగాం–1, పాంగ్రా, పల్సి–1, నిగ్వా–2, న్యూ ఆబాది కేంద్రాల్లో పోస్టులు ఖాళీగా ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు.ముధోల్ ప్రాజెక్టు పరిధిలో లోకేశ్వరం, తానూర్, ముధోల్, బాసర మండలాల్లోని సాత్‌గావ్, కోలూర్–2, మసల్గా తాండ, పుసర్–2, ఏడబీడ్, నగర్ తాండ, బ్రహ్మంగావ్–1, సాలాపూర్, మొగ్లి, కోలూర్, రామ్టెక్–2, మన్మధ–2 అంగన్వాడీ కేంద్రాల్లో టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

అంగన్వాడీ టీచర్ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తప్పనిసరిగా ఇంటర్మీడియట్ లేదా 12వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. 2026 జూలై 1 నాటికి అభ్యర్థుల వయస్సు 18 నుంచి 35 సంవత్సరాల మధ్య ఉండాలి. సంబంధిత అంగన్వాడీ కేంద్ర పరిధిలోని స్థానిక మహిళా అభ్యర్థులే అర్హులని అధికారులు తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో సంబంధిత వార్డు నివాసి అయి ఉండాలి. గ్రామీణ ప్రాంతాల్లో సంబంధిత అంగన్వాడీ కేంద్రం ఉన్న గ్రామపంచాయతీకి చెందిన స్థానిక మహిళ అయి ఉండాలి. ఎస్టీ సబ్‌ప్లాన్ కింద కేటాయించిన పోస్టులకు అదే గ్రామం, ఆవాసం లేదా హాబిటేషన్‌కు చెందిన ఎస్టీ అభ్యర్థులు, ఎస్సీ సబ్‌ప్లాన్ కింద కేటాయించిన పోస్టులకు సంబంధిత గ్రామపంచాయతీలోని ఆవాస గ్రామాలకు చెందిన ఎస్సీ అభ్యర్థులు మాత్రమే అర్హులని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు.

అభ్యర్థుల ఎంపికలో ఇంటర్మీడియట్ మార్కుల మెరిట్‌కు 70 మార్కులు, ప్రత్యేక కేటగిరీలకు 20 మార్కులు కేటాయించారు. ఇందులో వితంతువులకు 5, అనాథలకు 10, దివ్యాంగులకు 5 మార్కులు ఉండగా, జిల్లా స్థాయి ఎంపిక కమిటీ నిర్వహించే ఇంటర్వ్యూకు 10 మార్కులు కేటాయించారు.

నిర్మల్ జిల్లా జిల్లా సంక్షేమ అధికారి, ఐసీడీఎస్ అధికారి గాజుల వేణుతన పర్యవేక్షణలో ఈ ప్రక్రియ కొనసాగనుంది. భైంసా ప్రాజెక్ట్ సీడీపీఓ అమ్రీన్ ఫరా, ముధోల్ ప్రాజెక్ట్ సీడీపీఓ రాజా శ్రీ ఆధ్వర్యంలో సంబంధిత ప్రాజెక్టుల ఖాళీల భర్తీ ప్రక్రియ నిర్వహించనున్నారు. పూర్తి వివరాలను అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో పరిశీలించి, గడువులోగా ఆన్‌లైన్ దరఖాస్తులు సమర్పించాలని అధికారులు సూచించారు.గమనిక: జిల్లా కలెక్టర్/జిల్లా స్థాయి ఎంపిక కమిటీ చైర్మన్‌కు నోటిఫికేషన్‌ను పూర్తిగా రద్దు చేయడం లేదా అవసరమైన మార్పులు చేయడానికి పూర్తి అధికారం ఉంటుందని అధికారులు తెలిపారు.

# బాధిత కుటుంబానికి అండగా నిలిచిన కాంటారెడ్డి తిరుపతి రెడ్డి



**చిన్నశంకరంపేట,సెప్టెంబర్15, మన ప్రజావాణి:**చిన్నశంకరంపేట మండల పరిధిలోని సంగాయపల్లి గ్రామంలో పాపన్నపేట శ్యామల మరణించారు ఇట్టి విషయం స్థానిక బిఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మెదక్ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంటారెడ్డి తిరుపతిరెడ్డి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 5000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంగాయపల్లి బిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ మండల నాయకుడు తోట రమేష్, గొల్ల యాదగిరి, పాపన్నపేట రమేష్, తోట యాదగిరి,తొగిట దుర్గయ్య, మాజీ ఉప సర్పంచ్ కర్నే సాయిలు, కర్నే లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాక లో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహణ కత్తి కార్తిక గౌడ్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం

- ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని: కత్తి కార్తీక గౌడ్



**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** కత్తి కార్తిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ సిద్ధి వినాయక స్వామివారి నవరాత్రి ఉత్సవాలు రెండవ రోజు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కత్తి కార్తీక బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ నందు నిర్వహించిన కార్యక్రమాల్లో కత్తి కార్తిక గౌడ్ అక్క స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆమె స్వయంగా అన్నప్రసాదాల పంపిణీ చేసి,భక్తులందరికి శుభాకాంక్షలు తెలిపారు.

# నర్మెట ప్రాథమిక పాఠశాల తనిఖీ

- పరిశీలించిన జిల్లా ఇన్స్పెక్షన్ ప్యానెల్ బృందం



**ప్రజావాణి,నంగునూరు, సెప్టెంబర్ 15:**నంగునూరు మండలంలోని నర్మెట ప్రాథమిక పాఠశాలను సిద్దిపేట జిల్లా ఇన్స్పెక్షన్ ప్యానెల్ టీమ్ మంగళవారం పరిశీలించింది. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న బోధనా విధానం, ఉపాధ్యాయుల బోధన తీరు, విద్యార్థుల అభ్యసన స్థాయి తదితర అంశాలను బృంద సభ్యులు పరిశీలించారు. పాఠశాలలోని మౌలిక వసతులు, తరగతి గదుల నిర్వహణ, విద్యార్థులకు అందుతున్న విద్యా వాతావరణం వంటి అంశాలనూ ఇన్స్పెక్షన్ ప్యానెల్ బృందం పరిశీలించింది. పాఠశాలలో విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను బృంద సభ్యులు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎనగందుల మనీష్ కుమార్ మాట్లాడుతూ.. పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. బృంద సభ్యులు పాఠశాలలోని బోధనా విధానం, మౌలిక వసతులు తదితర అంశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు.పాఠశాల విద్యా ప్రమాణాలు, ఉపాధ్యాయుల పనితీరు, విద్యార్థుల అభ్యసన ప్రగతిని ఎప్పటికప్పుడు సమీక్షించుకోవడం ద్వారా మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్నామని హెచ్ఎం పేర్కొన్నారు. ఈ పరిశీలన కార్యక్రమంలో జిల్లా ఇన్స్పెక్షన్ ప్యానెల్ టీమ్ సభ్యులు నవీన్, అశోక్ తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 30వ రోజుకు చేరిన పాలిటెక్నిక్ విద్య పరిరక్షణ ఉద్యమం

- జీవో 97పై ఆందోళన కొనసాగింపు
- పాలిటెక్నిక్ విద్య పరిరక్షణకు ఐక్య పోరాటం




**ప్రజావాణి,నంగునూరు, సెప్టెంబర్ 15:** తెలంగాణ రాష్ట్రంలోని పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థ పరిరక్షణ కోసం చేపట్టిన ఉద్యమం 30వ రోజుకు చేరుకుంది. స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈ ఆందోళన కొనసాగుతోంది.జీవో 97 నిర్ణయాలపై పాలిటెక్నిక్ వర్గాలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. పాలిటెక్నిక్ విద్య ప్రత్యేకతను కాపాడాలని వారు డిమాండ్ చేస్తున్నారు. విద్యా ప్రమాణాలను పరిరక్షించాలని కోరుతున్నారు.

విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. బోధనా, బోధనేతర సిబ్బంది ప్రయోజనాలను కాపాడాలని కోరుతున్నారు.

30 రోజులుగా ఆందోళన

గత 30 రోజులుగా వివిధ శాంతియుత కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసనలు కొనసాగిస్తున్నారు.జీవో 97పై ప్రభుత్వం పునఃపరిశీలన చేయాలని డిమాండ్ చేస్తున్నారు. పాలిటెక్నిక్ విద్యకు సంబంధించిన అన్ని వర్గాలతో చర్చించాలని కోరుతున్నారు.

ఉపాధ్యాయులు, ఉద్యోగులు, విద్యార్థుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని సూచిస్తున్నారు. అన్ని అంశాలను పరిశీలించిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

జీవో 97పై సమగ్ర చర్చ అవసరం

జీవో 97 వల్ల పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థపై ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళనకారులు తెలిపారు. అకడమిక్ వ్యవస్థపై కూడా ప్రభావం ఉండవచ్చని పేర్కొన్నారు.

పరిపాలనా విధానంపై ప్రభావాన్ని పరిశీలించాలని కోరుతున్నారు. సిబ్బంది సేవా అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.విద్యార్థుల విద్య, ఉపాధి అవకాశాలను దృష్టిలో ఉంచుకోవాలని కోరుతున్నారు. డిప్లొమా సాంకేతిక విద్య భవిష్యత్తును కాపాడాలని డిమాండ్ చేస్తున్నారు.

విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యం

పాలిటెక్నిక్ విద్య రాష్ట్రంలో సాంకేతిక మానవ వనరుల అభివృద్ధికి కీలకమని నిర్వాహకులు తెలిపారు. పాలిటెక్నిక్ విద్యకు ఉన్న ప్రత్యేకతను కాపాడటం అవసరమని పేర్కొన్నారు.

విద్యా ప్రమాణాలు తగ్గకుండా చూడాలని కోరారు. విద్యార్థులకు నాణ్యమైన డిప్లొమా విద్య అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు."ఇది కేవలం ఉద్యోగుల సమస్య కాదు. ఇది పాలిటెక్నిక్ విద్యకు సంబంధించిన అంశం. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అంశం. సాంకేతిక విద్య భవిష్యత్తుకు సంబంధించిన అంశం" అని నిర్వాహకులు తెలిపారు.

ఐక్యంగా ఉద్యమం

పాలిటెక్నిక్ విద్య పరిరక్షణ కోసం అన్ని వర్గాలు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. "ఐక్యతే బలం" అనే స్ఫూర్తితో ఉద్యమాన్ని కొనసాగిస్తామని తెలిపారు.

ఉద్యమాన్ని శాంతియుతంగా కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు.

ప్రభుత్వ స్పందన కోసం ఎదురుచూపు

30వ రోజుకు చేరుకున్న ఉద్యమంపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని నిర్వాహకులు కోరారు. పాలిటెక్నిక్ వర్గాల ఆందోళనలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.జీవో 97పై సమగ్ర చర్చ నిర్వహించాలని డిమాండ్ చేశారు. పాలిటెక్నిక్ విద్య ప్రత్యేకతను కాపాడేలా నిర్ణయం తీసుకోవాలని కోరారు.విద్యార్థుల భవిష్యత్తుకు నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సిబ్బంది ప్రయోజనాలను కూడా పరిరక్షించాలని కోరారు.తమ డిమాండ్లు పరిష్కరించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని నిర్వాహకులు స్పష్టం చేశారు. అవసరమైనంత కాలం శాంతియుతంగా పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.ఈ ఆందోళనలో పాతూరి శ్రీనివాస రెడ్డి, రాజు, రామకృష్ణ, రాజమౌళి, విజయ్ కుమార్, కవిత, జ్యోతి, వైదేహి, కమాల్ అహ్మద్, కిషోర్, మంజుల, వాణి, బాలమణి, అనిత, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతుల పంపిణీ

- నంగునూరులో ఉచితంగా మట్టి వినాయక విగ్రహాల పంపిణీ



**ప్రజావాణి,నంగునూరు, సెప్టెంబర్ 15:** వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నంగునూరు మండల కేంద్రంలో మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.సాధుల రాజు స్వయంగా మట్టి గణపతులను తయారు చేశారు. వాటిని సోమవారం భక్తులకు ఉచితంగా పంపిణీ చేశారు.స్థానిక సర్పంచ్ సనాధుల బాలపోచయ్య, ఎస్ఐ వివేక్, సొసైటీ చైర్మన్ కోల రమేష్ గౌడ్, ఉప సర్పంచ్, ఫోరం రాష్ట్ర కార్యదర్శి కోల శ్రీధర్ గౌడ్ తదితరులు విగ్రహాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.మట్టి గణపతులను ప్రతిష్ఠించి పూజించాలని కోరారు. భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలను నిర్వహించాలని తెలిపారు.మట్టి విగ్రహాలు పర్యావరణానికి ఎంతో మేలు చేస్తాయని చెప్పారు. రసాయనాలతో తయారయ్యే విగ్రహాలకు బదులుగా మట్టి గణపతులను ఉపయోగించాలని సూచించారు.ప్రతి సంవత్సరం సాధుల రాజు మట్టిని సేకరిస్తున్నారు. వాటితో గణపతి విగ్రహాలను తయారు చేస్తున్నారు. వాటిని ప్రజలకు ఉచితంగా అందిస్తున్నారు.పర్యావరణ పరిరక్షణకు ఆయన చేస్తున్న కృషిని పలువురు అభినందించారు. మట్టి గణపతుల తయారీ, పంపిణీ కార్యక్రమం ఆదర్శంగా నిలుస్తుందని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సాధుల పవన్ పాల్గొన్నారు.వివిధ పార్టీల నాయకులు రజనీకర్ రెడ్డి, వెంకట్ రాంరెడ్డి, కోల మహేందర్ గౌడ్, చౌడుచర్ల జయపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, దాసరి రవి తదితరులు పాల్గొన్నారు.గ్రామస్థులు పెద్ద సంఖ్యలో కార్యక్రమానికి హాజరయ్యారు. మట్టి గణపతులను స్వీకరించారు. పర్యావరణహిత వినాయక చవితిని జరుపుకోవాలని ప్రతిజ్ఞ చేశారు.

# పెద్దవంగర మండల అభివృద్ధిపై అధికారులతో విస్తృత సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

- ప్రజా సమస్యల పరిష్కారమే తొలి ప్రాధాన్యం -- అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశం



**పెద్దవంగర సెప్టెంబర్ 15 ప్రజావాణి** పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పెద్దవంగర మండలానికి చెందిన వివిధ శాఖల అధికారులతో పాటు వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, సర్పంచులతో, పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పెద్దవంగర మండలంలోని ప్రతి గ్రామంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజలకు అందుతున్న సేవలు, గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై శాఖల వారీగా ఎమ్మెల్యే సుదీర్ఘంగా సమీక్షించారు.ప్రజలకు ఇబ్బందులు కలిగించే సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ముఖ్యంగా తాగునీటి సరఫరా, రహదారుల నిర్మాణం, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పారిశుధ్యం, విద్యుత్, విద్య, వైద్య సేవలు, వ్యవసాయానికి సంబంధించిన అంశాలు, సాగునీటి సమస్యలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న పనులను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు సమావేశంలో ప్రజాప్రతినిధులు తమ గ్రామాల్లో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, ప్రతి సమస్యను ప్రాధాన్యతతో పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో అక్కడికక్కడే చర్చించి తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, గ్రామీణ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. పెద్దవంగర మండలంలోని ప్రతి గ్రామం అభివృద్ధి బాటలో ముందుకు సాగేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమీక్ష సమావేశంలో పెద్దవంగర మండలానికి చెందిన వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పి...



**సెప్టెంబర్ 15 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ (ఎస్పీ) అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ బిబీనగర్ పెద్ద చెరువు వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను మంగళవారం రోజు పరిశీలించి నిమజ్జనాలు సాఫీగా , శాంతియుతంగా భద్రతాపూర్వకంగా జరగాలని , ప్రజలు అవసరమైన ముందు జాగ్రత్తలు తీసు కోవాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే సంబంధిత అధికారులకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో బిబీనగర్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎం. ప్రభాకర్ రెడ్డి , బిబీ నగర్ తహసీల్దార్ పి. శ్యామ్ సుందర్ రెడ్డి , బిబీనగర్ ఎంపీడీఓ వై. శ్రీనివాస్ రెడ్డి , పీఏసీఎస్ చైర్మన్ పోటోల్ల శ్యామ్ గౌడ్ ఇతర అధికారులు హాజరైనారు. ప్రజలు గణేష్ నిమజ్జనం సందర్భంగా పోలీసు సంబంధిత అధికారుల సూచనలను పాటించి , భద్రతా ఏర్పాట్లకు సహక రించాలని కోరారు.

# ఉప్పల్ బగాయత్ లో ఘనంగా గణేష్ ఉత్సవాలు



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 15 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ఉప్పల్ భగాయత్ హెచ్ఎండిఏ లేఔట్ లో నేత్రపర్వంగా గణేష్ చతుర్ధి నవరాత్రి ఉత్సవాలు భక్తులను ఆకట్టుకుంటున్న భారీ ఎత్తు పరమశివుని అమరిక ఆ గణనాథుని మండపం అద్భుతమైన అలంకరణతో మైమర్చిన భక్తులుఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విగ్నేశ్వరుని నవరాత్రి ఉత్సవాలు మొదటిరోజు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ నవరాత్రి ఉత్సవాల్లో మొదటి రోజు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి ఆ విగ్నేశ్వరుని ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆశిస్తున్నానని తెలుపుతూ, గణేష్ నవరాత్రి ఉత్సవాలను బ్రహ్మాండంగా నిర్వహిస్తున్న ఉప్పల్ భగాయత్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, భగాయత్ నివాసితులు, మహిళలు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు పాడిగేదె మృతి రైతుకు 80 వేల నష్టం






**హుజూర్నగర్ సెప్టెంబర్ 15 (ప్రజావాణి)** సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ మఠంపల్లి మండలంలోని మట్టపల్లి గ్రామంలో సోమవారం పిడుగుపాటు కు మాలోతు తులిస్య కు చెందిన పాడిగేదె అక్కడికక్కడే మృతి చెందింది. మేత మేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. చనిపోయిన గేదె విలువ సుమారు రూ 80,000 ఉంటుందని బాధితుడు తెలిపారు. తన కుటుంబానికి ప్రధాన ఆధారమైన గేదె మరణించడంతో తీరని లోటు వాటిల్లిందని తులిస్య ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ అధికారులు ఘటనా స్థలాన్ని పరిశీలించి, పంచనామా నిర్వహించి ప్రభుత్వం నుంచి ఎక్స్‌గ్రేషియా ఇప్పించాలని కోరారు.

ఘటన స్థలాన్ని పరిశీలించిన రెవిన్యూ అధికారులు.

మాలోతు తులిస్య కు చెందిన పాడి గేదే మృతి చెందిన ప్రదేశాన్ని మండల ఆర్ఐ, విఆర్ఓ పరిశీలించి పూర్తి వివరాలు సేకరించి మఠంపల్లి తాసిల్దార్ కి నివేదిక సమర్పిస్తామని చెప్పారు.

# జైపూర్ ఎస్టీపీపీలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం



**జైపూర్, సెప్టెంబరు 15,ప్రజావాణి:** సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ (ఎస్టీపీపీ) ప్రాంగణంలో సీఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మంచిర్యాల జిల్లా రక్తనిధి కేంద్రం సహకారంతో మంగళవారం స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. సీఐఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ సుధేష్ జాకర్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమానికి కమాండెంట్ ఛాన్స్ బార్ సర్కార్, డిప్యూటీ కమాండెంట్ మనిదీప్ సింగ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ శిబిరంలో 47 మంది సీఐఎస్ఎఫ్ సిబ్బంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు.ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా జనరల్ సెక్రెటరీ చందూరి మహేందర్ మాట్లాడుతూ.. మనం ఇచ్చే ఒక్క యూనిట్ రక్తం ముగ్గురి ప్రాణాలను కాపాడుతుందన్నారు. ముఖ్యంగా తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు క్రమం తప్పకుండా రక్తం అవసరమవుతుందని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా రక్తదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసిన సీఐఎస్ఎఫ్ అధికారులు, సిబ్బంది, రక్తదాతలకు రెడ్‌క్రాస్ సొసైటీ తరపున ఆయన ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యుడు కాసర్ల శ్రీనివాస్, సీఐఎస్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ బి.బాలసుబ్రమణ్యం, బ్లడ్ బ్యాంక్ వైద్యుడు డాక్టర్ బి.ప్రేమ్ సాయి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో సిక్స్ స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేశ్ నవరాత్రి ఉత్సవాలు



**ఎల్కతుర్తి,ప్రజావాణి న్యూస్:-** ఎల్కతుర్తి గ్రామపంచాయతీ పరిధిలో సిక్స్ స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత 13 సంవత్సరాలుగా గణేశ్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు ప్రతి సంవత్సరం వినాయక చవితి సందర్భంగా గణేశుడిని ప్రతిష్ఠించి తొమ్మిది,పది రోజుల పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వినాయక మండపంలో ప్రతిరోజూ భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ,తమ కోరికలు నెరవేరాలని,గణనాథుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ప్రార్థిస్తున్నారు. అలాగే కోలాటాలు, భక్తి గీతాలు,గణేశుని పాటలతో ఉత్సవాలను ఆనందోత్సాహాలతో నిర్వహిస్తున్నారు.ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు,డైరెక్టర్లు,సభ్యులు మరియు భక్తులు సమన్వయంతో వ్యవహరిస్తున్నారు. గ్రామస్తులు కూడా భక్తిశ్రద్ధలతో ఉత్సవాల్లో పాల్గొని గణేశుని ఆశీస్సులు పొందాలని అసోసియేషన్ సభ్యులు కోరుతున్నారు.అదేవిధంగా గ్రామంలోని రైతులకు ఈ ఏడాది మంచి పంటలు పండాలని,రైతుల కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని,గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో జీవించాలని సిక్స్ స్టార్ యూత్ అసోసియేషన్ సభ్యులు గణనాథుని ప్రార్థించారు.

# అంగన్వాడి కేంద్రాల్లో పోషణ మాసోత్సవాలు





**రాయికల్, సెప్టెంబర్ 15 (ప్రజావాణి)** పోషణ మాస మహోత్సవాలను పురస్కరించుకొని సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 8 వరకు నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం రాయికల్ మండలంలోని దావనపల్లి, ఒడ్డేలింగాపూర్ గ్రామాల అంగన్ వాడీ కేంద్రాల్లో పోషణ మాస కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.దావన్ పల్లి అంగన్వాడీ కేంద్రంలో గ్రామ సర్పంచ్ మాలవత్ ప్రసాద్,ఉప సర్పంచ్ రవి, సూపర్వైజర్ అనూహ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, పిల్లల తల్లులు తీసుకోవాల్సిన సమతుల్య పోషకాహారం,హాట్ కుక్డ్ మీల్స్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. పోషకాహారం ద్వారానే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని, అనంతరం పోషణ మాస ప్రతిజ్ఞ చేయించారు.అదేవిధంగా మండలంలోని ఒడ్డేలింగాపూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం-1 లో నిర్వహించిన కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బండారి మానస, మెడికల్ ఆఫీసర్ సంతోష్ కుమార్, ఐసీడీఎస్ సూపర్వైజర్ పద్మావతి, గ్రామ కార్యదర్శి సాయికృష్ణ, హెల్త్ సూపర్వైజర్ భూమయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి, ఏఎన్ఎం కొత్తపెల్లి దేవలక్ష్మి, ఆశా కార్యకర్త పంగ లక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు.ఈ రెండు కార్యక్రమాల్లో అంగన్వాడీ టీచర్లు రోజా, నాగరత్న, సంధ్యారాణి, పాలకుర్తి, గంగాజల, ఆయమ్మ అమృత, గర్భిణీలు, బాలింతలు, తల్లులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో బైరాన్ పల్లి మహిళల పోరాటం స్ఫూర్తిదాయకం

- ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి




**మద్దూరు సెప్టెంబర్ 15, ప్రజా వాణి,** తెలంగాణ రైతాంగ సాయిధ పోరాటంలో అమరులైన వీరవనితలను స్మరించుకుంటూ ఐద్వా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో స్ఫూర్తి యాత్ర మంగళవారం పాలకుర్తిలో ప్రారంభమై కడవెండి నుండి వీరా బైరాన్ పల్లి చేరుకొన్నారు. స్ఫూర్తి యాత్రకు ఐద్వా జిల్లా కమిటీ గ్రామాలలో వారికి ఘన స్వాగతం పలికారు ఈసందర్భంగా బైరాన్ పల్లి బురుజు వద్ద అమరవీరులకు నివాళులర్పించి అనంతరం జరిగిన సభలో ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ, మాట్లాడుతూ..తెలంగాణ ప్రాంతంలో 1946-51 వరకు జరిగిన పోరాటంలో ఎందరో మహిళలు వీరవనితలు అమరులయ్యారని నిజం కాలంలో బైరాన్ పల్లి బురుజు వద్ద మహిళలపై అగైత్యాలు చేసి అత్యాచారాలు మహిళల ఒంటిపైన వస్త్రాలను తొలగించి శవాల చుట్టూ బతుకమ్మ ఆడించిన ఘటన ఆనాడు జరిగిందని. నిజాం రజాకార్లకు భూస్వాములకు వ్యతిరేకంగా మహిళలు ఇంటికే పరిమితం కాకుండా చిట్యాల ఐలమ్మ స్ఫూర్తితో మరింత తెగింపుతో వీరవనితల్లాగా ఉద్యమించి నిజాం రజాకారుల గుండెల్లో గుబులు పుట్టించే పోరాటాలు నిర్వహించిన గడ్డా ఈ బైరాన్ పల్లి గడ్డ అని ఆమె గుర్తు చేశారు. వారు సాధించినటువంటి పోరాట ఫలితం నేటి సమాజంలో ఉన్న మహిళ మహిళలకు స్ఫూర్తిదాయకమని వారి ఆశయాలు కొనసాగించడానికి ఐద్వా ఆధ్వర్యంలో ముందుకు కొనసాగుతామని ఆమె తెలిపారు.ఈ స్ఫూర్తి యాత్రలో రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి, ఉపాధ్యక్షురాలు ఆశాలత, బుగ్గ వీటి సరళ, బండి పద్మ, మేరుకు రమణ, సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు సింగిరెడ్డి నవీన, కార్యదర్శి అత్తిని శారద, సహాయ కార్యదర్శి జాలీగాకు శిరీష , ఇపకాయల శోభ , నాయకురాలు విగ్నేశ్వరి, చంద్రకళ, శోభ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఏఓయూ లో నూతన కోర్సులు

- మహిళా పారిశ్రామికవేత్తల అభివృద్ధికి (డబ్ల్యూ ఈ సబ్) ప్రత్యేక కార్యక్రమాలు సెప్టెంబర్ 30 వరకు ప్రవేశాలు: డాక్టర్ బి. ధర్మ నాయక్







**నల్గొండ జిల్లా ప్రతినిధి ప్రజావాణి** విద్యను ప్రతి ఒక్కరికీ చేరువ చేయడంతో పాటు విద్యార్థుల్లో నైపుణ్యాలను, స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ (బిఆర్ఏఓయూ) ఆధునిక అవసరాలకు అనుగుణంగా నూతన కోర్సులు, విద్యా విధానాలను అమలు చేస్తోందని విశ్వవిద్యాలయ ఎడ్యుకేషన్ ఎక్స్‌టెన్షన్ సెంటర్ నోడల్ అధికారి డాక్టర్ బి. ధర్మ నాయక్ తెలిపారు. మంగళవారం నల్లగొండ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అధ్యయన కేంద్రశీలో కౌన్సిలర్ల సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ బి. ధర్మ నాయక్ మాట్లాడారు. 2026 విద్యా సంవత్సరానికి యూజీ, పీజీ,డిప్లొమా, సర్టిఫికెట్ తదితర కోర్సుల్లో ప్రవేశాలు కొనసాగుతున్నాయని, అర్హులైన విద్యార్థులు సెప్టెంబర్ 30 లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓపెన్ అండ్ డిస్టెన్స్ లెర్నింగ్ విధానంలో విద్యార్థులు తమకు అనుకూలమైన సమయంలో, సొంత వేగంతో చదువుకునే అవకాశం ఉంటుందన్నారు.ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు అనుగుణంగా నూతన కోర్సులు విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ గంటా చక్రపాణి ఆధ్వర్యంలో మారుతున్న కాలానికి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు అనుగుణంగా నూతన కోర్సులను రూపొందిస్తున్నట్లు తెలిపారు. యూజీ, పీజీ కోర్సులతో పాటు డిప్లొమా, సర్టిఫికెట్, నైపుణ్యాధారిత కోర్సులకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. సాంకేతికతను వినియోగించి విద్యను మరింత సులభతరం చేయడంతో పాటు గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఉన్నత విద్యను అందుబాటులోకి తీసుకురావడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వివరించారు.

మహిళా విద్యార్థులకు వ్యాపార నైపుణ్యాలపై శిక్షణ

మహిళా విద్యార్థుల్లో వ్యాపార ఆలోచనలను ప్రోత్సహించి, వారిని భవిష్యత్ పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు బిఆర్ఏఓయూ--డబ్ల్యూ ఈ హబ్ సంయుక్తంగా ప్రత్యేక కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. “మీ ఆలోచనను వ్యాపారంగా మార్చండి.. మేము మీకు సహాయం చేస్తాము” అనే నినాదంతో రూపొందించిన ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థినులకు వ్యాపారాభివృద్ధి, ఆవిష్కరణలు, నైపుణ్య శిక్షణ, మార్గదర్శకత్వం అందించనున్నట్లు పేర్కొన్నారు. యూనివర్సిటీతో వివిధ సంస్థలతో ఒప్పందాలు.. విద్యార్థులకు ఉపాధి అవకాశాలు విద్యార్థులకు చదువుతోపాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు డాక్టర్ ధర్మ నాయక్ తెలిపారు. ఇప్పటికే టీసీఎస్, ఐకాన్, రామానంద తీర్థ ఇన్‌స్టిట్యూట్, రాశి, వి-హబ్ వంటి సంస్థలతో ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనకు ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు గుర్తుచేశారు.ప్రతి విద్యా సంవత్సరంలో నల్లగొండ జిల్లా నుంచి యూజీ, పీజీ ప్రవేశాలు అత్యధికంగా ఉంటాయని, ఈ ఏడాది కూడా అడ్మిషన్లలో నల్లగొండ జిల్లాను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశం లో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కే. శ్రీనివాసరాజు, రీజినల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ అనిల్ బొజ్జ, కళాశాల కో-ఆర్డినేటర్ డాక్టర్ భూక్యా వీరన్న, డాక్టర్ సుంకరి రాజారామ్,అధ్యయన కేంద్రాల కౌన్సిలర్లు,నరేంద్ర పద్మ శంకర్ ఉస్మాన్ పాషా నగేష్ బద్దం మహేష్, బద్దం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కళాకారుల బతుకులతో... ఆటలాడుతున్న ప్రభుత్వం.

- కాలయాపన వద్దు... కళాకారులకు ఉద్యోగాలే ముద్దు.
- మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గజ్జల రామచందర్.





**జవహర్ నగర్ సెప్టెంబర్ 15 ( ప్రజావాణి ప్రతినిధి వెంకటేష్ గౌడ్):** కళాకారుల బతుకులతో తెలంగాణ ప్రభుత్వం ఆటలాడుతున్నదని, తెలంగాణ “కళాకారుల పట్ల కాలయాపన వద్దు... కళాకారులకు ఉద్యోగాలే ముద్దు” అని కళాకారుల మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గజ్జల రామచందర్ తెలిపారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ లో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గజ్జల రామచందర్ అధ్యక్షతన మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జవ్వాజి ప్రవీణ్ కుమార్, బహుజన సమాజ్ వాది పార్టీ మేడ్చల్ జిల్లా నియోజకవర్గ ఇన్చార్జి బిగ్రు యాకస్వామి జవహర్ నగర్ మాజీ ఉపసర్పంచ్ రావల్కోల్ నరసింహ గౌడ్, స్థానిక కళాకారుల ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గజ్జల రామచందర్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గజ్జల రామచందర్ మాట్లాడుతూ సాంస్కృతిక సారధిలో ఉద్యోగాల కోసం మేనిఫెస్టోలో పెట్టిన జీవోను వెంటనే అమలు పరచాలని తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం త్వరలోనే రాష్ట్ర కమిటీ నాయకులతో చర్చలు జరపాలని సీఎం రేవంత్ రెడ్డిని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. లేనిచో 33 జిల్లాల కళాకారులతో పెద్ద ఎత్తున ఆందోళన ఉదృతం చేస్తామని చలో రవీంద్ర భారతి ముట్టడిస్తామని హెచ్చరించారు. అనంతరం బహుజన సమాజ్ పార్టీ మేడ్చల్ జిల్లా ఇన్చార్జ్ యాక స్వామి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో గోసి గొంగడి వేసి ఊరు ఊరు తిరిగి పోరుబాటలతో తెలంగాణ ధూంధాం చేసి మా జీవితాలను త్యాగం చేసినటువంటి కళాకారులకు ఆనాడు ఆటపాట ద్వారా తెలంగాణ రాష్ట్రం ఉత్తమమైన ముద్ర వేసిన పాత్ర కళాకారులదే అన్నారు. కానీ అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం 550 మందికి ఉద్యోగాలు సంస్థ సారధిలో ఇచ్చి చేతులు దులుపుకుందన్నారు అసలైన అర్హులైన నిజమైన కరాకారులకు తీరని అన్యాయం జరిగిందని, తెలిపారు. తెలంగాణ ఉద్యమానికి ఊపిరిగా నమ్ముకొని బతికినటువంటి కళాకారులకు మోసం చేసే దిశగా అడుగులు వేస్తే మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వానికి పాడే కట్టేంతవరకు పాటతోనే మీకు బుద్ధి చెప్తామని హెచ్చరించారు సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వెంటనే చర్యలు తీసుకోకపోతే ప్రభుత్వానికి తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు ర్యాలీలు రాస్తా రోకోలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు కొండూరి భాస్కర్, పిడమర్తి రాంబాబు ,మేడి శ్రీనివాస్, రాజు, సింగారపు శ్రీనివాస్, రవి గౌడ్, జాన్వి తదితరులు పాల్గొన్నారు.

# వెల్నెస్ సెంటర్ ను సందర్శించిన జిల్లా వైద్యాధికారి ఆనంద్





**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 15 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా కూకట్‌పల్లిలోని ఉద్యోగులు జర్నలిస్టుల ఆరోగ్య పథకం (జుజీనూ) వెల్‌నెస్ సెంటర్‌ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. ఆనంద్ సందర్శించి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వెల్‌నెస్ సెంటర్‌లో సిబ్బంది హాజరు, అందుబాటులో ఉన్న మందుల నిల్వలు, స్టాక్ రిజిస్టర్లు, ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదవుతున్న రోగుల హాజరు వివరాలు, అందించిన వైద్య సేవలు, రిఫరల్ కేసుల వివరాలను డా ఆనంద్ పరిశీలించారు. రోగులకు అందుతున్న సేవలు,వాటి నమోదు ప్రక్రియ సక్రమంగా జరుగుతున్నాయా లేదా అనే అంశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.వెల్‌నెస్ సెంటర్‌లో ప్రయోగశాల సేవలు, నమూనాల సేకరణకు అవసరమైన వాక్యూటైనర్లు అందుబాటులో ఉన్నాయా, వాటి వినియోగం నమూనాల సేకరణ ప్రక్రియను పరిశీలించారు. అదేవిధంగా దంత వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయా అనే విషయంపై కూడా డాక్టర్ కె. ఆనంద్ ఆరా తీశారు. రోగులకు అవసరమైన పరీక్షలు, వైద్య సేవలు నిరంతరాయంగా అందేలా సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.ఉద్యోగులు, జర్నలిస్టులకు ఆరోగ్య పథకం ద్వారా అందించే సేవల్లో ఎటువంటి అంతరాయం లేకుండా ఉండేందుకు జుజీనూలోని ఫ్రా, ఫ్రా అత్యవసర వైద్య సేవల పూర్తి ప్రక్రియను డా సమీక్షించారు. ఈ సందర్భంగా ఫ్రా క్యాప్చర్ విధానం, OP ప్రాసెస్ ఫ్లో, రిజిస్ట్రేషన్, వైద్యుల సంప్రదింపులు, వైద్య పరీక్షలు, పథకం పరిధిలో లేని ఫ్రా విధానాలు, IP రిజిస్ట్రేషన్, రోగి మూల్యాంకనం, ఆసుపత్రి చేర్పు, తుది నిర్ధారణ, వ్యాధి వర్గీకరణ, ప్రీ-ఆథరైజేషన్, చికిత్స, డిశ్చార్జ్ ప్రక్రియలను పరిశీలించారు.అదేవిధంగా అత్యవసర విభాగంలో రిజిస్ట్రేషన్, అడ్మిషన్ ప్రక్రియలను కూడా తనిఖీ చేసి, అత్యవసర పరిస్థితుల్లో లబ్ధిదారులకు వేగవంతమైన వైద్య సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఉద్యోగులు, జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణకు జుజీనూ వెల్‌నెస్ సెంటర్లు కీలకమని డాక్టర్ కె. ఆనంద్ పేర్కొన్నారు. వైద్య సేవల నాణ్యత, రికార్డుల నిర్వహణ, మందుల లభ్యత, ఆన్‌లైన్ నమోదు, రిఫరల్ వ్యవస్థ, అత్యవసర వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.ఉద్యోగులు, పెన్షనర్స్ , జర్నలిస్టులకు లబ్ధిదారులకు వైద్య సేవలు అందించడంలో ఎటువంటి జాప్యం, అంతరాయం ఉండకూడదని, ప్రతి దశలో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ఉద్యోగులు జర్నలిస్టులకు సమర్థవంతమైన, నిరంతర ఆరోగ్య సేవలు అందేలా చూడాలని డా .కె. ఆనంద్ ఆదేశించారు.

# ఛలో ఐటీడీఏ ను విజయవంతం చేయండి

● తుడుం దెబ్బ మండలాధ్యక్షుడు సూర్ పటేల్




**ప్రజావాణి న్యూస్ లక్షెట్టిపేట, సెప్టెంబర్ 15 :** నేడు ఉట్నూర్ లో నిర్వహించనున్న ఛలో ఐటీడీఏ ఆదివాసీ మార్చ్ కు పెద్ద ఎత్తున ఆదివాసీలు తరలి రావాలని ఆదివాసీ తుడుం దెబ్బ మండలాధ్యక్షుడు జూగునాక సూర్ పటేల్ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఛలో ఐటీడీఏ పోస్టర్ విడుదల చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే 1/70 గిరిజన చట్టాన్ని రద్దు చేయాలని, లంబాడాలను ఎస్టీ హోదాను నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. పోడు భూముల సమస్య నేటికి పరిష్కారానికి నోచుకోవడం లేదని మండిపడ్డారు. గిరిజన గ్రామాల్లో కనీస మౌళిక సదుపాయాలు కల్పించడం లేదని వాపోయారు. భారత రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం లేదన్నారు. ఎన్నికల సమయంలోనే ఆదివాసీలు దేశానికి మూల వాసులని పొగడటం ఆ తర్వాత ప్రభుత్వాలు మమ్మల్ని పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తలమల నుంచి లక్షెట్టిపేటకు రావడానికి రోడ్డు సౌకర్యం సక్రమంగా లేదని, వర్షానికి బురదలో ఇబ్బందులు పడుతున్నామని వివరించారు. ప్రభుత్వం తమ న్యాయమైన హక్కులను నెరవేర్చడం లేదన్నారు. ఆదివాసీలు ఛలో ఐటీడీఏ ఉట్నూర్ ద్వారా ప్రభుత్వానికి తమ గళాన్ని వినిపించాలని కోరారు. ఈ సమావేశంలో ఆదివాసీ విద్యార్థి సంఘం మండల అధ్యక్షులు మెస్రం చిత్రు, వర్కింగ్ ప్రెసిడెంట్ బద్ది చిన్నయ్య, నాయకులు బద్ది ధర్మయ్య, జూగునాక జగన్, బద్ది చంటి, కుర్సెంగా విజయ్ కుమార్, పూసం సీతారామ్ తదితరులు పాల్గొన్నారు.

# యువతకు సర్పంచ్ అండ.. రూ.42 వేల మైక్‌సెట్ బహూకరణ

● ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి స్ఫూర్తితో అందజేత



**చెన్నారావుపేట సెప్టెంబర్ 15 ప్రజావాణి** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని సర్పంచ్ విక్రమ్ నిలబెట్టుకున్నారు. చెన్నారావుపేట మండలం పదహారు చింతల తండా గ్రామపంచాయతీ పరిధిలోని నక్కలగుట్ట తండా యువతకు వినాయక చవితి సందర్భంగా రూ. 42 వేల విలువైన మైక్‌సెట్‌ను మంగళవారం బహూకరించారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి స్ఫూర్తితో యువతకు అండగా నిలుస్తూ ఈ మైక్‌సెట్‌ను అందించినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ సందర్భంగా విక్రమ్ మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ ఎన్నికల సమయంలో నక్కలగుట్ట తండ యువతకు ఇచ్చిన హామీ మేరకు మైక్‌సెట్‌ను అందజేసినట్లు చెప్పారు. ప్రజాసేవలో ముందుండాలనే స్ఫూర్తిని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నుంచి పొందుతున్నానన్నారు. గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి అవసరాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తానని పేర్కొన్నారు. మైక్‌సెట్ అందజేసిన సర్పంచ్ విక్రమ్‌కు నక్కలగుట్ట తండ యువకులు, గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రమేశ్, మాజీ సర్పంచ్ గణేష్, కేశ్య, జెత్య నాయక్, కిషన్, శంకర్, శ్రీను, రాజు, బద్రు, చందు, యువకులు, మహిళలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# అధునాతన వైద్య సేవల్లో పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి మరో మైలురాయి

● మూడు క్లిష్ట కేసులకు విజయవంతంగా శస్త్రచికిత్సలు

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, సెప్టెంబర్ 15** పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో అధునాతన వైద్య సేవలు అందుబాటులోకి రావడంతో క్లిష్టమైన ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న రోగులకు మెరుగైన వైద్యం లభిస్తోంది. ఇందులో భాగంగా తాజాగా మూడు క్లిష్ట కేసులకు విజయవంతంగా శస్త్రచికిత్సలు నిర్వహించినట్లు జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్ తెలిపారు.

మోకాలి ఇన్ఫెక్షన్‌కు చర్మ మార్పిడి

మంథని మండలం గాజులపల్లి గ్రామానికి చెందిన 75 ఏళ్ల వ్యక్తి ఎడమ మోకాలిలో తీవ్రమైన ఇన్ఫెక్షన్‌తో నెల రోజులుగా బాధపడుతూ పలు ఆసుపత్రులను సంప్రదించినప్పటికీ ఫలితం లేకపోవడంతో పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిని ఆశ్రయించారు. వైద్యులు పరీక్షలు నిర్వహించిన అనంతరం శస్త్రచికిత్స ద్వారా మోకాలిలో పేరుకుపోయిన చీమును తొలగించారు. అనంతరం ఇన్ఫెక్షన్ పూర్తిగా తగ్గే వరకు వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందించారు.

గాయం ఆరోగ్యకరమైన స్థితికి చేరుకున్న తరువాత కుడి తొడ భాగం నుంచి చర్మాన్ని సేకరించి ఎడమ మోకాలి ప్రాంతంలో చర్మ మార్పిడి (స్కిన్ గ్రాఫ్టింగ్) శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. దీంతో గాయం త్వరగా మానేందుకు, రోగి పునరావాసానికి మార్గం సుగమమైంది.

కాలేయంలోని చీముకు జిల్లాలో తొలిసారిగా అధునాతన చికిత్స

శివపల్లి గ్రామానికి చెందిన 50 ఏళ్ల వ్యక్తి జ్వరం, వాంతులు, కళ్ల పచ్చబడటం, కడుపునొప్పి వంటి సమస్యలతో జిల్లా ఆసుపత్రికి



వచ్చారు. వైద్య పరీక్షల్లో కాలేయంలో చీము ఏర్పడినట్లు గుర్తించారు. రోగి పరిస్థితిని పరిశీలించిన వైద్యులు శస్త్రచికిత్స అవసరం లేకుండా అల్ట్రాసౌండ్ గైడెడ్ పైటెయిల్ క్యాథెటరైజేషన్ (అల్ట్రాసౌండ్ గైడడ్ ఫిగటైల్ కాతేతెరిసాషన్ ) విధానం ద్వారా కాలేయంలోని చీమును తొలగించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో జిల్లాలోనే తొలిసారిగా ఈ అధునాతన విధానాన్ని విజయవంతంగా నిర్వహించి, కాలేయంలోని చీమును తొలగించారు. ఈ చికిత్స ద్వారా రోగికి శస్త్రచికిత్స లేకుండానే ఉపశమనం కల్పించారు.

డయాబెటిస్ కారణంగా దెబ్బతిన్న కాలి బొటనవేలికి చికిత్స

కనగర్తి గ్రామానికి చెందిన 75 ఏళ్ల వ్యక్తి డయాబెటిస్ కారణంగా కాలి బొటనవేలు తీవ్రంగా దెబ్బతిని, కణజాలం చెడిపోవడంతో జిల్లా ఆసుపత్రికి వచ్చారు. వైద్యుల పరిశీలన అనంతరం ఇన్ఫెక్షన్‌కు గురైన కణజాలాన్ని తొలగించడంతో పాటు, ఇన్ఫెక్షన్ సోకిన మొదటి మెటాటార్సల్ ఎముకను (1స్ట్ మీటటార్సల్ ) విజయవంతంగా తొలగించారు.

వైద్య బృందానికి సూపరింటెండెంట్ అభినందనలు

ఈ మూడు క్లిష్టమైన శస్త్రచికిత్సలను ప్లాస్టిక్ సర్జన్ డా. అశోక్ రెడ్డి, ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్ డా. మొయినుద్దీన్, ఆర్థోపెడిక్ సర్జన్లు డా. కుమార్ గౌడ్, డా. శ్రీనివాస్ రెడ్డి, డా. మేఘన, డా. వినయ్, జనరల్ సర్జన్లు డా. సాయి ప్రసాద్, డా. రాము, అనస్థీషియా వైద్యులు డా. చంద్రశేఖర్, డా. రామ్‌తో పాటు నర్సింగ్, ఆపరేషన్ థియేటర్ సిబ్బంది సమన్వయంతో నిర్వహించారు. విజయవంతంగా శస్త్రచికిత్సలు నిర్వహించిన వైద్య బృందాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్ అభినందించారు.

ఈ సందర్భంగా డా. కె. శ్రీధర్ మాట్లాడుతూ జిల్లా ఆసుపత్రి పెద్దపల్లిలో లాపరోస్కోపిక్ సర్జరీలు, లేజర్ చికిత్సలు, ఫిస్టులా చికిత్సలు, యూరాలజీ శస్త్రచికిత్సలు, ఆర్థ్రోస్కోపీ, క్యాటరాక్ట్ సర్జరీలు, రూట్ కెనాల్ చికిత్సలు, ఇంటర్వెన్షనల్ రేడియాలజీ వంటి అనేక అధునాతన వైద్య సేవలు ప్రజలకు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

# వాగ్దేవి కాన్సెప్ట్ స్కూల్లో ఘనంగా ఇంజనీర్స్ డే..



**ప్రజావాణి,ఇనుగుర్తి:** భారతరత్న,ప్రముఖ ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి పురస్కరించుకొని ఇనుగుర్తి మండల కేంద్రంలోని వాగ్దేవి కాన్సెప్ట్ స్కూల్ లో మంగళవారం ఇంజనీర్స్ డే ఘనంగా నిర్వహించారు. విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిన్నాలకట్టయ్య యాదవ్ విద్యార్థులకు ఉద్బోధిస్తూ విశ్వేశ్వరయ్య తెలుగు రాష్ట్రానికి చెందిన గొప్ప ఇంజనీర్ అని తెలిపారు. 1908 సంవత్సరంలో మూసి నది వరద పోటెత్తడంతో హైదరాబాదును ఆయన సృజనాత్మకతతో పటిష్టమైన రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసి రక్షించారన్నారు. విశాఖ పట్నంలోని పోర్టు సముద్ర నీటి కోతకు గురి కాకుండా సమర్థవంతమైన అద్భుతమైన ఇంజనీరింగ్ పద్ధతులను అమలు చేసి కాపాడారని తెలిపారు. ఆయనను నాటి బ్రిటిష్ ప్రభుత్వం సర్ బిరుదుతో సత్కరించగా,భారత ప్రభుత్వం భారతరత్నతో గౌరవించిందని చెప్పారు.ప్రపంచ దేశాలు ఆయనను కీర్తించాయని వివరించారు.విశ్వేశ్వరయ్య ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునిలు శిరీష, అప్సర నవ్య, షాహిన్, శ్రీలత మరియు స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జున ప్రభుత్వ కళాశాల విద్యార్థుల సత్తా మరియు సౌత్ జోన్ పోటీలకు ఎంపిక



**నల్గొండ జిల్లా ప్రతినిధి ప్రజావాణి** నాగార్జున ప్రభుత్వ కళాశాల విద్యార్థులు బ్యాడ్మింటన్ విభాగంలో మొదటి బహుమతిని గెలుచుకోవడం జరిగింది . మహాత్మా గాంధీ యూనివర్సిటీ నిర్వహించినటువంటి ఇంటర్ కాలేజీ టోర్నమెంట్లలో ఎన్జీ కళాశాల విద్యార్థులు సత్తా చాటి బహుమతిని గెలుచుకోవడం జరిగింది. ఈ జట్టులో కే దిలీప్ కుమార్ బి ఏ తృతీయ సంవత్సరం కే శివాజీ బి ఏ తృతీయ సంవత్సరం కే భార్గవానంద్ బిఎస్సి తృతీయ శ్రీకర్ బయోటెక్నాలజీ ఫైనల్ ఇయర్ మహమ్మద్ మాస్ బీకాం ప్రథమ సంవత్సరం లు జట్టుకు ప్రాతినిధ్యం వహించారు ఈ జట్టులో అత్యంత ప్రతిభ కనబరిచిన ఇద్దరు క్రీడాకారులు శ్రీకర్ బయోటెక్నాలజీ ఫైనల్ ఇయర్ విద్యార్థి మరియు మహమ్మద్ మాస్ బీకాం ప్రథమ సంవత్సరం ఈ ఇద్దరు విద్యార్థులు మహాత్మా గాంధీ యూనివర్సిటీ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారు. త్వరలో కర్ణాటక రాష్ట్రంలోని బళ్ళారి లో జరిగే ఇంటర్ యూనివర్సిటీ సౌత్ జోన్ పోటీలలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సముద్రాల ఉపేందర్ మరియు కళాశాల ఇన్చార్జి ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ అదే మల్లేశం విద్యార్థులను అభినందించారు.

# తిరుమలగిరిలో సిసి రోడ్డు పనులు నత్తనడకన - తీవ్ర ఇబ్బందులు పడుతున్న గ్రామ ప్రజలు!

● ఒకవైపే రోడ్డు పోసి మూడు రోజులుగా అదృశ్యమైన కాంట్రాక్టర్ - పట్టించుకోని అధికారులు

**రేగొండ మండలం , సెప్టెంబర్ 15 (ప్రజావాణి):** రేగొండ మండలం తిరుమలగిరి గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణ పనులు నత్తనడకన సాగుతుండడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలోని ప్రధాన రహదారిలో గత వారం సిసి రోడ్డు పనులు ప్రారంభించారు. అయితే రోడ్డును ఒకవైపు మాత్రమే పోసి, రెండోవైపు మట్టిని తవ్వి అలాగే వదిలేశారు. గత మూడు రోజులుగా కాంట్రాక్టర్, సిబ్బంది ఎవరూ పనుల దగ్గరకు రావడం లేదు.

ప్రధాన రహదారి బంద్ – ప్రజలకు నరకం:

తిరుమలగిరి గ్రామానికి ఇదే ప్రధాన రహదారి కావడంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.

- పాఠశాలకు వెళ్లే చిన్నారులు బురదలో నడుస్తూ వెళ్తున్నారు.
- రైతులు ట్రాక్టర్లు, పంట ఉత్పత్తులను తీసుకెళ్లలేకపోతున్నారు.
- ద్విచక్ర వాహనదారులు జారిపడి గాయాలపాలవుతున్నారు.
- వృద్ధులు, మహిళలు బయటకు రావాలంటే భయపడుతున్నారు.
- అత్యవసర సమయంలో 108 అంబులెన్స్, ఆటోలు కూడా



గ్రామంలోకి రాలేని పరిస్థితి నెలకొంది.

వర్షాకాలం నేపథ్యంలో తవ్విన మట్టి బురదగా మారి, ఇంకా ప్రమాదకరంగా తయారైంది. రోడ్డు వేస్తారని సంతోషించాం. కానీ ఒకవైపు పోసి ఇంకోవైపు తవ్వి వదిలేసి మూడు రోజులైంది. కాంట్రాక్టర్ ఫోన్ ఎత్తడం లేదు. పంచాయతీ కార్యదర్శిని అడిగితే 'మాకు సంబంధం లేదు' అంటున్నారు. పిల్లలు స్కూల్ కి వెళ్లాలన్నా, రైతులు పొలాలకు వెళ్లాలన్నా నరకం చూస్తున్నాం. ఇది అభివృద్ధా? అవస్థలా?" అని తిరుమలగిరి గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

సాధారణంగా సిసి రోడ్డు పనులు చేపట్టేటప్పుడు ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఒకవైపు పూర్తయ్యాక రెండోవైపు చేపట్టాలి. కానీ ఇక్కడ నిబంధనలకు విరుద్ధంగా మొత్తం రోడ్డును తవ్వి, సగం పనులు చేసి వదిలేశారు. దీనిని పర్యవేక్షించాల్సిన ఇంజనీరింగ్ అధికారులు, పంచాయతీ సిబ్బంది పట్టించుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తక్షణమే స్పందించి తిరుమలగిరి సిసి రోడ్డు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, లేని పక్షంలో జిల్లా కలెక్టర్ కు, ఎంపీడీఓ కు ఫిర్యాదు చేస్తామని గ్రామస్థులు హెచ్చరిస్తున్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా తాత్కాలిక రహదారి ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# అంగన్వాడి టీచర్ల ఎంపికలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలు.



**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** మంథనిలో జరిగిన అంగన్వాడి టీచర్ల ఎంపికలో అవకతవకలు జరిగాయని పలువురు అభ్యర్థులు ఆరోపిస్తున్నారు అర్హతలు మెరిట్ ఆధారంగా పారదర్శకంగా ఎంపిక చేయాల్సి ఉండాలా నిబంధనలకు విరుద్ధంగా ఎంపికలు జరిగాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఎంపిక ప్రక్రియపై సమగ్ర విచారణ చేపట్టి అర్హులైన అభ్యర్థులకు న్యాయం చేయాలని అధికారులను కోరుతున్నారు ఎంపికలో జరిగినటువంటి ఆరోపణలు వస్తున్న అవకతవకలపై అధికారులు స్పందించి వాస్తవాలను వెల్లడించాలని అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. అంగన్వాడి ఎంపిక విషయంలో మంతిని సిడిపిఓ పుష్పలతను వివరణ అడగగా .. అలాంటివి ఏం జరగలేదని ఇంటర్మీడియట్ మెరిట్ ఆధారంగా వికలాంగులకు ఒంటరి మహిళలకు అర్హతలను బట్టి కమిటీ తీర్మానం చేసిందని ఇట్టి కమిటీలో మంథని ఆర్డిఓ సురేష్ మంతని మునిసిపల్ కమిషనర్ మనోహర్ రామగుండం సిడిపిఓ అలేఖ్య వీరి ఆధ్వర్యంలో పారదర్శకంగా ఎంపికలు జరిగాయని అన్నారు

# కళాకారుల బతుకులతో ఆటలాడుతున్న ప్రజాపాలన

● సాంస్కృతిక సారథిలో 1000 ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయాలి

● తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కోట వీరస్వామి

**గరిడేపల్లి, సెప్టెంబర్ 15 (ప్రజావాణి):** తెలంగాణ ఉద్యమంలో ఆటపాటలతో ప్రజలను చైతన్యపరిచి, రాష్ట్ర సాధన కోసం తమ జీవితాలను త్యాగం చేసిన కళాకారుల పట్ల ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కోట వీరస్వామి ఆరోపించారు. గరిడేపల్లి మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన కళాకారుల కార్యాచరణ సమావేశంలో పాల్గొన్న ఆయన అనంతరం విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ సాంస్కృతిక సారథిలో అర్హులైన కళాకారులకు ఉద్యోగాలు కల్పిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిందని, మేనిఫెస్టోలో సైతం ఈ అంశాన్ని పొందుపరిచిందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా హామీ అమలుకు నోటిఫికేషన్ విడుదల చేయకపోవడం దారుణమన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సాంస్కృతిక సారథిలో 550 మందికి ఉద్యోగాలు కల్పించినప్పటికీ, తెలంగాణ ఉద్యమంలో నిజంగా పాల్గొన్న అనేకమంది అర్హులైన కళాకారులకు అన్యాయం జరిగిందని అన్నారు. అప్పటి నుంచి



కళాకారులు తమకు న్యాయం చేయాలని ప్రభుత్వాలను కోరుతున్నా సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో గోసి, గొంగడి ధరించి గ్రామగ్రామాన తిరుగుతూ పోరుపాటలు పాడి ప్రజలను చైతన్యపరిచిన కళాకారుల సేవలను ప్రభుత్వాలు గుర్తించాలని డిమాండ్ చేశారు. కేవలం శాసనసభలో కళాకారులను ఆదుకుంటామని మాటలు చెప్పడం కాకుండా, వారి జీవితాల్లో వెలుగులు నింపే విధంగా తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వెంటనే తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర కమిటీ నాయకులతో చర్చలు జరిపి సాంస్కృతిక సారథిలో 1000 ఉద్యోగాల భర్తీ ప్రక్రియను ప్రారంభించి నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించకపోతే రాష్ట్రంలోని 33 జిల్లాల కళాకారులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ర్యాలీలు, రాస్తారోకోలు నిర్వహించడంతో పాటు చలో రవీంద్రభారతి--ముట్టడి కార్యక్రమం చేపడతామని స్పష్టం చేశారు.

"కాలయాపన వద్దు.. కళాకారుల ఉద్యోగాలు ముద్దు" అనే నినాదంతో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని కోట వీరస్వామి తెలిపారు. తెలంగాణ ఉద్యమాన్ని ఊపిరిగా చేసుకుని పోరాడిన కళాకారులను ప్రభుత్వం మోసం చేస్తే, పాటతోనే ప్రభుత్వానికి బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

# కూకట్‌పల్లిలో ఘనంగా వినాయక చవితి వేడుకలు

● భక్తబృందం పూజా కార్యక్రమంలో పాల్గొన్న అభిలాష్ రావు



**కూకట్పల్లి : (ప్రజావాణి) సెప్టెంబర్ 15** కూకట్‌పల్లి: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని కూకట్‌పల్లిలో వేడుకలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. కూకట్‌పల్లి వినాయక భక్తబృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో అభిలాష్ రావు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తబృందం సభ్యులు, స్థానికులు ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. పూజా కార్యక్రమానికి తనను ఆహ్వానించిన అర్చనపల్లి సూర్యారావుకు అభిలాష్ రావు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

ప్రజావాణి
తెలుగు డైలీ


# వినాయక చవితి సందర్భంగా జన్నారం మండలంలో రాత్రి వేళ ప్రత్యేక పోలీస్ పెట్రోలింగ్ చేపట్టాలి

● డీజేలు, అక్రమ బెల్ట్‌షాపులు, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా పెంచాలి -- గ్రామస్తుల విజ్ఞప్తి

**ప్రజావాణి -- ఖానాపూర్ నియోజకవర్గం జన్నారం మండలం, మంచిర్యాల జిల్లా:** వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా జన్నారం మండలంలోని వివిధ గ్రామపంచాయతీల పరిధిలో రాత్రి వేళల్లో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.
వినాయక మండపాల వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున, రాత్రి సమయంలో ప్రత్యేక పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించి ఎలాంటి గొడవలు, ఘర్షణలు, అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.
అదేవిధంగా, నిబంధనలకు విరుద్ధంగా డీజేలు వినియోగిస్తున్నట్లు లేదా అధిక శబ్దంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఫిర్యాదులు వచ్చిన సందర్భంలో, సంబంధిత నిబంధనల ప్రకారం పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.
జన్నారం పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సమయపాలన, పెట్రోలింగ్ నిర్వహణపై ఉన్న ఫిర్యాదులను ఉన్నతాధికారులు పరిశీలించాలని గ్రామస్తులు కోరుతున్నారు. అవసరమైతే ప్రస్తుత పెట్రోలింగ్ సిబ్బందిని మార్చి కొత్త సిబ్బందిని నియమించి, పెట్రోలింగ్ వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.
అలాగే, మండల పరిధిలో అక్రమంగా బెల్ట్‌షాపులు నిర్వహిస్తున్నట్లు సమాచారం ఉన్న ప్రాంతాలను గుర్తించి, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని చట్టప్రకారం తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.
గ్రామస్తుల ప్రధాన డిమాండ్లు

1. వినాయక చవితి సందర్భంగా రాత్రి వేళల్లో ప్రత్యేక పోలీస్ పెట్రోలింగ్ ఏర్పాటు చేయాలి.
2. వినాయక మండపాల వద్ద శాంతిభద్రతల కోసం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలి.
3. నిబంధనలకు విరుద్ధంగా డీజేలు వినియోగిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి.
4. రాత్రి వేళల్లో గొడవలు, ఘర్షణలు జరగకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలి.
5. జన్నారం పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ నిర్వహణపై వచ్చిన ఫిర్యాదులను ఉన్నతాధికారులు పరిశీలించాలి.
6. అవసరమైతే ప్రస్తుత పెట్రోలింగ్ సిబ్బందిని మార్చి కొత్త సిబ్బందిని నియమించాలి.
7. పెట్రోలింగ్ సిబ్బంది విధుల్లో సమయపాలన, విధి నిర్వహణను పర్యవేక్షించాలి.
8. మండలంలోని సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి రాత్రి వేళల్లో నిరంతర నిఘా కొనసాగించాలి.
9. అక్రమంగా నిర్వహిస్తున్నట్లు ఫిర్యాదులు ఉన్న బెల్ట్‌షాపులపై సంబంధిత శాఖల ద్వారా తనిఖీలు నిర్వహించాలి.
10. మొత్తం వ్యవహారంపై రామగుండం పోలీస్ కమిషనర్ సమక్షంలో సమీక్ష నిర్వహించి, జన్నారం మండలంలో శాంతిభద్రతలు మెరుగుపడేలా తగిన చర్యలు తీసుకోవాలి.

కావున రామగుండం పోలీస్ కమిషనర్ గారు ఈ అంశంపై ప్రత్యేకంగా దృష్టి సారించి, వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా అవసరమైన పోలీస్ బందోబస్తు, రాత్రి పెట్రోలింగ్ మరియు నిఘా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై కన్సిలియేషన్ భేటీ

● చట్టబద్ధ ప్రయోజనాలు కల్పించాల్సిందే
● అసిస్టెంట్ లేబర్ కమిషనర్ స్పష్టం

**జైపూర్, సెప్టెంబర్ 15, ప్రజావాణి:** సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ (ఎస్‌టీపీపీ)లోని కాంట్రాక్ట్ కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై అసిస్టెంట్ లేబర్ కమిషనర్ (సెంట్రల్) సమక్షంలో మంగళవారం కన్సిలియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ భేటీకి హెచ్‌ఎంఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్‌తో పాటు ఎస్‌టీపీపీ హెచ్‌ఎంఎస్ నాయకులు విక్రమ్, ప్రదీప్, సాయికృష్ణ మరియు వివిధ విభాగాల కాంట్రాక్ట్ కార్మికులు హాజరయ్యారు. సింగరేణి యాజమాన్యం తరపున డీజీఎం (పర్సనల్) రాజేశ్వరరావు పాల్గొన్నారు.
సమావేశంలో కాంట్రాక్ట్ కార్మికులకు చెల్లించాల్సిన లీవ్ వేజెస్, యాన్యువల్ లీవ్స్, పండుగ సెలవులు (పీహెచ్) మరియు మహిళా కార్మికులకు ప్రసూతి సెలవులు (మాతా శిశు సంక్షేమ లబ్ధి) అందించడంపై సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా రైల్వే కాంట్రాక్ట్ కార్మికులకు గడచిన నాలుగు నెలలుగా వేతనాలు నిలిచిపోవడంతో ఎదుర్కొంటున్న తీవ్ర ఇబ్బందులను హెచ్‌ఎంఎస్ ప్రతినిధులు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు.
దీనిపై స్పందించిన అసిస్టెంట్ లేబర్ కమిషనర్.. నిర్దేశిత గడువులోగా కార్మికులకు వేతనాలు చెల్లించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఒకవేళ కాంట్రాక్టర్ వేతనాలు చెల్లించడంలో విఫలమైతే, చట్ట నిబంధనల ప్రకారం 'ప్రిన్సిపల్ ఎంప్లాయర్'గా సింగరేణి యాజమాన్యమే ఆ బాధ్యత వహించాల్సి ఉంటుందని తేల్చి చెప్పారు. చట్ట ప్రకారం కార్మికులకు అందాల్సిన అన్ని రకాల చట్టబద్ధ ప్రయోజనాలను (స్టాట్యుటరీ బెనిఫిట్స్) తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు.
ఈ నెల 29న ఎస్‌టీపీపీలో రికార్డుల తనిఖీ
కాంట్రాక్టర్ల వద్ద పనిచేస్తున్న కార్మికులకు అందుతున్న ప్రయోజనాలకు సంబంధించిన అన్ని రకాల రిజిస్టర్లు, రికార్డులను సిద్ధంగా ఉంచాలని యాజమాన్యాన్ని కమిషనర్ ఆదేశించారు. ఈ నెల 29న తానే స్వయంగా ఎస్‌టీపీపీని సందర్శించి ఆయా రికార్డులను పరిశీలిస్తానని వెల్లడించారు. అనంతరం అదే రోజు ఉదయం 11:30 గంటలకు మరోసారి కన్సిలియేషన్ సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. కార్మికుల హక్కుల అమలులో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు.కాంట్రాక్ట్ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కారమయ్యే వరకు హెచ్‌ఎంఎస్ యూనియన్ తరపున పోరాటం కొనసాగిస్తామని ఈ సందర్భంగా సంఘ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ తెలిపారు.

# కాప్రా ప్రెస్ క్లబ్ వినాయక పూజలో పాల్గొన్న

● ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 15 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** వినాయక చవితి వేడుకలు ప్రజల్లో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించాలి ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర కీలకం
ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న వినాయక చవితి వేడుకల్లో భాగంగా మంగళవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కాప్రా ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన ప్రత్యేక వినాయక పూజా కార్యక్రమంలో పాల్గొని, శ్రీ విఘ్నేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో శాంతి, సంతోషం, ఐశ్వర్యం, సౌభాగ్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.
వినాయక చవితి కేవలం ఆధ్యాత్మిక పండుగ మాత్రమే కాదని, సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఐక్యత, సోదరభావం, సామాజిక సామరస్యాన్ని పెంపొందించే గొప్ప పండుగ అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.
ఇలాంటి పండుగలు సమాజంలో సత్ప్రవర్తన, మంచి ఆలోచనలను పెంపొందించడంతో పాటు ప్రజలంతా ఐక్యంగా సమాజ శ్రేయస్సు కోసం పనిచేసే స్ఫూర్తిని కలిగిస్తాయి అని బండారి లక్ష్మారెడ్డి అన్నారు.
శ్రీ గణేశుడు జ్ఞానం, విజ్ఞానం, వివేకం, విజయానికి ప్రతీక అని, వినాయకుని ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితంలో విజయాలు చేకూరాలని ఆకాంక్షించారు. ప్రజలంతా భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో వినాయక నవరాత్రి ఉత్సవాలను నిర్వహించుకోవాలని ఆయన సూచించారు.
ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర కీలకం ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జర్నలిస్టుల సేవలను ప్రత్యేకంగా అభినందించారు. ప్రజాస్వామ్యంలో మీడియా, జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. జర్నలిస్టులు సమాజానికి అద్దం లాంటివారు. ప్రజల సమస్యలను, స్థానిక సమస్యలను, సామాన్యులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకువచ్చి ప్రభుత్వాలు, అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో వారి పాత్ర ఎంతో కీలకం అని ఎమ్మెల్యే అన్నారు.
బాధ్యతాయుతమైన, నిష్పక్షపాతమైన జర్నలిజం ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు. స్థానిక ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ప్రజలు--ప్రభుత్వ యంత్రాంగం మధ్య సమన్వయం, చర్చలకు మీడియా వారధిగా నిలుస్తుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ప్రెస్ సోదరులు BRS పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మంచాల హరిహర మహాక్షేత్రంలో ఆల్ ఫ్రెండ్స్ యూత్ ఇంచార్జ్

● జక్క చంద్రశేఖర్ ఘనంగా ప్రత్యేక పూజలు
● కులమత, రాజకీయ భేదాలకు అతీతంగా భక్తుల భాగస్వామ్యం



**మంచాల, సెప్టెంబర్ 16 (ప్రజావాణి):** మంచాల గ్రామంలోని హరిహర మహాక్షేత్రంలో ఆల్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ఠాపనను పురస్కరించుకుని రెండవ రోజు. ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.కులమత, రాజకీయ భేదాలకు అతీతంగా నిర్వహించిన ఈ పూజా కార్యక్రమాల్లో స్థానిక ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహానికి పంచామృత అభిషేకం, ప్రత్యేక అలంకరణ, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలను వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆల్ ఫ్రెండ్స్ యూత్ ఇంచార్జ్ జక్క చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో పాటు ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఐకమత్యంతో జీవించాలని స్వామివారిని ప్రార్థించారు.
విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమాలు భక్తి వాతావరణంలో కొనసాగాయి. ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. కార్యక్రమంలో ఆల్ ఫ్రెండ్స్ యూత్ కమిటీ సభ్యులు, స్థానిక ప్రముఖులు, యువత, భక్తులు పాల్గొని పూజా కార్యక్రమాలను విజయవంతం చేశారు.సామాజిక ఐక్యతకు ప్రాధాన్యమిస్తూ కులమత, రాజకీయ భేదాలు లేకుండా అందరినీ కలుపుకుని కార్యక్రమాన్ని నిర్వహించిన. ఆల్ ఫ్రెండ్స్ యూత్. అధ్యక్షుడు. ఓ శేఖర్ గౌడ్. ప్రధాన కార్యదర్శి. సుఖేష్ రెడ్డి. అజయ్.జయ రామ్ రెడ్డి.రావుల లింగం. రాజారామ్. యూత్ సభ్యులు. పాల్గొని జక్క చంద్రశేఖర్‌ను పలువురు అభినందించారు.

# ఉత్తమ ఉపాధ్యాయుడు పింగిలి శ్రీనివాస్ కు ఘన సన్మానం



**గూడూరు మండల ప్రతినిధి:- సెప్టెంబర్ 15. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా, అజ్ఞానమనే చీకటిని పారద్రోలి, జ్ఞానపు వెలుగులు నింపే దీపం గురువు! అక్షరాలు దిద్దించి, ఆశలు రేకెత్తించి, భవిష్యత్తు కు బాటలు వేసే శిల్పి గురువు! చేతికి కలం ఇచ్చి, గమ్యాన్ని చూపించి, తప్పులను మందలించి, ఒప్పులను నేర్పి, తన సర్వస్వాన్ని విద్యార్థుల కోసం ధారపోసి, సమాజ నిర్మాణానికి ప్రాణం పోసేవాడే ఉత్తమ గురువు! ఈ కోవకు చెందిన వారే! గూడూరు అరవింద విద్యాలయం కరస్పాండెంట్ పింగిలి శ్రీనివాస్ "మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా" ఎంపికయ్యారు. శ్రీనివాస్‌కు ఈ గౌరవం లభించడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్నేహితులు, జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు. మంచి ప్రవర్తన ఒక వ్యక్తికి సమాజం లో గౌరవాన్ని ఇస్తుంది. ఇతరులను ప్రేమగా, గౌరవంగా చూసుకునే వ్యక్తులు ప్రతిచోటా ఇష్టపడతారు. మర్యాద పూర్వకమైన, సౌమ్యమైన వ్యక్తి క్లిష్ట పరిస్థితుల్లో కూడా ప్రజల మద్దతు పొందుతాడు. కాబట్టి, విజయం సాధించడానికి ఎల్లప్పుడూ మంచి ప్రవర్తన కలిగి ఉండటం చాలా ముఖ్యం. మంచి లక్షణాలు కలిగిన ఆచార్యుడు పింగిలి శ్రీనివాస్ మండల స్థాయిలో ఉత్తమ ప్రిన్సిపాల్ గా ఎంపికై, మంగళవారం రోజున గూడూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమం లో, గూడూరు గ్రామపంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్, మండల విద్యాశాఖ అధికారి ఆడెపు సుజాత, ఎస్టిఓ. మహమ్మద్ రఫీ, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ కు పలువురు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# సెప్టెంబర్ 17 వ తేదీని తెలంగాణ విమోచన దినోత్సవంగా జరపాలి



**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** ఈరోజుతెలంగాణ రాష్ట్ర బిజెపి శాఖ పిలుపుమేరకు మంథని మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తెలంగాణ సప్త సంకల్పాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వినతి పత్రం తాసిల్దార్ కు సమర్పించడం జరిగింది. గత టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరుపుతామని నమ్మబలికి తెలంగాణ ప్రజానీకాన్ని మోసగించి ప్రతి సంవత్సరం విస్మరించడం జరిగింది దానికి గాను భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం దృష్టికి తెలంగాణ సప్త సంకల్పాలను తీసుకురావడం జరిగింది సెప్టెంబర్ 17న అధికార తెలంగాణ విమోచన దినోత్సవం ప్రతి సంవత్సరం జరపాలి ...సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టాచ్యూ ఆఫ్ లిబరేషన్ తెలంగాణ హైదరాబాద్ విమోచనలో కీలక పాత్ర పోషించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ భారీ స్టాచ్యూ ఆఫ్ లిబరేషన్ తెలంగాణ నిర్మించాలి ....హైదరాబాద్ తెలంగాణ విమోచన మ్యూజియం అంతర్జాతీయ ప్రమాణాలతో హైదరాబాద్ కేంద్రాల్లో ఏర్పాటు చేయాలి ....ప్రతి జిల్లా కేంద్రంలో తెలంగాణ విమోచన స్ఫూర్తి కేంద్రం ఏర్పాటు చేయాలి అమరవీరుల చరిత్రను స్థానిక వీరుల చరిత్రను జరిగిన పోరాటాలను నమోదు చేసి భవితరాలకు అందించాలి ....పాఠ్యపుస్తకాల్లో తెలంగాణ విమోచన చరిత్ర అజ్ఞాతవీరుల అధికారిక జాబితా నిజాం నిరంకుశ పాలన రజాకారుల దురాగతాలు జమీందారీ జాకిర్దారి దోపిడి ప్రజా పోరాటం ఆపరేషన్ పోలో చరిత్రను పాఠశాల కళాశాల పాఠ్య పుస్తకాల్లో చేర్చాలి ....రజాకార్ల దురాగతాలకు గురైన గ్రామాల్లో విమోచన స్మారక స్థూపాలు ఏర్పాటు చేయాలి ....తెలంగాణ విమోచన పర్యాటక సర్క్యూట్ అభివృద్ధి చేయాలి ఈ సప్త సంకల్పాలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు మండల పరిధిలో సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించేం దుకు తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మంథని పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్ జిల్లా కౌన్సిల్ సభ్యులు బోగోజుశ్రీనివాస్ గారు పట్టణ మాజీ అధ్యక్షులు బూడిద తిరుపతి గారు సీనియర్ నాయకులు రాపర్తి సంతోష్ నారమల్ల కృష్ణ గారు పట్టణ ప్రధాన కార్యదర్శి సామల అశోక్ గారు మరియు ఎడ్ల సాగర్ గారు ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు గుడ్ల గురువేశ్ గారు తదితరులు పాల్గొనడం జరిగింది

# గణపతి నవరాత్రి ఉత్సవాల్లో డీజే ల వినియోగంపై నిషేధం

● ముందు జాగ్రత్తగా డీజే ఆపరేటర్లపై బైండోవర్ కేసులు



**మన ప్రజావాణి మందమర్రి:- సెప్టెంబర్ 15** గణపతి నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన ఊరేగింపులను శాంతియుత వాతావరణంలో, ప్రశాంతంగా నిర్వహించాలనే లక్ష్యంతో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో డీజే ల వినియోగంపై నిషేధం విధించడం జరిగిందని పట్టణ ఎస్ఐ గోపతి నరేష్ తెలిపారు. మంగళవారం పట్టణ పోలీస్ స్టేషన్లో స్థానిక డీజే, సౌండ్ సిస్టం ఆపరేటర్లతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాల వేళ శబ్ద కాలుష్యం కాకుండా చూడటం, ప్రజలకు, ముఖ్యంగా వృద్ధులు, విద్యార్థులు, రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండటం పోలీస్ శాఖ ముఖ్య ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. గణపతి ఉత్సవాల్లో, నిమజ్జన ఊరేగింపులలో డిజే శబ్ద వ్యవస్థల వినియోగాన్ని పూర్తిగా నిషేధించడం జరిగిందని తెలిపారు. గణపతి ఉత్సవమూర్తుల స్థాపన నుండి నిమజ్జనం వరకు ఎక్కడా డిజే లను ఉపయోగించకూడదని స్పష్టం చేశారు. నిబంధనలను అతిక్రమించి డిజే లను ఉపయోగిస్తే, సదరు సౌండ్ సిస్టమ్ పరికరాలను సీజ్ చేయడమే కాకుండా,మండపాల నిర్వాహకులు,డిజే, సౌండ్ సిస్టం ఆపరేటర్లపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.భక్తులు, గణేష్ మండలి సభ్యులు పోలీసు శాఖకు సహకరించి, పండుగను భక్తిశ్రద్ధలతో, ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. అనంతరం ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా, డిజే, సౌండ్ సిస్టమ్ ఆపరేటర్లను భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బిఎన్ఎస్ఎస్) కింద తగిన నివారణ చట్టాల ప్రకారం మండల తహశీల్దార్ ఎదుట ప్రవేశపెట్టి, ఫార్మల్ బైండ్-ఓవర్ ప్రక్రియను పూర్తి చేశారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, డిజే, సౌండ్ సిస్టం ఆపరేటర్లు పాల్గొన్నారు.

# హిందువులు ఐక్యంగా ఉన్నంత వరకే రక్షణ, లేనిచో అస్తిత్వానికే ప్రమాదం

● భవిష్యత్తు తరాల రక్షణ, ధర్మ పరిరక్షణ కోసమే కలిసి నడుస్తున్నాం గిరిప్రదక్షిణలో భక్తుల మనోగతం



**రాయికల్; సెప్టెంబర్ 15(ప్రజావాణి)** రాయికల్ మండలంలోని భూపతిపూర్ నక్కలగుట్టపై స్వయంభుగా వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారు అవతరించిన స్వాతి నక్షత్రం రోజున ప్రతినెలా గిరిప్రదక్షిణ నిర్వహిస్తున్న నేపథ్యంలో, మంగళవారం స్వాతి నక్షత్రం కావడంతో గిరిప్రదక్షిణ వ్యవస్థాపక గురుస్వామి గోనె రాములు ఆధ్వర్యంలో భక్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా గిరిప్రదక్షిణ నిర్వహించారు.గ్రామ సర్పంచ్ గుర్రం భావన మహేందర్ గౌడ్ గిరిప్రదక్షిణను ప్రారంభించి స్వయంగా గిరిప్రదక్షిణ చేశారు.ఈ సందర్భంగా గురుస్వామి,భక్తులు మాట్లాడుతూ హిందువులు తమ భవిష్యత్తు తరాల రక్షణ కోసమే ఐక్యంగా కలిసి నడుస్తున్నారని,హిందువులు కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా ఉంటేనే సంపూర్ణ రక్షణతో పాటు అస్తిత్వాన్ని కాపాడుకోవచ్చని అన్నారు. దీనివల్ల ధర్మానికి, దేశానికి, భవిష్యత్తు తరాలకు మేలు కలుగుతుందని పేర్కొన్నారు. సనాతన ధర్మంలో "లోకా సమస్తా సుఖినోభవంతు, సర్వేజనా సుఖినోభవంతు, స్వీయ ఆరాధన సర్వ ఆదరణ" అనే ఆచరణ కనిపిస్తుందని తెలిపారు.అర్చకులు మాట్లాడుతూ, శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి కృప భక్తులపై ఎల్లప్పుడూ ఉండి, వారిలో దేశరక్షణతో పాటు సనాతన ధర్మ పరిరక్షణ భావన కలగాలని కోరారు. గిరిప్రదక్షిణ, పాదయాత్రల వలన ఆధ్యాత్మిక భావన పెరగడంతో పాటు, స్వామివారి అనుగ్రహంతో సకల సత్సంకల్పాలు నెరవేరుతాయని, ఆరోగ్యపరంగా కూడా ఎంతో శ్రేయోదాయకమని అన్నారు.ఈ కార్యక్రమంలో అర్చకులు వెంకటకృష్ణ, వెంకటరమణ,ప్రెస్ క్లబ్ బాధ్యులు మామిడిపెల్లి లక్ష్మణ్, ఆర్యూపీపీ జిల్లా అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, నాయకులు జక్కుల సాగర్, క్యాతం రాజారెడ్డి, నారాయణ, మల్లయ్య, నర్సారెడ్డి, అనిల్, సంతోష్, శ్రీనివాస్, వెంకటాద్రి, అశోక్, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మారం గ్రామపంచాయతీలో పారిశుద్ధ్యం, వీధిదీపాలు, పంచాయతీ నిర్వహణపై సమగ్ర విచారణ చేపట్టాలి

**ప్రజావాణి -- ఖానాపూర్ నియోజకవర్గం**గ్రామంలో ఏళ్ల తరబడి పేరుకుపోయిన చెత్తాచెదారం తొలగించాలి -- పంచాయతీ రికార్డులను ప్రజల ముందు ఉంచాలి

మంచిర్యాల జిల్లా -- జన్నారం మండలం -- ధర్మారం గ్రామం: ధర్మారం గ్రామపంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ, చెత్తాచెదారం తొలగింపు, గడ్డి తొలగింపు, వీధిదీపాల నిర్వహణ తదితర ప్రజా సమస్యలపై గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని రోడ్లపై, పలు ప్రాంతాల్లో చెత్తాచెదారం పేరుకుపోయి ఉన్నప్పటికీ, వాటిని సకాలంలో తొలగించడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.కొన్ని ప్రాంతాల్లో చాలా కాలంగా పేరుకుపోయిన చెత్తను కూడా తొలగించకపోవడంతో దుర్వాసన, దోమల బెడద మరియు పారిశుద్ధ్య సమస్యలు ఏర్పడుతున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. గ్రామపంచాయతీ పరిధిలో గడ్డి, పిచ్చి మొక్కలు తొలగించడంలో కూడా నిర్లక్ష్యం జరుగుతోందని వారు ఆరోపిస్తున్నారు.

అదేవిధంగా ధర్మారం గ్రామంలో ఏర్పాటు చేసిన వీధిదీపాలు సక్రమంగా పనిచేయడం లేదని, రాత్రి సమయాల్లో కొన్ని ప్రాంతాలు చీకటిలో ఉంటున్నాయని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించాల్సిన గ్రామపంచాయతీ అధికారులు సమస్యలపై తక్షణమే స్పందించాలని వారు కోరుతున్నారు.

ఇప్పటికే సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ సమస్యలకు పూర్తిస్థాయిలో పరిష్కారం లభించలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామపంచాయతీ నిర్వహణలో ప్రభుత్వ నిబంధనలు పాటిస్తున్నారా లేదా అనే అంశంపై ఉన్నతాధికారులు సమగ్రంగా తనిఖీ చేయాలని కోరుతున్నారు.

గ్రామస్తుల ప్రధాన డిమాండ్లు

1. ధర్మారం గ్రామపంచాయతీలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తక్షణమే పూర్తిగా తొలగించాలి.
2. రోడ్లపై, కాలనీల్లో ఉన్న చెత్తను సకాలంలో సేకరించేలా ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలి.
3. గ్రామంలోని గడ్డి, పిచ్చి మొక్కలు మరియు అపరిశుభ్ర ప్రాంతాలను పూర్తిగా శుభ్రం చేయాలి.
4. పనిచేయని వీధిదీపాలను వెంటనే మరమ్మతు చేసి, అన్ని ప్రాంతాల్లో రాత్రివేళ వెలుతురు ఉండేలా చర్యలు తీసుకోవాలి.





5. గతంలో పారిశుద్ధ్యం, చెత్త తొలగింపు మరియు వీధిదీపాల నిర్వహణ కోసం ఖర్చు చేసిన పంచాయతీ నిధుల వివరాలను పరిశీలించాలి.
6. సంబంధిత పంచాయతీ కార్యదర్శి విధులు, నిర్వహణ రికార్డులు, పనుల వివరాలు మరియు ఖర్చులపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టాలి.
7. సర్పంచ్ మరియు పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో జరిగిన పనులు, చెల్లింపులు, బిల్లులు, వౌచర్లు, తీర్మానాలు మరియు సంబంధిత రికార్డులను పూర్తిగా తనిఖీ చేయాలి.
8. గ్రామపంచాయతీకి సంబంధించిన రికార్డులను నిబంధనల ప్రకారం ప్రజలకు అందుబాటులో ఉంచి, పారదర్శకతను కల్పించాలి.
9. విచారణలో అక్రమాలు లేదా నిధుల దుర్వినియోగం నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టపరమైన మరియు శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి.
10. జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి ధర్మారం గ్రామపంచాయతీపై సమగ్ర విచారణకు ఆదేశించి, ప్రజా సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలి.

ధర్మారం గ్రామపంచాయతీలో ప్రజా సమస్యలు మరియు పంచాయతీ నిర్వహణకు సంబంధించిన అంశాలపై పారదర్శకమైన విచారణ జరిపి, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని గ్రామస్తులు కోరుతున్నారు. విచారణ పూర్తయ్యే వరకు సంబంధిత రికార్డులను భద్రపరచి, అవసరమైన పత్రాలను అధికారులు పరిశీలించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

జిల్లా కలెక్టర్, మంచిర్యాల జిల్లా వారు ఈ విషయంపై తక్షణమే స్పందించి, సంబంధిత మండల మరియు పంచాయతీ స్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేసి ధర్మారం గ్రామ ప్రజల సమస్యలకు న్యాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణ చదివి ఉన్నతస్థాయికి ఎదగాలి

- రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి
- షేర్ ద విజన్ ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు, క్రీడా సామాగ్రి అందజేత

**మన ప్రజావాణి మంచిర్యాల జిల్లా: సెప్టెంబర్ 15** విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ఆకాంక్షించారు. జిల్లాలోని రామకృష్ణా పూర్ పట్టణంలో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు షేర్ ద విజన్ ఖమ్మం సంస్థ ప్రతినిధి పి నారాయణ అందజేసిన వాటర్ బాటిల్, నోట్ పుస్తకాలు, క్రీడా సామాగ్రి లతో కూడిన కిట్లను మంగళవారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ మురళి కృష్ణ, కౌన్సిలర్లు, షేర్ ద విజన్ సంస్థ సభ్యులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వివేక్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కిట్లు అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో రూఫింగ్ పనుల కొరకు 30 లక్షల రూపాయల డిఎంఎఫ్టి నిధులు మంజూరు చేయడం జరిగిందని, విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రమైన త్రాగునీటి కొరకు ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులకు రెండు జతల యూనిఫాంలు, కాస్మెటిక్ ఛార్జీలు, క్రీడా సామగ్రి తదితర సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. మెస్ చార్జీలను 40 శాతం పెంచడం జరిగిందని, ఉపాధ్యాయుల నియామకం చేపట్టి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం







జరుగుతుందన్నారు. చెన్నూరు మండలం సోమనపల్లిలో ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులకు ఉన్నత విద్యాభ్యాసానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థులు అందుబాటులోకి వచ్చే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు చెన్నూరు లో డిగ్రీ కళాశాల అభివృద్ధికి నిధులు కేటాయించి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న బ్రేక్‌ఫాస్ట్ పథకంతో విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో ఈ సంవత్సరం విద్యార్థుల నమోదు పెరిగిందని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. 100 మందికి పైగా విద్యార్థులు ఉన్న పాఠశాలలకు ఆర్ఓ ప్లాంట్ల ఏర్పాటు, నాణ్యమైన ఆహారం, యూనిఫాంలు తదితర సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, సొంత భవనాలు లేని పాఠశాలలకు సొంత భవనాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం, ఏకరూప దుస్తులు, పుస్తకాలు అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో లెర్నింగ్ అవుట్ కమ్స్ మెరుగ్గా ఉన్నాయని, ఇదే స్థాయిని కొనసాగించేలా విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# వారాహి, అష్టలక్ష్మి మహంకాళి కామాఖ్య అమ్మవారిని దర్శించుకున్న బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్

**మన ప్రజావాణి మందమర్రి:- సెప్టెంబర్ 15** పట్టణంలోని కామాఖ్య లలిత శ్యామల వారాహి శక్తిపీఠం, కామాఖ్య పీఠం ఆలయంలో త్రిశక్తి అష్టలక్ష్మి మహంకాళి కామాఖ్య అమ్మవారి దేవాలయంలో జిల్లాలోని బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవార్లను భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ మాట్లాడుతూ,బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సకల శుభాలు, అష్టైశ్వర్యాలు కలగాలని అమ్మవార్లను ప్రార్థించినట్లు తెలిపారు. నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, రైతులకు వ్యవసాయంలో శ్రేయస్సు కలగాలని, కార్మికులు, వృత్తిదారులు, వ్యాపారులు సహా సమస్త ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెంది సుఖసంతోషాలతో జీవించాలని వేడుకున్నట్లు తెలిపారు. నియోజకవర్గానికి అన్ని విధాల సౌభాగ్యాలు, సకల సౌకర్యాలు, ఆరోగ్యభాగ్యం ప్రసాదించి, అభివృద్ధి పథంలో మరింత ముందుకు నడిపించాలని వారాహి అమ్మవారిని ప్రార్థించరన్నారు. ఆలయాలకు విచ్చేసిన ఎమ్మెల్యేకు





వేద పండితులు, ఆలయ నిర్వాహకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం వేద పండితులు ప్రత్యేక ఆశీర్వచనాలు అందించి, శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం మార్కెట్ ప్రాంతంలోని భారీ గణనాథుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు బండి ప్రభాకర్ యాదవ్, టిపిసిసి సభ్యుడు చిలుముల శంకర్, అధికార ప్రతినిధి దేవసాని ఆనంద్, పట్టణ జనరల్ ప్రధాన కార్యదర్శులు కన్నూరి వెంకటేష్, దెబ్బేటి రమేష్, ఉపాధ్యక్షుడు కొత్తపల్లి శ్యామ్, అబ్దుల్ ఖలీల్, సేవాదళ్ మాజీ జిల్లా అధ్యక్షులు బండి రాము, మాజీ కౌన్సిలర్ శంకర్ సింగ్, కాసర్ల యాదగిరి, సీనియర్ నాయకులు కుంబాల రాజేష్, గద్దల కుమార్, అలీ భాయ్, ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇనుగుర్తిలో పిచ్చికుక్క స్వైర విహారం..

- ఎనిమిది మందికి గాయాలు



**ప్రజావాణి,ఇనుగుర్తి:**మండల కేంద్రం ఇనుగుర్తిలో పిచ్చికుక్క స్వైర విహారం చేసి 8 మందిని గాయపరిచింది. ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా ప్రధమ చికిత్స చేసి మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. సోమవారం రాత్రి ఇనుగుర్తి కి చెందిన ఆంధ్రజ్యోతి దినపత్రిక విలేఖరి గంజి వీరేందర్ రెడ్డి,గట్టి గొర్ల సందీప్ ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా పిచ్చికుక్క అకస్మాత్తుగా దాడి చేసి కరిచింది. నెల్లికుదురు మండలం మేచరాజు పల్లి గ్రామానికి చెందిన వీరయ్య బంధువుల ఇంటికి వచ్చి బయటికి వెళ్లడంతో ఆయనపై కుక్క దాడి చేసి గాయపరిచింది. ఈ క్రమంలో స్థానికులైన మరో ఐదుగురు భరణి రాజేష్,రాజు,మల్లన్న,నవీన్ లను పిచ్చి కక్క గాయపరిచింది. ముగ్గరికి తీవ్ర గాయాలు కాగా ఈఎం టి ఎలమాద్రి ప్రభాకర్ స్థానికంగా ప్రధమ చికిత్స అందించి మానుకోట ఏరియా ఆసుపత్రికి తరలించారు. మిగతా ఐదుగురు ఇనుగుర్తి పీహెచ్సీలో చికిత్స పొందారు.

## విద్యార్థులకు సర్పంచ్ చేత యూనిఫాంల



**చెన్నారావుపేట సెప్టెంబర్ 15 ప్రజావాణి** మండల కేంద్రంలోని ఎల్లాయిగూడెం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు గ్రామ సర్పంచ్ జినుకల కనకమల్లు మంగళవారం పాఠశాల యూనిఫాం లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. పాఠశాల అభివృద్ధికి గ్రామపంచాయతీ తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు అంగోత్ భద్రయ్య, ఉపాధ్యాయులు సత్యనారాయణ, యాకయ్య, రవిచంద్ర, పావని, అక్షయ, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారమే ఆరోగ్యానికి పునాది

- చెన్నారావుపేటలో పోషకాహార వారోత్సవాలు

**చెన్నారావుపేట సెప్టెంబర్ 15 ప్రజావాణి** ఆరోగ్యకరమైన తరానికి పౌష్టికాహారమే పునాది అని ఐసీడీఎస్ సూపర్వైజర్ కే. రాధ అన్నారు. మండల కేంద్రంలోని హైస్కూల్ అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం పోషకాహార వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల ఆవశ్యకతను వివరిస్తూ.. శిశువులకు తొలి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే అందించడం ద్వారా అనేక అనారోగ్య సమస్యలను దూరం చేయవచ్చని తెలిపారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు రోజువారీ ఆహారంలో పోషక విలువలు కలిగిన పదార్థాలను చేర్చుకోవాలని సూచించారు. పోషకాహార లోపాన్ని అరికట్టేందుకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీపీఓ విజయలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు బండారి విజయ, దేవమ్మ, ఈగ మంజుల, ఆయా బూర కేతమ్మతో పాటు చిన్నారులు, తల్లులు, గర్భిణులు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్ ఎస్ యూ ఐ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా ఈగ ప్రశాంత్

- మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు.



**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి సెప్టెంబర్ 15** ఎన్ఎస్‌యూఐ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా మంథని నియోజక వర్గం సుందిల్ల గ్రామానికి చెందిన ఈగ ప్రశాంత్‌ను నియమించారు. ఎన్ఎస్‌యూఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు యడవెల్లి వెంకటస్వామి ఈ నియామకాన్ని చేపట్టారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును ఈగ ప్రశాంత్ మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ.. ఎన్ఎస్‌యూఐ బలోపేతానికి కృషి చేస్తూ, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. జిల్లాలో విద్యార్థులు, యువతను సంఘటితం చేసి పార్టీకి మరింత బలోపేతం కల్పించేందుకు పనిచేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రామగిరి మండల కన్వీనర్ పేరాల మహేశ్వర్‌రావు, సుందిళ్ల సర్పంచ్ నరేందర్‌రెడ్డి, ముస్త్యాల సర్పంచ్ సుంకరి మహేశ్, చందనపూర్ సర్పంచ్ కొండ మంజుల–శ్రీనివాస్, రామగిరి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కండే పోషం, సుందిళ్ల గ్రామశాఖ అధ్యక్షుడు గర్రెపెల్లి ప్రవీణ్ గౌడ్,మాజీ ఎంపీటీసీ కొప్పుల గణపతి,మాజీ రామగిరి మండల ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు మోతుకూరి నవీన్‌గౌడ్, మాజీ రామగిరి మండల యువజన ఉపాధ్యక్షుడు ఎం.డి.షాహిద్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ను అవమానపరిచిన హమార ప్రసాద్ ను వెంటనే అరెస్టు చేయాలి

- హుజురాబాద్ అఖిలపక్ష జేపీసీ నాయకుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన



**హుజురాబాద్ ప్రజావాణి సెప్టెంబర్ : 15** "భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను అవమానపరుస్తూ ఒక కల్పిత గాంధీగా వర్ణిస్తూ పుస్తకాన్ని రిలీజ్ చేయబోతున్న దళిత ద్రోహి హమారా ప్రసాద్ యొక్క దుశ్చర్యను ఖండిస్తూ అంబేద్కర్ కూడలి వద్ద అతని దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసనను వ్యక్తం చేసి నారు ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న అఖిలపక్ష ప్రజాసంఘాల జేఏసీ నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను అవమానపరుస్తూ దళిత ద్రోహి అమరా ప్రసాద్ చేస్తున్న తన వ్యాఖ్యలను వెనుకకు తీసుకొని కల్పిత గాంధీ పుస్తక ఆవిష్కరణను నిలిపివేయాలని హెచ్చరించినారు ఒకవైపు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని ప్రపంచ జ్ఞానిగా యుఎన్ఓ గుర్తించి లండన్ లో అతని విగ్రహాన్ని ప్రతిష్టించగా హమారా ప్రసాద్ నీవు చేస్తున్నటువంటి వ్యాఖ్యలు ఎంతవరకు సరియైనవో ఒక్కసారి ఆలోచించుకోమని ఖబర్దార్ బిడ్డ అని ఈ సందర్భంగా అఖిలపక్ష ప్రజాసంఘాల జేఏసీ నాయకులు హెచ్చరించినారు మనువాద ముసుగులో అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని కించపరచడం అంటే భారత ప్రజలను కించపరచడమేనని ఇట్టి చర్యను సుమోటో కింద భావించి వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అతనిని అరెస్టు చేయాలని డిమాండ్ చేసినారు లేనిచో హుజురాబాద్ లో మొదలైన ఈ నిరసన కార్యక్రమము హైదరాబాదు వరకు కొనసాగకుండా చూడవలసినటువంటి బాధ్యత ప్రభుత్వంతో పాటు అధికారపక్షంలో ప్రతిపక్షంలో ఉన్నటువంటి బడుగు బలహీనవర్గాల ప్రజాప్రతినిధుల పైన ఉందని ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులకు గుర్తు చేసినారు అదేవిధంగా హమారా ప్రసాద్ దళితుడిని అనే సోయి మరిచి పోయి దళిత బిడ్డయి ఉండి భారత రాజ్యాంగ నిర్మాత దళిత ముద్దుబిడ్డ అంబేద్కర్ ను కల్పిత గాంధీగా వాఖ్యానం చేయడమే కాకుండా పుస్తకాన్ని రిలీజ్ చేయడాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని లేనిచో తగిన పరిణామానికి పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని ఈ సందర్భంగా అఖిలపక్షాల ప్రజాసంఘాల జెఎసి నాయకులు మరొకసారి డిమాండ్ చేసినారు.ఈ యొక్క శాంతియుత నిరసన ధర్నా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సొల్లు బాబు ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రామచందర్ బీసీ జేఏసీ నాయకులు చందుపట్ల జనార్ధన్ సందేల వెంకన్న తాళ్లపల్లి రమేష్ ఇప్పకాయల సాగర్ హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి మిడిదొడ్డి రాజు కొలిపాక క్రాంతికుమార్ కన్నెబోయిన జంపయ్య ఆల్ ఇండియా అంబేద్కర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడుగుల ఓదెలు కౌన్సిలర్ బోరగాల మొగిలి ఇల్లందుల సమ్మయ్య స్వేరో నాయకులు ఆకిన పెల్లి ప్రవీణ్ కుమార్ గడప రాజు తునికి వసంత్ శనిగరం రవి పిట్ట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన పాల ధరలు

- అక్టోబర్ 1 నుండి లీటర్ పాలు వంద



**మన ప్రజావాణి మందమర్రి:- సెప్టెంబర్ 15** పట్టణంలో అక్టోబర్ 1 నుండి లీటర్ పాలు ధర 100 రూపాయలకు పెంచడం జరిగిందని మండల పాల విక్రయదారుల సంఘం నాయకులు మంగళవారం ప్రకటనలో తెలిపారు. పట్టణంలో మంగళవారం మండల పాడి రైతుల సమావేశం నిర్వహించగా, మండలంలోని పాల రైతులు అందరూ కలిసి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, పెరిగిన ధరల తోపాటు దాణా ఖర్చులు విపరీతంగా పెరగడం జరిగిందని, గతంలో కంటే దాణా ధరలు రెండు రెట్లు ఎక్కువగా పెరిగాయని, దీంతో పాడి రైతులు నష్టాల్లో కూరుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో పట్టణ ప్రజలకు అక్టోబర్ 1 నుండి పాలు లీటరుకు 100 రూపాయలకు అమ్మాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలంతా పాల రైతులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల విక్రయదారుల సంఘ సభ్యులు సంఘ కుమార్, దేవరనేని సంజీవరావు, గిర్నాటి జనార్ధన్, సృజన్, మల్లేష్, నరేందర్, శ్రావణ్, స్వామి, సుధాకర్, మారుతి, రాములు, రమేష్, పబ్బు, వివిధ గ్రామాల పాడి రైతులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాల్లో డీజేలకు నో....

- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు...
- 14 మందిని బైండోవర్ చేసిన ఆర్మూర్ పోలీసులు..





**ఆర్మూర్ టౌన్, సెప్టెంబర్ 15(మన సమగ్ర ప్రజావాణి):** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆర్మూర్ పట్టణంలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. గతంలో డీజేలు నిర్వహిస్తూ, లా అండ్ ఆర్డర్‌కు ఇబ్బందులు కలిగించిన వారిని ముందస్తుగా గుర్తించి ఆర్మూర్ తహసీల్దార్ (ఎమ్మార్వో) ఎదుట బైండోవర్ చేసినట్లు ఆర్మూర్ ఎస్‌హెచ్‌ఓ సత్యనారాయణ గౌడ్ తెలిపారు. వినాయక చవితి మరియు గణేష్ నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ముందస్తు చర్యల్లో భాగంగా 14 మందిని బైండోవర్ చేసినట్లు ఆయన వెల్లడించారు. ఉత్సవాల సమయంలో డీజేలు నిర్వహించడం, ప్రజలకు ఇబ్బందులు కలిగించడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా వ్యవహరించడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించి గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎస్‌హెచ్‌ఓ సత్యనారాయణ గౌడ్ సూచించారు. ఎవరైనా చట్టాన్ని అతిక్రమించి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉత్సవాల సందర్భంగా ప్రజల భద్రత, శాంతిభద్రతలకు ప్రాధాన్యత ఇస్తూ పోలీసులు ప్రత్యేక నిఘా కొనసాగిస్తారని ఆయన తెలిపారు.

# ఉచిత మెగా పశు వైద్య శిబిరం

- పశు సంపదను పెంపొందించండి







**ప్రజావాణి సెప్టెంబర్ 15** కమలాపూర్ మండల్ పశు సంపాదన పెంపొందించడం మనందరి బాధ్యత ఈ రోజు కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో కన్నూరు గ్రామంలో పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయనుంది ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి మాట్లాడుతూ వ్యవసాయ రంగమంతా యంత్రీకరణ అయిపోయిన అందువలన పశువులను మనం నిర్లక్ష్యం చేస్తున్నామని ఈ పద్ధతి వీడనాడి ప్రతి రైతు పశు సంపదపై దృష్టి సాధిస్తే సేంద్రియ ఎరువులు లభించడంతోపాటు మన ఆరోగ్యానికి అనువైన పంట ఉత్పత్తిని సాధించిన వాళ్ళమవుతామని కావున పశువు సంపాద విషయంలో ప్రతి రైతు శ్రద్ధ తీసుకొని పశు ఉత్పత్తిని పెంచాలని రైతులను కోరనైంది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పుల్లూరి శోభ శ్రీనివాస్ రావు పాక్స్ చైర్మన్ పేరాల సంపత్ రావు కార్యదర్శి జన్ను యాకయ్య డైరెక్టర్ వంటకాల అనిల్ సముద్రాల కృష్ణ జనగాని శివకృష్ణ గట్టు శ్రీధర్ ఆకనపల్లి బిక్షపతి కిన్నెర కృష్ణమూర్తి శ్రీనివాస్ వెటర్నరీ సిబ్బంది మరియు మార్కెట్ సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు

# రూ.2,000 దాటితే UPI పై MDR మోత

- అక్టోబర్ 15 నుంచి పెద్ద వ్యాపార లావాదేవీలకు 0.4% ఛార్జీ




**కూకట్పల్లి : (ప్రజావాణి) సెప్టెంబర్ 15** యూపీఐ చెల్లింపులకు సంబంధించి కొత్త ఛార్జీల నిబంధనలు అమల్లోకి రానున్నాయి. అక్టోబర్ 15, 2026 నుంచి రూ.2,000 దాటిన పెద్ద మర్చంట్ లావాదేవీలపై 0.4 శాతం మర్చంట్ డిస్కౌంట్ రేట్ (MDR) వర్తించనుంది. అయితే ఈ ఛార్జీని సాధారణ వినియోగదారుల నుంచి వసూలు చేయడానికి అనుమతి ఉండదని పేర్కొంటున్నారు.

రూ.2,000 వరకు చిన్న వ్యాపార లావాదేవీలకు MDR ఉండదు. వ్యక్తి నుంచి వ్యక్తికి జరిగే P2P UPI బదిలీలు కూడా ఉచితంగానే కొనసాగుతాయి. రూ.2,001 నుంచి రూ.74,999 వరకు పెద్ద వ్యాపార లావాదేవీలపై 0.4 శాతం MDR వర్తించనుండగా, రూ.75,000 లేదా అంతకంటే ఎక్కువ లావాదేవీలకు గరిష్ఠంగా రూ.300 మాత్రమే ఛార్జీగా ఉండనుంది. నెలకు రూ.1 లక్ష వరకు UPI QR ద్వారా ఆదాయం పొందే చిన్న వ్యాపారులకు ఈ ఛార్జీల నుంచి మినహాయింపు ఉంటుందని సమాచారం. కొత్త నిబంధనలతో వ్యాపారులపై మాత్రమే వీణ= భారం పడనుండగా, సాధారణ కస్టమర్ల UPI చెల్లింపులు యథావిధిగా ఉచితంగా కొనసాగనున్నాయి.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశంలో చేర్చాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్



**మన ప్రజావాణి మందమర్రి:- సెప్టెంబర్ 15** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను పాలకులు విస్మరించడం అన్యాయమని, ఆ మహత్తర పోరాట చరిత్రను భావితరాలకు అందించేలా పాఠ్యాంశాల్లో చేర్చాలని సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ డిమాండ్ చేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా పట్టణంలోని పాత బస్టాండ్ లో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, నిజాం నిరంకుశ పాలనకు, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా వేలాది మంది రైతులు, కూలీలు, మహిళలు, సామాన్య ప్రజలు సాగించిన పోరాటం తెలంగాణ చరిత్రలో మహత్తర అధ్యాయమని తెలిపారు. రైతులకు భూమి, వెట్టిచాకిరీ నిర్మూలన, సామాజిక న్యాయం కోసం కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిన ఈ పోరాటంలో అనేక మంది ప్రాణత్యాగాలు చేశారని, అలాంటి చారిత్రక పోరాటాన్ని నేటి తరానికి తెలియకుండా చేయడం చరిత్రను వక్రీకరించడమేనన్నారుమందీ చరిత్రను మా చరిత్ర అంటూ బీజేపీ ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందని ఘాటుగా విమర్శించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో బీజేపీ పాత్ర ఏమిటో, ఆ పోరాటంలో పోరాడిన తమ వీరులు ఎవరో తెలంగాణ ప్రజలకు బీజేపీ నాయకులు స్పష్టంగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలను తెలంగాణ ప్రజలు తిప్పికొట్టాలని, రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మేకల దాసు, జిల్లా కార్యవర్గ సభ్యులు రేగుంట చంద్రశేఖర్, దాగం మల్లేష్, భీమనాదని సుదర్శన్, మండల కార్యదర్శి వనం సత్యనారాయణ, పట్టణ కార్యదర్శి కామెర దుర్గారాజ్, నాయకులు తాళ్లపల్లి వీరయ్య, రొడ్డ నరేష్, ఏగ్గేటి రాజేశ్వరరావు, ఆంథోని దినేష్, సాధన, వేణి, ప్రభాకర్, మహిళా నాయకురాలు రేఖ, మంజుల, ప్రజానాట్యమండలి కళాకారులు రెంటాల శ్యామ్, జూలవేణి మోహన్ లు పాల్గొన్నారు.

# డిప్యూటేషన్ ఆదేశాలపై పునఃసమీక్ష జరపాలి

- అక్రమ డిప్యూటేషన్ లపై తక్షణమే చర్య తీసుకోవాలి.
- కేసముద్రం స్టేషన్ ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడి అవసరం.
- అక్టోబర్‌లో ఉద్యోగ విరమణ నేపథ్యంలో తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్.






**కేసముద్రం సెప్టెంబర్ 15,ప్రజావాణి.** మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ ఇటీవల జారీ చేసిన ఉపాధ్యాయుల డిప్యూటేషన్ ఆదేశాలపై పలు అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా కేసముద్రం స్టేషన్ ఉన్నత పాఠశాలకు హిందీ ఉపాధ్యాయురాలుని డిప్యూటేషన్‌పై కేటాయించిన విధానంపై ఉపాధ్యాయ వర్గాల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. కేసముద్రం స్టేషన్ ఉన్నత పాఠశాలలో ప్రస్తుతం హిందీ బోధిస్తున్న ఉపాధ్యాయురాలు అక్టోబర్‌లో పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో పాఠశాలలో హిందీ బోధనకు అంతరాయం కలగకుండా ముందుగానే ప్రత్యామ్నాయ ఉపాధ్యాయులను కేటాయించాల్సిన అవసరం ఉంది. అయితే, ఈ పాఠశాలకు హిందీ ఉపాధ్యాయులను కేటాయించే క్రమంలో ఇదే మండలంలోని అన్నారం యుపిఎస్ పాఠశాల నుంచి ఉపాధ్యాయుడరాలు ని డిప్యూటేషన్‌పై పంపడంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. కేసముద్రం స్టేషన్ ఉన్నత పాఠశాలకు సమీపంలోనే ఉన్న రంగాపురం యుపిఎస్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు జూనియర్‌గా ఉన్నప్పటికీ, అక్కడి నుంచి డిప్యూటేషన్‌కు పరిగణనలోకి తీసుకోకుండా దూర ప్రాంతంలోని అన్నారం పాఠశాల నుంచి ఉపాధ్యాయురాలుని ఎంపిక చేయడం ఎంతవరకు సమంజసమనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అదేవిధంగా, సంబంధిత పాఠశాలల విద్యార్థుల సంఖ్యలో కూడా పెద్దగా వ్యత్యాసం లేదని, కాబట్టి సమీప పాఠశాలలో పనిచేస్తున్న జూనియర్ ఉపాధ్యాయుడిని పరిగణనలోకి తీసుకోకుండా దూరంలోని పాఠశాల నుంచి డిప్యూటేషన్ ఇవ్వడానికి గల కారణాలను విద్యాశాఖ స్పష్టం చేయాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు. మరోవైపు, ఇటీవల జారీ చేసిన డిప్యూటేషన్ ఆదేశాల్లో మరికొంతమంది ఉపాధ్యాయులు కూడా తమకు కేటాయించిన డిప్యూటేషన్లపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. దీంతో మొత్తం డిప్యూటేషన్ ప్రక్రియపై పునఃసమీక్ష నిర్వహించి, నిబంధనలకు అనుగుణంగా, పాఠశాల అవసరాలు, దూరం, ఉపాధ్యాయుల సీనియారిటీ తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని సవరించిన ఆదేశాలు జారీ చేయాలని వారు కోరుతున్నారు. ఈ విషయమై మండల విద్యాధికారిని సంప్రదించగా, సంబంధిత డిప్యూటేషన్ ఉత్తర్వులపై తనకు ముందస్తు సమాచారం లేదని చెప్పినట్లు ఉపాధ్యాయ వర్గాలు పేర్కొంటున్నాయి. జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో పనిచేస్తున్న కొందరు డిప్యూటేషన్ వ్యవహారాల్లో కీలకంగా వ్యవహరిస్తున్నారని సదరు ఉపాధ్యాయులు ఆరోపిస్తున్నారు. కేసముద్రం స్టేషన్ ఉన్నత పాఠశాలలో అక్టోబర్‌లో హిందీ ఉపాధ్యాయురాలు పదవీ విరమణ చేయనున్నందున, విద్యార్థుల విద్యాభ్యాసానికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా సత్వరమే సముచితమైన హిందీ ఉపాధ్యాయులను డిప్యూటేషన్‌పై కేటాయించాలని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. అదేవిధంగా, ఇటీవల జారీ చేసిన డిప్యూటేషన్ ఉత్తర్వులపై వచ్చిన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని సమగ్రంగా పునఃసమీక్ష జరిపి, పారదర్శకంగా, న్యాయబద్ధంగా కొత్త ఆదేశాలు జారీ చేయాలని కోరారు

# అనుమానితులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలి

- గోదావరిఖని టూటౌన్ సీఐ ప్రసాదరావు.



**కమాన్‌పూర్,మన సమగ్ర ప్రజావాణి సెప్టెంబరు 15** గ్రామాల్లో అపరిచితులు, అనుమానిత వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని గోదావరిఖని టూటౌన్ సీఐ నక్క ప్రసాదరావు సూచించారు. మంగళవారం సాయంత్రం కమాన్‌పూర్ మండలం గుండారం గ్రామంలోని సమ్మక్కవాడలో ఎస్సై కోటి ప్రసాద్ ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీఐ ప్రసాదరావు మాట్లాడుతూ.. అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా, అనుమానాస్పద కార్యకలాపాలు జరిగినా వెంటనే 112కు సమాచారం ఇవ్వాలని కోరారు. యువతకు ద్విచక్ర వాహనాలు ఇచ్చే విషయంలో తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనదారులతో పాటు తల్లిదండ్రులపై కూడా చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత పెడదారి పట్టకుండా తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. గంజాయికి యువత దూరంగా ఉండాలని, దానికి బానిసలైతే భవిష్యత్తును కోల్పోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటీపీ, బ్యాంకు ఖాతా వివరాలు, పాస్‌వర్డ్‌లు ఇతరులకు వెల్లడించవద్దని సూచించారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండటంతో పాటు హెల్మెట్ ధరించి వాహనం నడపాలని కోరారు. కార్డన్ సెర్చ్‌లో ఏఎస్సై ఖలీల్‌ఖాన్, సిబ్బంది జంగిలి రమేష్, దాసి సతీష్,అంజలి, జాహ్నవి, రమీజ్,శ్రీనాథ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# పెద్దపల్లిలో 18న రాష్ట్రస్థాయి రైతు సదస్సు

- ఎంబీ గార్డెన్‌లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు..
- రైతు సమస్యలపై సమగ్ర చర్చ.. పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపు



**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** ఈరోజు మంథనిలో రైతుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి ఆధ్వర్యంలో ఈ నెల 18న రాష్ట్రస్థాయి రైతు సదస్సు నిర్వహించనున్నట్లు సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, డా. దుర్గం నగేష్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం మంథని డివిజన్ కేంద్రంలోని డా అంబేద్కర్ విగ్రహం వద్ద బహుజన నాయకుడు ఉట్ల శ్రీను ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెద్దపల్లిలోని ఎంబీ గార్డెన్‌లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సదస్సు జరుగుతుందని పేర్కొన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడం, వ్యవసాయ రంగంలో నెలకొన్న సమస్యలు, రైతుల ఆత్మహత్యలు తదితర అంశాలపై సదస్సులో చర్చించనున్నట్లు తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారానికి ప్రజాసంఘాలు, మేధావులు, కార్మికులు, మహిళలు, విద్యార్థులు, బహుజన సంఘాలు, అంబేద్కర్ సంఘాల ప్రతినిధులు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సదస్సుకు తెలంగాణ ఉద్యమకారుడు, ప్రొఫెసర్, ఎమ్మెల్సీ కోదండరామ్, విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫెసర్ కాసిమ్, పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్ తదితర ప్రముఖులు హాజరుకానున్నట్లు తెలిపారు. దేశంలో అన్నదాతల పరిస్థితిపై సమగ్రంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించేందుకు సదస్సును వేదికగా చేసుకోనున్నట్లు దుర్గం నగేష్ పేగ నరేష్ లు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు, ప్రజాసంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమితి కార్యవర్గ సభ్యులు మాజీ సర్పంచ్ కొలారి బాపు జిమ్మిడి శాంతి కుమార్, రామటెంకి విశ్వనాథ ప్రతాప్ పుల్లూరి మల్లేష్, రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ జి ఎఫ్ జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విస్డం హై స్కూల్ విద్యార్థులు

**రాయికల్, సెప్టెంబర్ 15(ప్రజావాణి)** రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు మైదానంలో నిర్వహించిన మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్ జి ఎఫ్) పోటీలలో విస్డం హై స్కూల్ కు చెందిన 30 మంది విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఎస్ జి ఎఫ్ మండల కన్వీనర్, పీడీ కె.రాజగోపాల్ తెలిపారు. కబడ్డీ అండర్-17 బాల బాలికల విభాగంలో మారంపల్లి శ్రేయాస్, పంచతి విష్ణుప్రియ,మధు వర్షిణి, వాలీబాల్ అండర్-17 లో కాసారపు మహీధర్, ఐలవేణి మహిత, మూల వరుణిక, అండర్-14 వాలీబాల్ లో ఎద్దండి రూప్యరెడ్డి, గోపు జాశ్విని,ముక్కెర సిద్ధు, అండర్-14 కబడ్డీలో ధనరేకుల హర్షిత్, ఖో-ఖో అండర్-17, 14 విభాగంలో మేకల రిషిత్ యాదవ్, పులవేణి మహిధర్, బోడ మిథున. అథ్లెటిక్స్ లో అండర్-17 బాయ్స్ డిస్కస్ త్రోలో కాసారపు మహీధర్ ప్రథమ స్థానం, అండర్-14 గర్ల్స్ విభాగంలో చిదుమళ్ల శాన్విక 100మీ, 200మీ, హైజంప్ లో ప్రథమ స్థానం, బోడ మిథున లాంగ్ జంప్, 200మీ లలో ద్వితీయ స్థానం, అండర్-14 బాయ్స్ డిస్కస్ త్రోలో ముక్కెర సిద్దు ద్వితీయ స్థానం సాధించారు. క్రికెట్ అండర్-17 బాయ్స్ విభాగంలో కాసారపు మహీధర్, మేకల రిషిత్ యాదవ్, బోరకుంట హర్షిత్, అండర్-14 బాయ్స్ లో నక్కదాసరి రిత్వేష్, పులవేణి మహిధర్, లింగాల నిశితార్థ్, ముక్కెర సిద్దు, తుమ్మల నిక్షిత్, చెస్ అండర్-17, 14 గర్ల్స్ విభాగంలో ఉమ్మె కుల్సుం, ఎలిపెద్ది అక్షర జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఎంపికైన క్రీడాకారులను విస్డం హైస్కూల్ కరస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజురెడ్డి, డైరెక్టర్ నివేదిత రెడ్డి, పీఈటీలు రవిశ్ రెడ్డి, సునీత, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు అభినందించారు.



# ఎల్కతుర్తి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలలో పోషకాహార స్కూల్ బ్రేక్ ఫాస్ట్ ప్రోగ్రాం అమలు అభినందనీయం

- ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్.
- ఎల్కతుర్తి మండలంలోని 1,487 మంది విద్యార్థులకు ప్రతిరోజూ పోషకాహార అల్పాహారం.
- విద్యార్థుల భవిష్యత్తు కోసం మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ అభినందనీయం



**ఎల్కతుర్తి,ప్రజావాణి న్యూస్:-**ఎల్కతుర్తి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 1,487 మంది విద్యార్థులకు ప్రతిరోజూ పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించే స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ ప్రోగ్రామ్ అమలు చేయడం పట్ల ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ గారు హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

ఎల్కతుర్తి మండలంలోని 35 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 1,487 మంది విద్యార్థులకు ఇకపై ప్రతిరోజూ నాణ్యమైన, పోషకాహారంతో కూడిన అల్పాహారం అందనుంది. ఇది ఎల్కతుర్తి మండల విద్యార్థులకు ఎంతో గొప్ప ప్రయోజనం. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు ఈ కార్యక్రమం ఎంతో అండగా నిలుస్తుంది" అని అన్నారు.

కరీంనగర్ మార్కెట్ యార్డులో సుమారు రూ.8 కోట్లతో రోజుకు 50 వేల మంది విద్యార్థులకు అల్పాహారం అందించే సామర్థ్యంతో ఏర్పాటు చేసిన సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌ను రేపు సెప్టెంబర్ 16న రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గారు ప్రారంభించనుండటం సంతోషకరమైన విషయమన్నారు.

కరీంనగర్ జిల్లాలో 49,025 మంది విద్యార్థులకు ఈ కార్యక్రమం ద్వారా ప్రయోజనం కలగనుండగా, అందులో ఎల్కతుర్తి మండలంలోని 1,487 మంది విద్యార్థులు కూడా భాగస్వాములు కావడం ప్రత్యేకంగా గర్వించదగ్గ విషయమని ముప్పు శ్రీనివాస్ పేర్కొన్నారు.

ఎల్కతుర్తి విద్యార్థుల కోసం ప్రత్యేక ప్రయోజనం

ఉదయం పూట ఆకలితో పాఠశాలకు వచ్చే పరిస్థితి లేకుండా విద్యార్థులకు ఇడ్లీ,దోశ,పూరీ,ఉప్మా,మిల్లెట్ ఇడ్లీ వంటి పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించడం వల్ల పిల్లల్లో ఏకాగ్రత, హాజరు,చురుకుదనం పెరుగుతాయని అన్నారు.

ఎల్కతుర్తి మండలంలోని ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా,ఉత్సాహంగా పాఠశాలకు వచ్చి చదువుకోవాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యం. పిల్లల కడుపు నింపడం మాత్రమే కాదు... వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయడమే ఈ కార్యక్రమం ఉద్దేశం" అని అన్నారు.

అలాగే కేంద్రీకృత కమ్యూనిటీ కిచెన్ ద్వారా పరిశుభ్రత, నాణ్యతతో కూడిన అల్పాహారం నిర్ణీత సమయంలో పాఠశాలలకు చేరడం వల్ల ఉపాధ్యాయులపై అదనపు భారం తగ్గి,వారు పూర్తిస్థాయిలో విద్యాబోధనపై దృష్టి పెట్టే అవకాశం కలుగుతుందని తెలిపారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి ఎల్కతుర్తి మండల ప్రజల తరపున కృతజ్ఞతలు

ఎల్కతుర్తి మండలంలోని 35 ప్రభుత్వ పాఠశాలలు,1,487 మంది విద్యార్థులను ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో భాగస్వాములను చేసినందుకు రాష్ట్ర మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ కి ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ,విద్యార్థులు,తల్లిదండ్రుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ముప్పు శ్రీనివాస్ గారు అన్నారు.

ఎల్కతుర్తి మండల అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమం కోసం మంత్రి పొన్నం ప్రభాకర్ గారి సహకారంతో మరిన్ని కార్యక్రమాలు తీసుకురావడానికి కృషి చేస్తాం. ఎల్కతుర్తి మండలంలోని ప్రతి విద్యార్థి భవిష్యత్తు బాగుండాలన్నదే మా లక్ష్యం,

విద్యార్థుల ఆరోగ్యం,విద్య,పోషకాహారం విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న ఈ నిర్ణయం భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు.

ఎల్కతుర్తి మండల విద్యార్థుల సంక్షేమం కోసం ముందడుగు వేసిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి, మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి మరోసారి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# వినాయక మండపాలపై 'పవర్' నిఘా!

- బీరంగూడలో విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల తనిఖీలు..
- కరెంట్ ప్రమాదాల నివారణకు కీలక సూచనలు





**అమీన్‌పూర్, సెప్టెంబర్ 15 (ప్రజావాణి):**వినాయక నవరాత్రి ఉత్సవాల వేళ విద్యుత్ ప్రమాదాలకు తావులేకుండా విద్యుత్ శాఖ అప్రమత్తమైంది. ఇందులో భాగంగా అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలోని బీరంగూడ డివిజన్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు మంగళవారం సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.

మేడ్చల్ జోన్ విద్యుత్ శాఖ చీఫ్ ఇంజినీర్ రమేష్, సంగారెడ్డి జిల్లా సూపరింటెండింగ్ ఇంజినీర్ సుధీర్, పటాన్‌చెరు డివిజనల్ ఇంజినీర్ భాస్కర్, ఏడీఈ సంజీవ్ తదితరులు పలు మండపాలను సందర్శించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా గణనాథుని మండపాన్ని అధికారులు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నందారం నరసింహ గౌడ్ అధికారులను శాలువాలతో ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.

కరెంట్ విషయంలో అప్రమత్తత అవసరం

ఈ సందర్భంగా చీఫ్ ఇంజినీర్ రమేష్, ఎస్ఈ సుధీర్ మాట్లాడుతూ.. ఉత్సవాల్లో భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా భారీ గణనాథుల మండపాల వద్ద విద్యుత్ అలంకరణలు, లైటింగ్ ఏర్పాట్లలో నిర్వాహకులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు.

నాణ్యమైన వైరింగ్‌ను మాత్రమే వినియోగించాలని, విద్యుత్ వైర్లు బహిరంగంగా ఉండకుండా తగిన ఇన్సులేషన్ ఏర్పాటు చేయాలని సూచించారు. వర్షం, తేమ కారణంగా షార్ట్ సర్క్యూట్‌లు సంభవించే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. లూజ్ కనెక్షన్లు, వేలాడే వైర్లను ఎప్పటికప్పుడు పరిశీలించి సరిచేయాలని తెలిపారు. నిబంధనల ప్రకారం విద్యుత్ కనెక్షన్లు తీసుకోవడంతో పాటు విద్యుత్ సిబ్బంది సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు.

అధికారుల పర్యటన అభినందనీయం

విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి మండపాలను స్వయంగా పరిశీలించడం అభినందనీయమని నందారం నరసింహ గౌడ్ అన్నారు. అధికారులు తమ మండపాన్ని సందర్శించి గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. అన్ని ఉత్సవ కమిటీలు విద్యుత్ భద్రతా నిబంధనలను పాటిస్తూ వినాయక ఉత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో ఏఈ రామకృష్ణ, పలువురు వార్డు ప్రతినిధులు, ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులను వేధిస్తున్న ఉపాధ్యాయుడు రామ్ రాజయను సస్పెండ్ చేయాలని డిమాండ్

- తల్లులకు అసభ్యంగా మెసేజీలు చేస్తున్న ఉపాధ్యాయుడురాజయ్య
- రామ్ రాజయ్య అనే ఉపాధ్యాయుడిపై విద్యార్థులు వారి తల్లిదండ్రులు తీవ్ర ఆరోపణలు చేశారు









**జమ్మికుంట సెప్టెంబర్ 15 (ప్రజావాణి)**జమ్మికుంట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పనిచేస్తున్న రామ్ రాజయ్య అనే ఉపాధ్యాయుడిపై విద్యార్థులు వారి తల్లిదండ్రులు తీవ్ర ఆరోపణలు చేశారు ఉపాధ్యాయుడు విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తిస్తూ ఎక్కడ పడితే అక్కడ చేతులు వేయడం గిల్లడం టార్చర్ చేయడం అభ్యంతరకరమైన వీడియోలు చూపించడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని విద్యార్థులు తమ తల్లిదండ్రులకు తెలిపినట్లు సమాచారంఅంతేకాకుండా విద్యార్థుల తల్లులకు సైతం అనుచితంగా మెసేజ్‌లు పంపుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయిఈ వ్యవహారంపై ఆందోళన వ్యక్తం చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించి పిటిషన్ సమర్పించినట్లు తెలిసిందిపాఠశాలలో పిల్లలకు రక్షణ లేదావిద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయుడిపై ఇలాంటి ఆరోపణలు రావడం తీవ్ర చర్చకు దారితీసింది విద్యార్థులు చేసిన ఆరోపణలు నిజమా కాదాఅనే విషయంపై పోలీసులు సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. పాఠశాలలో విద్యార్థుల భద్రతకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు అనే ప్రశ్నలు కూడా తలెత్తుతున్నాయివిద్యార్థుల భద్రతకు సంబంధించిన అంశం కావడంతో అధికారులు వెంటనే స్పందించి ఆరోపణలపై నిష్పక్షపాతంగా విచారణ చేపట్టి తప్పు చేసినట్లు తేలితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

# లక్ష్య సాధనకు ఇప్పటి నుంచే కృషి చేయాలి

- సర్పంచ్ తలారి నాగమణి



**రాయికల్; సెప్టెంబర్ 15(ప్రజావాణి)** విద్యార్థులు చిన్నప్పటి నుంచే లక్ష్యాన్ని నిర్దేశించుకొని, ఆ లక్ష్య సాధనకు ఇప్పటి నుంచే కష్టపడి చదవాలని మైతాపూర్ సర్పంచ్ తలారి నాగమణి సూచించారు.రాయికల్ మండలం మైతాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం హిందీ దినోత్సవం మరియు జాతీయ ఇంజనీర్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ తలారి నాగమణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మాతృభాష తెలుగును గౌరవిస్తూనే, దేశాన్ని ఏకతాటిపై నడిపించే జాతీయ భాష అయిన హిందీని కూడా నేర్చుకోవాలని, హిందీలో మాట్లాడడం వల్ల దేశంలో ఎక్కడికైనా వెళ్లినా ఉపాధి, విద్యా అవకాశాలు మెరుగవుతాయని విద్యార్థులకు సూచించారు. హిందీ ఉపాధ్యాయులు రాపర్తి నర్సయ్య చేస్తున్న కృషిని అభినందిస్తూ ఆయనను శాలువాతో సన్మానించారు.భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన ఇంజనీర్స్ డే సందర్భంగా దేశ నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర కీలకమని, సివిల్ ఇంజనీర్ గాలి రాజు మాట్లాడుతూ విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్యలో ఉన్న అవకాశాలను వివరించారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ముక్కాల మోహన్ రెడ్డి, ఉపసర్పంచ్ దొంగ ప్రణయ్, నాయకులు గోపి రాజారెడ్డి, తలారి రాజేష్, ఉపాధ్యాయులు కల్వకోట కార్తీక్, వేముగంటి గిరిధర్, అంతడుపుల గంగరాజం, కొండూరి రజినీకాంత్, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ లో మండల స్థాయి విద్యా ప్రతిభా పురస్కారాల ప్రదానం



**రాయికల్, సెప్టెంబర్ 15(ప్రజావాణి)** జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాయికల్ మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్థాయి విద్యా ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం నిర్వహించారు.మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మున్సిపల్ వైస్ చైర్పర్సన్ తురగ సౌజన్య శ్రీధర్, 11వ వార్డు కౌన్సిలర్ పుర్రె శ్రీధర్, ఎంపీడీవో బి.చిరంజీవి, తహసీల్దార్ నాగార్జున,ఎంపీఓ సుష్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీడీవో బింగి చిరంజీవి మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. తహసీల్దార్ నాగార్జున మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్న ఉపాధ్యాయుల కృషి అభినందనీయమన్నారు. మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు మాట్లాడుతూ, పాఠశాల నాయకత్వం, విషయ బోధన, వినూత్న బోధనా విధానాలు, విద్యార్థుల నమోదు తదితర విభాగాల్లో ఉత్తమ సేవలందించిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను ఈ పురస్కారాలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి కనీస అభ్యసన సామర్థ్యాలు సాధించేలా బోధించాలని కోరారు.అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు అతిథులు ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అవార్డు గ్రహీతలు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా ఉప వైద్యాధికారి డా.ఎన్.శ్రీనివాస్



**రాయికల్; సెప్టెంబర్ 15(ప్రజావాణి)** వాతావరణ మార్పుల నేపథ్యంలో ప్రబలే సీజనల్ వ్యాధులపై వైద్య సిబ్బంది, ప్రజలు అత్యంత అప్రమత్తం గా ఉండాలని జిల్లా ఉప వైద్యాధికారి డా.ఎన్.శ్రీనివాస్ సూచించారు. మంగళవారం మండలంలోని ఒడ్డేలింగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో జ్వర పీడితుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు ఇంటింటా సర్వే చేసి జ్వర బాధితులను గుర్తించి వెంటనే రక్త పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు.గ్రామాల్లో పారిశుధ్య లోపం వల్లనే వ్యాధులు ప్రబలుతున్నాయని, తాగునీటి సరఫరాలో క్లోరినేషన్ శాతాన్ని ప్రతిరోజూ పరీక్షించాలని, పంచాయతీ సిబ్బందితో సమన్వయం చేసుకొని మురుగునీటి నిల్వలు లేకుండా చూడాలని సూచించారు. ప్రతి ఇంట్లో నీటి నిల్వలపై మూతలు ఉంచాలని, దోమలు వృద్ధి చెందకుండా ప్రతి శుక్రవారాన్ని డ్రై డే గా పాటించాలని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, వైరల్ జ్వరాలు సోకితే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి రావాలని, ప్రైవేట్ మందులు వాడవద్దని సూచించారు. పీహెచ్సీలో అన్ని రకాల మందులు, పరీక్షా కిట్లు అందుబాటులో ఉంచాలని వైద్యాధికారికి ఆదేశాలు జారీ చేశారు.ఈ తనిఖీలో వైద్యాధికారి డా.సతీష్, సర్పంచ్ బండారి మానస, హెల్త్ సూపర్వైజర్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, పీహెచ్సీ సిబ్బంది పాల్గొన్నారు.

# సర్టిఫికెట్లు అందజేసిన సర్పంచ్



**కమాన్ పూర్,మన సమగ్ర ప్రజావాణి సెప్టెంబర్ 15.**కమాన్ పూర్ మండలంలోని గుండారం గ్రామంలో కుట్టు మిషన్ శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లను సర్పంచ్ జాంగిలి పోచాలు అందజేశారు. గుండారం గ్రామంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు, ఉచిత కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు గ్రామ సర్పంచ్ జంగిలిపోచాలు సర్టిఫికెట్లను అందజేశారు. గ్రామ మహిళలు ఆర్థికంగా స్వయం ఉపాధి సాధించాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ కుట్టు శిక్షణ శిబిరాన్ని మహిళలు విజయవంతంగా పూర్తి చేసుకున్నారు మహిళలు కేవలం ఇంటి పనులకే పరిమితం కాకుండా స్వయం ఉపాధి రంగంలో రాణించాలని ఈ శిక్షణ ద్వారా పొందిన నైపుణ్యాలతో సొంతంగా కుట్టు దుకాణాలు ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని సర్పంచ్ జంగిలిపోచాలు పిలుపునిచ్చారు. మహిళలు సొంతంగా కుట్టు మిషన్ షాప్స్ మరియు అనేక రంగాల్లో ముందుకు పోవాలని ప్రభుత్వం వారికి బ్యాంకు లోన్స్ ఇవ్వడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో సర్టిఫికెట్ అందుకున్న మహిళలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్ ఎం ఈ రజిత.ట్రైనర్స్ పద్మ, రమా పాల్గొని మహిళ సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ప్రతి మహిళ స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదిగే వరకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యాలాద్రి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

- కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటాం: ఎమ్మెల్యే కోరం కనకయ్య





**ప్రజావాణి సెప్టెంబర్ 15, బయ్యారం:** ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వేల్పుల యాలాద్రి కుటుంబాన్ని మంగళవారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య బయ్యారం మండల పరిధిలోని బాలాజీపేటలో పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి మనోధైర్యాన్ని కల్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ.. వేల్పుల యాలాద్రి సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతలు కలిగిన వ్యక్తి అని అన్నారు. స్థానికులతో కలివిడిగా ఉంటూ గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించే వ్యక్తిని కోల్పోవడం ఎంతో బాధాకరమన్నారు.కుటుంబానికి అండగా ఉంటాంయాలాద్రి కుటుంబ సభ్యులు అధైర్యపడవద్దని, భవిష్యత్తులో కుటుంబానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మూల మధుకర్ రెడ్డి, బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జూలకంటి సీతారాం రెడ్డి, స్థానిక సర్పంచ్ పార్వతి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత ద్రోహి హమారా ప్రసాద్ దిష్టి బొమ్మను దగ్ధం చేసి నిరసన ధర్నా

- డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ ను అవమాన పరిచిన హమారా ప్రసాద్ ను అరెస్టు చేయాలి
- అఖిలపక్ష జేఏసీ నాయకుల ఆధ్వర్యం లో పెద్ద ఎత్తున నిరసన





**జమ్మికుంట సెప్టెంబర్ 15 (ప్రజావాణి)**భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ను అవమాన పరుస్తూ ఒక కల్పిత గాంధీ గా వర్ణిస్తూ పుస్తకాన్ని రిలీజ్ చేయబోతున్న దళిత ద్రోహి హమారా ప్రసాద్ యొక్క దుశ్చర్యను ఖండిస్తూ హుజురాబాద్ అంబేద్కర్ కూడలి వద్ద అతని దిష్టి బొమ్మను దగ్ధం చేసి నిరసనను వ్యక్తం చేసినారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న అఖిలపక్ష ప్రజాసంఘాలు బీసీ జేఏసీ నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను అవమాన పరుస్తూ దళిత ద్రోహి అమరా ప్రసాద్ చేస్తున్న తన వ్యాఖ్యలను వెనుకకు తీసు కొని కల్పిత గాంధీ పుస్తక ఆవిష్కరణను నిలిపివేయా లని హెచ్చరించారు. ఒక వైపు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని ప్రపంచజ్ఞానిగా యుఎన్ఓ గుర్తించి లండన్ లో అతని విగ్రహాన్ని ప్రతి ష్టించగా హమారా ప్రసాద్ నీవు చేస్తున్నటు వంటి వ్యాఖ్యలు ఎంతవరకు సరియైనవో ఒక్కసారి ఆలో చించు కోమని ఖబర్దార్ బిడ్డ అని ఈ సందర్భంగా అఖిల పక్ష ప్రజా సంఘాల జేఏసీ నాయకులు హెచ్చరించారు మనువాద ముసుగు లో అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని కించపరచడం అంటే భారత ప్రజలను కించ పరచడమేనని ఇట్టి చర్యను సుమోటో కింద భావించి వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అతనిని అరెస్టు చేయాలనిడిమాండ్.చేశారులేనిచో హుజురాబాద్ లో మొదలైన ఈ నిరసన కార్యక్రమము హైదరాబాదు వరకు కొన సాగకుండా చూడవలసినటువంటి బాధ్యత ప్రభుత్వంతో పాటు అధికార పక్షంలో ప్రతి పక్షంలో ఉన్నటువంటి బడుగు బలహీన వర్గాల ప్రజాప్రతినిధుల పైన ఉందని ఈ సందర్భంగా ప్రజా ప్రతి నిధుల కు గుర్తు చేసినారు. అదేవిధంగా హమారా ప్రసాద్ దళితుడిని అనే సోయి మరిచి పోయి దళిత బిడ్డయి ఉండి భారత రాజ్యాంగ నిర్మాత దళిత ముద్దుబిడ్డ అంబేద్కర్ను కల్పిత గాంధీగా వాఖ్యానం చేయడమే కాకుండా పుస్త కాన్ని రిలీజ్ చేయడాన్ని వెంటనే ఉపసంహరించు కోవాలని లేనిచో తగిన పరిణామానికి పూరి బాధ్యత వహించాల్సి వస్తుందని ఈ సందర్భంగా అఖిలపక్షాల ప్రజాసంఘాల బీసీ జెఏసి నాయకులు మరొకసారి డిమాండ్ చేసినారుఈ యొక్కశాంతియుత నిరసన ధర్నా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సొల్లు బాబు ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రామ చందర్ బీసీ జేఏసీ నాయకులు చందుపట్ల జనార్ధన్ సందేల వెంకన్న తాళ్లపల్లి రమేష్ ఇప్పకాయల సాగర్ కొలిపాక క్రాంతికుమార్ కన్నెబోయిన జంపయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడుగుల ఓదెలు కౌన్సిలర్ బోరగాల మొగిలి ఇల్లందుల సమ్మయ్య, స్వేరో నాయకులు ఆకిన పెల్లి ప్రవీణ్ కుమార్ గడప రాజు మిడిదొడ్డి రాజు తునికి వసంత్ శనిగరం రవి పిట్ట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# వినాయక మండపానికి సౌండ్ సిస్టమ్ వితరణ

- భక్తిశ్రద్ధలతో వినాయక నవరాత్రులు జరుపుకోవాలి
- లింగాల శ్రీనివాస్



**బెజ్జంకి, సెప్టెంబర్ 15 (ప్రజావాణి)**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్లో వినాయక చవితి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లింగాల శ్రీనివాస్ ఉత్సవ కమిటీ సభ్యులకు సౌండ్ సిస్టమ్ను వితరణ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలందరూ వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజల విఘ్నాలు తొలగి, అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మహిళలు, యువకులు,తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఇంజనీర్స్ డే



**పాల్వంచ/మన ప్రజావాణి (15 సెప్టెంబర్ 26):** పాల్వంచ మండలం లక్ష్మీదేవిపల్లి లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్)లో భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఇంజనీర్స్ డేను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పోలారపు పద్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విశ్వేశ్వరయ్య క్రమశిక్షణ, సమయపాలన, అంకితభావం, దేశాభివృద్ధి పట్ల ఆయన చేసిన కృషి విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ పి. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమాజం, దేశ అభివృద్ధికి సద్వినియోగం చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

- బీజేపీ డిమాండ్.. తహసీల్దార్కు వినతిపత్రం



**మంథని నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 15, ప్రజావాణి:** సెప్టెంబర్ 17వ తేదీని తెలంగాణ విమోచన దినోత్సవంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీ శాఖ పిలుపు మేరకు మంథని మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం తహసీల్దార్కు వినతిపత్రం సమర్పించారు. తెలంగాణ విమోచనకు సంబంధించిన సప్త సంకల్పాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని హామీ ఇచ్చి, అనంతరం విస్మరిస్తున్నాయని బీజేపీ నాయకులు ఆరోపించారు. సెప్టెంబర్ 17న ప్రతి సంవత్సరం అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించాలని కోరారు.

బీజేపీ సప్త సంకల్పాలు

సెప్టెంబర్ 17ను అధికారిక తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహించాలి.హైదరాబాద్లో తెలంగాణ విమోచనలో కీలక పాత్ర పోషించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ భారీ స్టాచ్యూ ఆఫ్ లిబరేషన్ తెలంగాణను నిర్మించాలి.

హైదరాబాద్లో అంతర్జాతీయ ప్రమాణాలతో తెలంగాణ విమోచన మ్యూజియాన్ని ఏర్పాటు చేయాలి.

ప్రతి జిల్లా కేంద్రంలో తెలంగాణ విమోచన స్ఫూర్తి కేంద్రాలను ఏర్పాటు చేసి అమరవీరులు, స్థానిక వీరులు, ప్రజా పోరాటాల చరిత్రను భద్రపరచాలి.

నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల దురాగతాలు, జమీందారీ-- జాగీర్దారీ దోపిడీ, ప్రజా పోరాటం, ఆపరేషన్ పోలో తదితర అంశాలతో పాటు అజ్ఞాత వీరుల అధికారిక జాబితాను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి.

రజాకార్ల దురాగతాలకు గురైన గ్రామాల్లో తెలంగాణ విమోచన స్మారక స్తూపాలను ఏర్పాటు చేయాలి.

తెలంగాణ విమోచనకు సంబంధించిన చారిత్రక ప్రదేశాలను అనుసంధానిస్తూ ప్రత్యేక విమోచన పర్యాటక సర్క్యూట్ను అభివృద్ధి చేయాలి.

ఈ సప్త సంకల్పాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, మంథని మండల పరిధిలో సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించేందుకు తగిన చర్యలు చేపట్టాలని బీజేపీ నాయకులు కోరారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ మంథని పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు బోగోజు శ్రీనివాస్, పట్టణ మాజీ అధ్యక్షుడు బూడిద తిరుపతి, సీనియర్ నాయకులు రాపర్తి సంతోష్, నారమల్ల కృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శులు సామల అశోక్, ఎడ్ల సాగర్, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడు గుడ్ల గురువేశ్ తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్17న బైరాన్ పల్లి అమరవీరుల సంస్మరణ సభను జయప్రదం చేయండి

- "బైరాన్ పల్లి" బురుజు సభా స్థలాన్ని పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు..



**మద్దూరు సెప్టెంబర్ 15, ప్రజా వాణి,** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల వారోత్సవాల లో భాగంగా వీరబైరాంపల్లిలో ఈనెల 17న జరిగే బైరాన్ పల్లి అమరవీరుల సంస్మరణ సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం రోజున బైరాన్ పల్లి అమరవీరులను స్మరించుకునే స్మారక చిహ్నమైన బురుజు ను అక్కడ ఏర్పాటు చేయబోయే సభా స్థలాన్ని సిపిఎం జిల్లా కమిటీ బృందం పరిశీలించడం జరిగింది. 17న జరిగే సంస్కరణ సభకు సిపిఎం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు ముఖ్యఅతిథిలుగా విచ్చేస్తున్న సందర్భంగా సభ ఏర్పాట్లను పరిశీలించారు. నాడు భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరులను స్మరించుకుంటూ నేడు పాలక వర్గాలు కార్మికులపై రైతులపై సాధారణ ప్రజలపై మోపుతున్న బారాలను ప్రజా వ్యతిరేక విధానాలపై బైరాన్ పల్లి అమరవీరుల స్ఫూర్తితో పోరాటాలు కొనసాగించాలని ఈ సభ జయప్రదానికై పెద్ద సంఖ్యలో మేధావులు ప్రజాతంత్ర వాదులు ప్రజలు హాజరుకావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్,శెట్టిపల్లి సత్తిరెడ్డి కొంగరి వెంకట్ మావో,ఆలేటి యాదగిరి,చొప్పరి రవికుమార్, ఎండి షఫీ,పోతిరెడ్డి రాజు,తుప్పదిరాజు ,వేల్పుల విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల సొంతింటి కలకు అసెంబ్లీ వేదికగా చొరవ

- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్కు సీఐటీయూ అభినందనలు




**రామగుండం,మన సమగ్ర ప్రజావాణి సెప్టెంబర్ 15** సింగరేణి కార్మికుల దశాబ్దాల కల అయిన సొంతింటి సహకారం పథకంపై శాసనసభలో ప్రస్తావించేందుకు చొరవ చూపుతున్న రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ఠాకూర్ను సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి అభినందించారు.కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావనకు తీసుకెళ్లడం అభినందనీయమన్నారు.

కార్మికుల సొంతింటి పథకం కోసం సీఐటీయూ గత ఐదేళ్లుగా నిరంతరం పోరాటం చేస్తోందని రాజారెడ్డి తెలిపారు. తమ వినతిని పరిగణనలోకి తీసుకుని ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్లడం సంతోషకరమన్నారు.క్వార్టర్లు లేని కార్మికులకు సింగరేణి నుంచి అందే హెచ్ఆర్ఏను,రాష్ట్ర ప్రభుత్వం అందించే వడ్డీలేని రుణ సహాయంతో అనుసంధానం చేసి సొంత ఇళ్ల నిర్మాణానికి అవకాశం కల్పించేలా ప్రతిపాదన రూపొందించినట్లు తెలిపారు.దీనివల్ల సింగరేణి యాజమాన్యంపై అదనపు ఆర్థిక భారం లేకుండానే కార్మికులకు ప్రయోజనం చేకూరుతుం దని పేర్కొన్నారు.కార్మికులు ఇళ్ల నిర్మాణం చేపట్టడం ద్వారా రిజిస్ట్రేషన్లు,విద్యుత్, మున్సిపల్ పన్నుల రూపంలో ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుందని తెలిపారు.కార్మికులు ఆయా ప్రాంతాల్లో స్థిర నివాసం ఏర్పరచుకోవడంతో బొగ్గు గని ప్రాంతాల్లో వ్యాపార కార్యకలాపాలు కొనసాగి పట్టణాల అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు.అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో భాగంగా కార్మికుల సొంతింటి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ఠాకూర్కు, ప్రభుత్వానికి కార్మికుల తరఫున సీఐటీయూ మద్దతు ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్ర మంలో సీఐటీయూ నాయకులు కుంట ప్రవీణ్కుమార్, వంగల శివరాంరెడ్డి,అంబాల శ్రీనివాస్,తోట నరహరిరావు, సోమారపు వెంకన్న,ఎద్దు కుమార్, ఎస్కే గౌస్,శ్రీహరి,ఎడ్ల వెంకటేష్, సురేష్,వినేష్, అహ్మద్పాషా,గుగులోత్ రామకృష్ణ, కొమ్మ రమేష్, జంగ సమ్మయ్య, బుద్దర్తి సంతోష్, తుమ్మ లక్ష్మణ్, కుమారస్వామి, బుర్ర శ్రీనివాస్,పోతు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ పరిధిలోని6వ వార్డులో చెత్త వ్యాన్ల సమస్యపై ప్రత్యేక విచారణ జరపాలి

- మున్సిపల్ చైర్మన్కు వినతిపత్రం
- 6వ వార్డులో చెత్త బండ్ల సమస్యపై కౌన్సిలర్ శ్రీపతి స్వర్ణలత నరేష్ఆవేదన



**జమ్మికుంట సెప్టెంబర్ 15 (ప్రజావాణి)** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణ మున్సిపల్ చైర్మన్ కి మా యొక్క నమస్కారాలు. అయ్యా చైర్మన్ 30 వార్డులో చెత్త బండ్లు నడుస్తా లేవు. 23 బండ్లు పెట్రోల్ డీజిల్ కలిపి ఉన్నాయి ఇందులో ఇప్పుడు నడిచేటి 12 చెత్త బండ్లు, (వ్యాన్లు) నడుస్తున్నాయి వీటన్నిటికీ సర్వీసింగ్ చేయించాలని మున్సిపల్ నుండి నిధులను పెట్టాము కానీ అన్ని బండ్లకు సర్వీసింగ్ చేయించలేదు బండ్లు ఇంజన్స్ సీజ్ అయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. చెత్త బండ్లకు టైర్లు 10 తెప్పించారు అందులో నడవని బండ్లకు ఏపించారు దీనిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టగలరు పట్టణ ప్రజలకు శానిటేషన్ విషయంలో రోజు అవసరం కాబట్టి వెంటనే దీనిపై విచారణ చేపట్టండి శ్రీపతి స్వర్ణలత నరేష్ కౌన్సిలర్ జమ్మికుంట ఆరో వార్డ్ నెంబర్ ఆవేదన

# ఎత్తొండలో ఆదర్శంగా శ్రీ భీష్మ గణేష్ మండలి అన్నదానం.

- ప్లాస్టిక్ రహిత కార్యక్రమానికి పెద్దపీట.



**కోటగిరి/ప్రజావాణి:-**కోటగిరి మండలంలోని ఎత్తొండ గ్రామం లో శ్రీ భీష్మ గణేష్ మండలి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్వేతా సూర్యకాంత్ ముఖ్య అతిథిగా పాల్గొని స్వయంగా భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు.గ్రామాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దాలన్న సర్పంచ్ పిలుపు మేరకు,గణేష్ మండలి నిర్వాహకులు ఈ కార్యక్రమాన్ని పూర్తిగా ప్లాస్టిక్ రహితంగా నిర్వహించడం అందరి ప్రశంసలు అందుకుంటోంది.పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ విస్తరాకులు,గ్లాసులను పూర్తిగా పక్కన పెట్టి కేవలం స్టీల్ ప్లేట్లలోనే నిర్వాహకులు అన్నప్రసాదం వడ్డించారు.ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపనకు,పర్యావరణ పరిరక్షణకు శ్రీ భీష్మ గణేష్ మండలి సభ్యులు ఇస్తున్న ప్రాధాన్యత ఇతరులకు ఆదర్శంగా నిలిచిందని సర్పంచ్,స్థానికులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,శ్రీ భీష్మ గణేష్ మండలి సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

# ప్రమోషన్ పొందిన పోలీస్ సిబ్బందిని అభినందించిన

- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,సెప్టెంబర్ 15:** వికారాబాద్ జిల్లాలో విధులు నిర్వహిస్తూ ఇటీవల ఏఎస్ఐ నుంచి ఎస్ఐగా పదోన్నతి పొందిన నారాయణమ్మ,సంగమేష్,అలాగే హెడ్ కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐగా పదోన్నతి పొందిన శంకరయ్య,కిష్టయ్య,పండు,జైపాల్ రెడ్డి,లు మంగళవారం జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఐపిఎస్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వారిని అభినందిస్తూ,పదోన్నతికి అనుగుణంగా మరింత బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని,పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావడంతో పాటు ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించాలని సూచించారు.

# ‘మండాడి‘ జాక్‌పాట్..

## 5 రోజుల్లోనే రూ. 65 కోట్ల వసూళ్లు!



తెలుగు నటుడు సుహాస్, తమిళ నటుడు సూరి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం ‘మండాడి‘. స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రం ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన వసూళ్లను రాబడుతోంది. తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో విడుదలైన ఈ సినిమాకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. మతిమారన్ పుగళేంది దర్శకత్వం వహించిన ఈ చిత్రం, విడుదలైన కేవలం ఐదు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 65 కోట్ల గ్రాస్ వసూలు చేసినట్లు చిత్ర యూనిట్ అధికారికంగా వెల్లడించింది. ఈ చిత్రం సాధిస్తున్న ఘనవిజయం నిర్మాత ఎల్రెడ్ కుమార్‌కు భారీ లాభాలను తెచ్చిపెడుతోంది. సుమారు రూ. 45 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్ కైవసం చేసుకుంది. అయితే, ఈ ఒప్పందం బాక్సాఫీస్ వసూళ్ల ఆధారంగా కుదరడం గమనార్హం. సినిమా గ్రాస్ వసూళ్లు రూ. 50 కోట్లు దాటితే రూ. 30 కోట్లు, రూ. 60 కోట్లు దాటితే రూ. 40 కోట్లు చెల్లించేలా నెట్‌ఫ్లిక్స్ ఒప్పందం చేసుకుంది. ప్రస్తుతం ‘మండాడి‘ వసూళ్లు రూ. 65 కోట్ల మార్కును అధిగమించడంతో, నిర్మాతకు నెట్‌ఫ్లిక్స్ నుంచి రూ. 40 కోట్లు అందనున్నాయి. థియేట్రికల్ వసూళ్లతో పాటు నాన్-థియేట్రికల్ హక్కుల ద్వారా కూడా నిర్మాతకు ఆశించిన దానికంటే ఎక్కువ లాభాలు వస్తున్నాయి. విభిన్నమైన కథాంశం, ఉత్కంఠ కలిగించే బోట్ రేసింగ్ సన్నివేశాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఇదే వేగం కొనసాగితే ఈ చిత్రం త్వరలోనే రూ. 100 కోట్ల క్లబ్‌లో చేరే అవకాశం ఉందని ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు.



# ఇద్దరం మంచి స్నేహితులం

## ఆనంద్ దేవరకొండతో రిలేషన్ లో ఉందనే వార్తలపై వైష్ణవి చైతన్య క్లారిటీ

టాలీవుడ్ యంగ్ హీరో ఆనంద్ దేవరకొండ, హీరోయిన్ వైష్ణవి చైతన్యలు రిలేషన్ లో ఉన్నారంటూ సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. బ్లాక్‌బస్టర్ చిత్రం ‘బేబి’తో పాటు ‘ఎపిక్’లో కలిసి నటించిన ఈ జోడీ రీల్ లైఫ్ కెమిస్ట్రీ చూసి, వీరిద్దరూ రియల్ లైఫ్ లోనూ ప్రేమలో ఉన్నారని, త్వరలోనే పెళ్లి పీటలు ఎక్కబోతున్నారంటూ సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం సాగుతోంది.
ఈ డేటింగ్ రూమర్లపై తాజాగా ఒక ఇంటర్వ్యూలో స్పందించిన వైష్ణవి చైతన్య, తమ మధ్య ఎలాంటి రొమాంటిక్ రిలేషన్‌షిప్ లేదని తేల్చి చెప్పింది. తామిద్దరం మంచి కో-స్టార్స్ మాత్రమే కాకుండా ఆత్మీయ స్నేహితులమని తెలిపింది. ఇదే సమయంలో ఆనంద్ దేవరకొండ పెళ్లి ప్రణాళికల గురించి మాట్లాడుతూ... రాబోయే మూడేళ్లలో వివాహం చేసుకుంటానని చెప్పాడు. అయితే తనకు మాత్రం ఇప్పట్లో వివాహం ఆలోచన లేదని, కేవలం సినిమాలపైనే దృష్టి సారిస్తానని వైష్ణవి స్పష్టం చేసింది.



# డేవిడ్ రెడ్డిలో రమ్యకృష్ణ ..

## ఫస్ట్‌లుక్‌తో అంచనాలు పెంచిన మేకర్స్



మంచు మనోజ్ కథానాయకుడిగా నటిస్తున్న పీరియడ్ యాక్షన్ డ్రామా ‘డేవిడ్ రెడ్డి’లో రమ్యకృష్ణ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఆమె పోషిస్తున్న ‘కమలా రెడ్డి’ పాత్రను పరిచయం చేస్తూ చిత్రబృందం మంగళవారం ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. రమ్యకృష్ణ పుట్టినరోజు సందర్భంగా ఈ పోస్టర్‌ను రిలీజ్ చేయడం విశేషం.
పోస్టర్‌లో రమ్యకృష్ణ చాలా గంభీరంగా, పవర్‌ఫుల్‌గా కనిపిస్తున్నారు. ఆమె పాత్ర సినిమాలో కీలకంగా ఉండబోతున్నట్లు లుక్ చూస్తే అర్థమవుతోంది. ఈ పోస్టర్‌ను మంచు మనోజ్ తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేశారు. రమ్యకృష్ణతో కలిసి నటించడం గౌరవంగా ఉందని పేర్కొన్నారు. ఆమె స్క్రీన్ ప్రెజెన్స్, పాత్రపై పట్టు అద్భుతమని ప్రశంసించారు.
ఇప్పటికే ఈ సినిమాలో ఉక్రెయిన్ మోడల్, నటి మరియా రియాబోషప్కా ‘క్లారా విట్‌మోర్’గా నటిస్తున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. ఆమె పాత్ర ప్రేమతో పాటు ప్రతీకారం, పోరాటంతో ముడిపడి ఉంటుందని చిత్రబృందం గతంలో తెలిపింది. ‘డేవిడ్ రెడ్డి’కి హనుమా రెడ్డి యక్కంటి దర్శకత్వం వహిస్తున్నారు. వెల్వెట్ సోల్ మోషన్ పిక్చర్స్ నిర్మిస్తోంది. 1897 నుంచి 1922 మధ్య కాలంలో కథ సాగనుంది. చరిత్ర నేపథ్యంలో సాగే ఈ యాక్షన్ డ్రామాలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు అంశాలు ఉండనున్నాయి. మంచు మనోజ్ సినీ ప్రయాణం 21 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా గత ఏడాది ఆగస్టులో ఈ సినిమాను ప్రకటించారు. తన కెరీర్‌లో ఇది 21వ చిత్రమని అప్పట్లో వెల్లడించారు.

# కెరీర్‌లోనే అత్యంత కీలక పాత్రలో రష్మిక..

## ఎం.ఎస్. సుబ్బులక్ష్మి బయోపిక్ ఖరారు

### నిర్మాతలుగా అల్లు అరవింద్, బన్నీ వాస్, రాక్‌లైన్ వెంకటేశ్




స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న తన కెరీర్‌లోనే ఒక ప్రతిష్ఠాత్మకమైన ప్రాజెక్టును దక్కించుకున్నారు. దిగ్గజ కర్ణాటక సంగీత విద్వాంసురాలు, భారతరత్న ఎం.ఎస్. సుబ్బులక్ష్మి జీవిత కథ ఆధారంగా తెరకెక్కుతున్న బయోపిక్‌లో ఆమె ప్రధాన పాత్ర పోషించనున్నట్లు అధికారికంగా ఖరారైంది. ‘ఎం.ఎస్. - ఎ లెగసీ ఆన్ స్క్రీన్‘ అనే టైటిల్‌తో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. నటిగా రష్మిక కెరీర్‌లో ఇది ఒక మైలురాయిగా నిలిచిపోతుందని భావిస్తున్నారు. ఈ చిత్రం ప్రారంభోత్సవాన్ని రేపు (సెప్టెంబర్ 16న) ఎం.ఎస్. సుబ్బులక్ష్మి 110వ జయంతిని పురస్కరించుకుని చెన్నైలో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ నటుడు కమల్ హాసన్ ముఖ్య అతిథిగా హాజరవుతారని చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా ఇండియన్ కోరల్ ఎన్‌సెంబుల్ బృందం, సుబ్బులక్ష్మి ఆలపించిన కొన్ని అజరామర గీతాలతో సంగీత నివాళి అర్పించనుంది. ‘జెర్సీ‘ చిత్రంతో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన గౌతమ్ తిన్ననూరి ఈ బయోపిక్‌కు దర్శకత్వం వహిస్తుండగా, స్టార్ కంపోజర్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు.

టాలీవుడ్ అగ్ర నిర్మాతలు అల్లు అరవింద్, బన్నీ వాస్‌లతో కలిసి ప్రముఖ నిర్మాత రాక్‌లైన్ వెంకటేశ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ పాత్ర కోసం చిత్రబృందం మొదట సాయి పల్లవి, రుక్మిణి వసంత్ వంటి నటీమణులను పరిశీలించింది. అయితే, ఇతర ప్రాజెక్టుల కారణంగా సాయి పల్లవి ఈ అవకాశం వదులుకున్నట్లు సమాచారం. అనంతరం నిర్వహించిన స్క్రీన్ టెస్టులో రష్మికను ఈ పాత్రకు ఎంపిక చేశారు. భారతరత్న పురస్కార గ్రహీత అయిన ఎం.ఎస్. సుబ్బులక్ష్మి, కేవలం శాస్త్రీయ సంగీతానికే పరిమితం కాలేదు. ఆమె ‘సేవాసదనం‘, ‘శకుంతలై‘, ‘సావిత్రి‘, ‘మీరా‘ వంటి చిత్రాల్లో నటించి నటిగా కూడా తనదైన ముద్ర వేశారు. అలాంటి గొప్ప వ్యక్తి పాత్రను పోషించడం రష్మికకు నటిగా అతిపెద్ద సవాల్ అని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇక, రష్మిక నటిస్తున్న ఇతర సినిమాల విషయానికొస్తే.. యాక్షన్ థ్రిల్లర్ ‘మైసా‘ నవంబర్ 27న విడుదల కానుండగా, విజయ్ దేవరకొండ సరసన నటిస్తున్న పాన్-ఇండియా యాక్షన్ డ్రామా ‘రణబాలి‘ అక్టోబర్ 16న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# ఆసక్తి రేపుతున్న ‘అనుమాన పక్షి‘ ట్రైలర్




‘డీజే టిల్లు’ చిత్రంతో బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకున్న దర్శకుడు విమల్ కృష్ణ మరో వినూత్న కథతో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు. ఆయన దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం ‘అనుమాన పక్షి’. టాలెంటెడ్ నటుడు రాగ్ మయూర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ సినిమా ట్రైలర్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. ఆసక్తికరమైన కథాంశంతో రూపొందిన ఈ ట్రైలర్ సినిమాపై అంచనాలను ఒక్కసారిగా పెంచేసింది.
ట్రైలర్‌ను బట్టి చూస్తే.. ఈ కథ మొత్తం హీరో పాత్రకున్న ‘అనుమానం’ అనే బలహీనత చుట్టూ తిరుగుతుందని అర్థమవుతోంది. ప్రతి చిన్న విషయాన్ని అనుమానించే వ్యక్తిగా రాగ్ మయూర్ నటన, హావభావాలు నవ్వులు పూయిస్తున్నాయి. కేవలం కామెడీ మాత్రమే కాకుండా, క్రైమ్ థ్రిల్లర్, డార్క్ కామెడీ అంశాలను కూడా దర్శకుడు జోడించినట్లు తెలుస్తోంది. ఈ చిత్రంలో రాగ్ మయూర్ సరసన మెరిన్ ఫిలిప్ హీరోయిన్‌గా నటిస్తుండగా, ప్రిన్స్ సెసిల్, బ్రహ్మాజీ, అజయ్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. చిలకా ప్రొడక్షన్స్ సమర్పణలో రాజీవ్ నిర్మిస్తున్న ఈ సినిమాకు శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నారు. వైవిధ్యమైన కథతో వస్తున్న ఈ ‘అనుమాన పక్షి’ సెప్టెంబర్ 18న థియేటర్లలో విడుదల కానుంది. ‘డీజే టిల్లు’ లాంటి బ్లాక్‌బస్టర్ తర్వాత విమల్ కృష్ణ ఎలాంటి వినోదాన్ని అందిస్తారోనని సినీ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com